తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-5-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 115, పేజీలు : 12 వెల : 6.50



సీఆర్‌డీఏ పరిధిలో 50,793 మంది పేద అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాల పంపిణీ..ఇళ్లు
ఇది పేద అక్కచెల్లెమ్మల విజయం..
సీఆర్‌డీఏ ప్రాంతంలో రూ. 443.71 కోట్లతో నిర్మించిన 5,024 టిడ్కో ఇళ్లను నేడే లబ్ధిదారులకు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..



పేదలందరికీ మంచి జరగాలని, వారి భవిష్యత్తు బాగుండాలని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా వాటిని అధిగమించి, న్యాయపరమైన చిక్కులను సైతం పరిష్కరించి, సీఆర్‌డీఏ పరిధిలో కేవలం పెత్తందార్లే ఉండాలన్న దుష్ట సంకల్పాన్ని ఛేధించి, పేదలకు ఇళ్ల పట్టాలు అందిస్తూ.. ఇళ్లు కట్టిస్తూ...

## సీఆర్‌డీఏ పరిధిలో 50,793 మంది పేద అక్కచెల్లెమ్మలకు

# ఇళ్ల పట్టాల పంపిణీ...ఇళ్లు

### ఇది పేద అక్కచెల్లెమ్మల విజయం..

సీఆర్‌డీఏ ప్రాంతంలో రూ. 443.71 కోట్లతో నిర్మించిన 5,024 టిడ్కో ఇళ్లను నేడే లబ్ధిదారులకు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

సీఆర్‌డీఏ పరిధిలో 1,402 ఎకరాల్లో 50,793 మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడంతో పాటు సీఆర్‌డీఏ ప్రాంతంలో రూ. 443.71 కోట్లతో నిర్మించిన 5,024 టిడ్కో ఇళ్లను కూడా లబ్ధిదారులకు అందించే కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెంకటపాలెంలో నేడు లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

## పెత్తందార్లు - పేదవారు

| పెత్తందార్లు | పేదవారు |
|---|---|
| కేవలం తమ వారే బాగుపడాలనే కుట్రతో.. | ...పేద అక్కచెల్లెమ్మలకు మంచి జరగాలని.. |
| న్యాయపరమైన చిక్కులు సృష్టించి అడ్డుకోవాలనుకున్నా.. | వారి ముఖాల్లో సంతోషం చూడాలని.. |
| అమరావతిలో పేదలకు స్థానం లేదని చీత్కరించినా.. | వారికి ఒక గూడు ఏర్పడాలని.. |
| పేదలకు ఇళ్లిస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని వక్రభాష్యాలు చెప్పినా.. | వారి భవిష్యత్తు బాగుండాలని.. |
| సమాధులని అవహేళన చేసినా.. | కృత నిశ్చయంతో అడ్డంకులన్నీ అధిగమించి.. |
| పేదలకు ఇళ్లివ్వకుండా అనేక అవరోధాలు సృష్టించినా.. | పేదల పక్షాన నిలబడి నేడు 50,793 మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తున్న జగనన్న ప్రభుత్వం.. |

## టిడ్కో లబ్ధిదారులకు అండగా..

- రాష్ట్రవ్యాప్తంగా 1,43,600 మంది లబ్ధిదారులకు 300 చ॥ అ॥ ల టిడ్కో ఇళ్లు కేవలం 1రూపాయికే అన్ని హక్కులతో అందజేత.. **తద్వారా రాష్ట్రవ్యాప్తంగా పేద అక్కచెల్లెమ్మలకు రూ. 9,406 కోట్ల మేర లబ్ధి..**
  గత ప్రభుత్వంలో ఇదే ఇంటికి అసలు, వడ్డీలతో కలిపి ఒక్కొక్కరు రూ. 7.20 లక్షలు చెల్లించాల్సిన దుస్థితి..
- లబ్ధిదారులు చెల్లించాల్సిన ముందస్తు వాటా సొమ్ములో 50 శాతాన్ని రాయితీగా అందిస్తూ, 365 చ॥అ॥ల టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు 44,304 మందికి ఒక్కొక్కరికి రూ. 25 వేల చొప్పున, 74,312 మంది 430 చ॥అ॥ల టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు రూ. 50 వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా వారు చెల్లించాల్సిన రూ. 482 కోట్ల భారాన్ని కూడా జగనన్న ప్రభుత్వం భరిస్తుంది..
- టిడ్కో ఇళ్లకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు.. తద్వారా ఒక్కో లబ్ధిదారుడికి రూ.60 వేల లబ్ధి..
- రాష్ట్రవ్యాప్తంగా 2.62 లక్షల మంది టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు సబ్సిడీ రూపంలో రూ.14,514 కోట్లు, ఉచిత రిజిస్ట్రేషన్ల రూపంలో రూ.1200 కోట్లు, మౌలిక సదుపాయాలకు మరో రూ.3,000 కోట్లు కలిపి మొత్తంగా రూ.18,714 కోట్ల మేర లబ్ధి అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..
- గత ప్రభుత్వం ఈ టిడ్కో ఇళ్లకు మంచినీటి సదుపాయం, రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ లాంటి మౌలిక వసతులను నిర్లక్ష్యం చేస్తే, అన్ని మౌలిక సదుపాయాలతో ఇళ్లను అందిస్తున్న మన జగనన్న ప్రభుత్వం..

## పేద అక్కచెల్లెమ్మలకు తోడుగా..

- "నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు" ద్వారా సీఆర్‌డీఏ పరిధిలో అన్ని మౌలిక సదుపాయాలతో మొత్తం 25 లేఅవుట్లు..
- 23,762 మంది గుంటూరు జిల్లా అక్కచెల్లెమ్మలకు 11 లేఅవుట్లు..
- 27,031 మంది ఎన్టీఆర్ జిల్లా అక్కచెల్లెమ్మలకు 14 లేఅవుట్లు..
- 80,000 హద్దు రాళ్ల ఏర్పాటు..
- 232 కి.మీ పొడవున గ్రావెల్ తో అంతర్గత రవాణా వ్యవస్థ నిర్మాణం..
- సీఆర్‌డీఏ పరిధిలోని ఈ పేదల హౌసింగ్ కాలనీల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా, ఇళ్ల నిర్మాణానికి మరో రూ.1,280 కోట్లు, మౌలిక సదుపాయాలకు మరో రూ. 700 కోట్లు.. మొత్తం దాదాపు రూ. 2,000 కోట్ల వ్యయంతో "వైఎస్సార్ జగనన్న కాలనీ"ల నిర్మాణం..

అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా అక్కచెల్లెమ్మల పేరు మీద ఇళ్ల పట్టాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 30.60 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ. 21 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం.. తద్వారా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు కనీసం రూ. 5 లక్షల నుండి రూ. 15 లక్షల వరకు లబ్ధి.. రాష్ట్ర వ్యాప్తంగా పేద అక్కచెల్లెమ్మల చేతుల్లో రూ. 2 లక్షల కోట్ల నుండి రూ.3 లక్షల కోట్ల సంపద..

ఇళ్ల పట్టాలు పొందడంలో ఏ రకమైన ఇబ్బందులున్నా, టోల్ ఫ్రీ నెం 1902ను సంప్రదించగలరు

శ్రీ. జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖామాత్యులు | శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు | శ్రీ. ధర్మాన ప్రసాద రావు, రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు

### జగనన్న ప్రభుత్వం కడుతున్నవి ఇళ్లుకావు.. అవి ఊళ్లు...

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెంకటపాలెంలో 26 మే, 2023 నాడు ఉదయం10 గంటలకు "సీఆర్‌డీఏ పరిధిలో పేద అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు, టిడ్కో ఇళ్ల పంపిణీ" కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానల్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



గురువారం జార్ఖండ్‌లోని ఖుంటీలో మహిళా సదస్సుకు హాజరైన ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# నేడు హైకోర్టు విచారణ

పున న్యాయవాది మాత్రం పూర్తి వివరాలు కోర్టు ముందుంచాలంటే సుమారు గంటసేపు సమయం కావాలని కోరారు. బిజి షెడ్యూల్ కారణం విచారణను మరుసటి రోజు వేసవికి అభ్యంతరం లేదా అని అడగడంతో... అందుకు సిబిఐ అభ్యంతరం లేదని చెప్పడంతో విచారణను మరుసటి రోజుకు వాయిదా వేశారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు విచారణ చేపడతామని కోర్టు సూచించింది. సిబిఐ తరపు న్యాయవాది వాదనలు వినిపించేందుకే గంట సమయం కోరారు అంటే అవినాష్ ముందస్తు బెయిల్‌ను అడ్డుకునేందుకు ఎంతగా సిద్ధమైందో అర్థం అవుతుంది. అయినప్పటికీ తమకు బెయిల్ రావడం తథ్యమని వైఎస్సార్సీపీ వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా శుక్రవారం అవినాష్ రెడ్డి బెయిల్ విషయంలో ఉన్న ఉత్కంఠ తొలగిపోయే అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగా అవినాష్ తల్లి లక్ష్మమ్మ ఆరోగ్యం కూడా నిలకడగా ఉందని వైద్యులు చెప్పారు. ఈ సంఘటనలను బట్టి హైదరాబాదుకు తరలించే సమయం ఆసన్నమైందని అర్థమవుతుంది. ఇప్పటికే కడప జిల్లా వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు కడప జిల్లాకు వెళ్లిపోవడంతో కొంతవరకు కర్నూల్లో ఉద్రిక్తత తగ్గింది అని చెప్పవచ్చు. ఏది ఏమైనా రేపటి హైకోర్టు నిర్ణయం మేరకు అవినాష్ బెయిల్ ఎపిసోడ్‌పై ఇరు వర్గాల నిర్ణయాలు ఉంటాయి.

**కెఏ పాల్ పరామర్శ...**

కెఏ పాల్ గురువారం కర్నూలులోని విశ్వభారతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మమ్మను పరామర్శించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. తరువాత ఆస్పత్రి వద్ద మీడియాతో మాట్లాడారు. వైఎస్ఆర్ సోదరి విమల రెడ్డి వీడియో నా హార్ట్ టచ్ చేసిందన్నారు. అందుకే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీ ఆరోగ్యం మెరుగవ్వాలని ప్రార్థించానన్నారు. ఆ తరువాత అవినాష్‌ను కొన్ని ప్రశ్నలు అడిగిన సందర్భంలో ఆయన ఇచ్చిన సమాధానాలలో... ఈ కేసుతో నాకు ఎటువంటి సంబంధం లేదు అని సమాధానమిచ్చారు అని కే.ఏ.పాల్ తెలిపారు. సిబిఐ విచారణకు తాను ఎప్పుడు పిలిచిన వెళుతున్న కానీ కొంతమంది కావాలనే తనను దోషిగా చిత్రీకరిస్తున్నారు అని అవినాష్ బాధపడ్డారన్నారు. అన్యాయంగా నిర్దోషిని దోషిగా చూపించకూడదన్నారు. వివేకానంద రెడ్డికి న్యాయం జరగాలని ఆయన ఆత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు. అన్యాయంగా నిర్దోషిని దోషిగా చూపించకూడదని... అవినాష్ ఎదురుకుంటున్న ఆరోపణలపై సరైన రీతిలోన ఇన్వెస్టిగేషన్ చేసి ఆయనకు న్యాయం జరిగే విధంగా చూడాలని విచారణ సంస్థలను కోరారు.



ఢిల్లీ-డెహ్రాడూన్ మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను గురువారం వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# మోడీ సర్కార్‌కు తొమ్మిదేళ్లు

మోడీ ఒక్కరే! ఎమర్జెన్సీ సమయంలో అరెస్టును తప్పించుకోవడానికి, అరెస్టయిన ఆర్ఎస్ఎస్ నేతలకు సమాచారం అందించడానికి మోడీ సిక్కు యువకుడిలా వేషం ధరించి పోలీసులను బోల్తా కొట్టించారు. చిన్ననాటనుంచి మోడీ టీ అమ్మారని చాలామందికి తెలిసిందే. రైల్వే స్టేషన్‌లోని టీస్టాల్‌లో తండ్రికి ఆయన సాయం చేసేవారు. ఇంటికి మరమ్మత్తులు చేయించడానికి అవసరమైన డబ్బు కోసం మోడీ నాటకాలలో పాల్గొన్నారు. భారతీయజనతా పార్టీలో జతకట్టడానికి ముందు మోడీ పూర్తిస్థాయి ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా పనిచేశారు. ఎనిమిదేళ్ల వయసులోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గురించి తెలుసుకున్న మోడీ లక్ష్మణరావు ఇనామ్‌దార్‌ను కలుసుకున్నారు. ఆయన మోడీని జూనియర్ స్వయంసేవక్‌గా చేర్చారు. శాసనసభలో సభ్యత్వం లేకున్నా 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ ప్రమాణస్వీకారం చేశారు. దేశంలో రెండోసారి స్పష్టమైన మెజారిటీతో బాధ్యతలు చేపట్టిన ప్రధానులు ఇందిరాగాంధీ, మోడీ ఇద్దరే. ప్రధాని మోడీ పలు పుస్తకాలను ప్రచురించారు. పద్యాలు రాయడమన్నా, ఫొటోగ్రఫీ అన్నా ఆయనకు చాలా ఇష్టం. ఫోర్బ్స్ మ్యాగజైన్ జాబితాలో 2018లో అత్యంత శక్తిమంతమైన వ్యక్తిగా ప్రధాని మోడీ తొమ్మిదో స్థానంలో నిలిచారు.

# బాధ్యతల స్వీకారం

సూద్ ఐపిఎస్‌గా 22 ఏళ్లకే బాధ్యతలు చేపట్టారు. సివిల్ ఇంజనీరింగ్‌లో బిటెక్ ఢిల్లీనుంచి పట్టభద్రుడయిన వెంటనే ఐపిఎస్‌కు ఎంపికయ్యారు. బెంగళూరు ఐఐఎంనుంచి మేనేజ్‌మెంట్ డిగ్రీ, న్యూయార్క్‌లోని మాక్స్‌వెల్ స్కూల్ ఆఫ్ గవర్నన్సెన్స్ సంస్థ నుంచి కూడా పిజి డిగ్రీలు సాధించారు. 37 ఏళ్ల సర్వీసులో సూద్ వివిధ కేపాసిటీల్లోపనిచేశారు. బళ్లారి,రాయచూర్ ఎస్పీగానూ, బెంగళూరు అదనపుకమిషనర్‌గానూ, మైసూరు కమిషనర్‌గానూ, బెంగళూరు కమిషనర్, హోంశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి,డిజిపి ఇంటర్నల్‌సెక్యూరిటీ, డిజిపి సిఐడి, ఆ తర్వాత కర్ణాటక డిజిపిగా పని చేసూండగానే సిబిఐ డైరెక్టర్‌గా ఎంపిక య్యారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Visakhapatnam, Telephone No.9966333342, e-mail id:eeakp2015@gmail.com
Short Tender Notice No.13/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt. 25.05.2023
01. Number of works : 1 No
02. Value of works (ECV) : Rs.56.72 Lakhs

Tender Notice

| | | | |
|---|---|---|---|
| 01. | Down Loading Starting Date | : | 25.05.2023. @5.00 p.m |
| 02. | Down Loading End Date | : | 01.06.2023. @2.30 p.m |
| 03. | Last date of submission of Bid | : | 01.06.2023. @3.00 p.m |
| 04. | Date of opening Tenders (Technical Bid) | : | 01.06.2023. @4.00 p.m |
| 05. | Date of opening Tenders (Price Bid) | : | 03.06.2023. @4.00 p.m |

E - Tender Website : https://tender.apeprocurement.gov.in/
E-Mail ID for Clarifications / Communication : ee2gvmc@gmail.com
Note : Any addendum / corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued.
Sd/- For COMMISSIONER


# జూన్ 10దాకా గ్రామ సచివాలయ ఉద్యోగులకు
# బదిలీలకు అవకాశం

**విజయవాడ,మే25,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ,వార్డు సచివాలయాల ఉద్యోగులకు సిఎం జగన్ శుభవార్తను చెప్పారు.గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు ఆమోదం తెలిపారు. జూన్ 10వ తేది వరకు గ్రామ సచివాలయ ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిది. వైఎస్సార్ కా ంగ్రెస్ పార్టీ ప్రభుత్వం,రెండేళ్ళ సర్వీసు పూర్తి చేసుకుని ప్రొబేషన్ డిక్లేర్ అయిన ఉద్యోగులందరు బదిలీలకు అర్హులుగా పేర్కొన్నారు. జిల్లా పరిధిలో బదిలీలతో పాటు అంతర్ జిల్లాల బదిలీలకు కుడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. రెండేళ్ళ సర్వీసు పూర్తి చేసుకుని ప్రొబేషన్ డిక్లేర్ అయిన ఉదో ్యగులందరు బదిలీలకు అర్హులుగా పేర్కొన్నారు. జిల్లా పరిధిలో బదిలీలతో పాటు అంతర్ జిల్లాల బదిలీలకు కుడా అవకాశం కల్పించిందన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల్లో రిక్వెస్ట్ చేసుకున్న ఉద్యోగులందరికి బదిలీలకు అవకాశం కల్పించిదన్నారు.ఇక అంతర్ జిల్లా బదిలీలల్లో స్పౌజ్ కేసు మ్యూచువల్‌గా ట్రాన్సర్లకు అవకాశం ఇవ్వనున్నారు.పరస్పక అంగీకార బదిలీలతో పాటు భార్యాభర్తలిద్దరు ప్రభుతో ్వగులై ఉండి వేర్వేరు చోట్ల పనిచేస్తున్న వారికి ఆరోగ్య సంబధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి మాత్రమే ఈ ఏడాది గ్రామ,వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలను పరిమితం చేయాలని ఆ శాఖ నిర్ణయించింది.

# తెలంగాణ సిఎం కెసిఆర్ మహారాష్ట్రనుంచి పోటీ?

**ప్రభాతవార్త ప్రదాన ప్రతినిధి, హైదరాబాద్,మే25:** జాతీయ రాజకీయాలే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ ప్రయత్నాలు సాగిస్తోంది. దేశంలో భారత్ రాష్ట్ర సమితి విస్తరణ కోసం పెద్ద కసరత్తే చేస్తోంది. రైతు ప్రభుత్వం పేరుతో మహారాష్ట్రలో ఇప్పటికే పలు బహిరంగ సభలను ఏర్పాటు చేసి తమ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సభలలో పలు నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. బిఆర్ఎస్ పార్టీ బలాన్ని పెంచేందుకు పార్టీ అధినేత కెసిఆర్ స్వయంగా రాబోయే మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయనున్నారనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఆయన ఈ విషయంపై ప్రకటన చేయనప్పటికీ ఔరంగాబాద్ లేదా నాందేడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కెసిఆర్ పోటీ చేస్తారని పార్టీలోని కొందరు నేతలు చెబుతున్నారు.

# ఎపి విద్యార్థుల హవా

అగ్రికల్చర్, ఫార్మసీ మొదటి, రెండు ర్యాంకులను ఏపీ విద్యార్థులే కైవసం చేసుకున్నారు. తెలంగాణ ఎంసెట్-2023 ఫలితాల్లో ఇంజనీరింగ్‌లో 80.33 శాతం.. అగ్రికల్చర్, ఫార్మసీలో 86.31 శాతం మంది అర్హత సాధించారు. ఎంసెట్-2023 ఫలితాలను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గురువారం జేఎన్ఏఎఫ్ఏయూ క్యాంపస్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి, ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ డాక్టర్ విజయ్ కుమార్‌రెడ్డి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, జేఎన్ఏఎఫ్ఏయూ వీసీ ప్రొఫెసర్ కవితా ధర్యాణిరావుతోపాటు ఎంసెట్ అధికారులు పాల్గొన్నారు. ఎంసెట్ అగ్రికల్చర్, ఫార్మసీలో అర్హత శాతం గత ఏడాది కంటే 2 శాతం తగ్గింది. గత ఏడాది ఇంజనీరింగ్‌లో 80.41 శాతం అర్హత సాధించగా.. ఈ ఏడాది 80.33 శాతం అర్హత సాధించారు. అగ్రికల్చర్ ఫార్మసీలో గత ఏడాది 88.34 శాతం అర్హత సాధించగా.. ఈ ఏడాది 86.31 శాతం అర్హత సాధించారు. ఫలితాలను విడుదల చేసిన అనంతరం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎంసెట్ పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సి వచ్చిందన్నారు. ఫలితాలను అనుకున్న సమయానికి అందించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. అలాగే ఎంసెట్-2023లో అర్హత సాధించిన వారందరికీ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఎవరికైనా తాము అనుకున్న మేరకు ర్యాంక్‌లు రాకపోయినా ఓటమి గెలుపుకు తొలిమెట్టుగా భావించి మంచి భవిష్యత్‌ను అందిపుచ్చుకోవాలని మంత్రి సబిత విద్యార్థులకు సూచించారు. రెండు రోజుల క్రితయం యూనియన్ పబ్లిక్ సర్వీస్(యూపీఎస్సీ) విడుదల చేసిన సివిల్స్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కూడా మంత్రి ఈ సందర్భంగా అభినందనలు.. శుభాకాంక్షలు తెలిపారు. రెండు, మూడు రోజుల్లో సమావేశం ఏర్పాటు చేసి ఎంసెట్ కౌన్స్ తేదిలను ప్రకటించాలని మంత్రి సబిత అధికారులను ఆదేశించారు. జూన్ 10 నుంచి 15 మధ్యలో కౌన్సిలింగ్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించిన అధికారులకు, సహకరించిన వివిధ శాఖలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంసెట్-2023 పరీక్షలకు తెలంగాణతోపాటూ ఆంధ్రప్రదేశ్‌లోనూ 23 జోన్లను ఎంపిక చేసినట్టు చెప్పారు. పరీక్షలను మే 10 నుంచి 14 వరకు నిర్వహించారు. తెలంగాణలో 104 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఏపీలో 33 కేంద్రాలను ఎంపిక చేశారు. ఎంసెట్ ఫలితాల్లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు.. అలాగే అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి సబిత శుభాకాంక్షలు తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులు మంచి కోర్సులను ఎంపిక చేసుకొని మంచి భవిష్యత్‌ను పొందాలని ఆకాంక్షించారు.

ఎంసెట్ ఇంజనీరింగ్‌కు 2,05,351 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,95,275 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 1,56,879 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 80.33 శాతం మంది అర్హత సాధించారు. అలాగే అగ్రికల్చర్, ఫార్మసీలో 1,15,332 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,01,544 మంది పరీక్షకు హాజరయ్యారు.

పరీక్షకు హాజరైన వారిలో 91,935 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 86.31 శాతం మంది అర్హత సాధించారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:25/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 532985
2nd Prize Rs.7000/- 79055
3rd Prize Rs.3500/-
28469 46616 65091 68681 71521
73813 81878 86666 93209 93463
4th Prize Rs.200/-
1633 2815 3611 4225 5190 6263 8131
8396 9480 9662
5th Prize Rs.100/-
2225 4285 6400 6479 6521 7214 7258
8862 9122 9864
6th Prize Rs.50/-
0078 1018 2636 3911 5252 6852 8925
0085 1250 2648 4069 5416 7196 9069
0133 1390 2701 4097 5453 7331 9126
0286 1408 2736 4122 5462 7371 9211
0522 1418 2790 4395 5476 7743 9258
0523 1665 2959 4468 5479 7957 9325
0535 1923 3017 4519 5483 8022 9403
0542 1940 3027 4605 5628 8277 9501
0580 1941 3053 4607 5924 8324 9553
0584 2010 3080 4807 6155 8368 9671
0672 2032 3670 4812 6264 8557
0711 2145 3819 4902 6331 8863
0773 2452 3848 5130 6343 8879
0798 2489 3894 5133 6685 8885
0905 2493 3906 5229 6775 8912

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 229134
2nd Prize Rs.7000/- 72333
3rd Prize Rs.3500/-
07881 13748 19531 42578 43011
57637 65862 75950 78617 78644
4th Prize Rs.200/-
0344 3412 3423 3511 4028 4622 5712
8043 9566 9958
5th Prize Rs.100/-
1059 1316 2403 3898 4834 5868 6190
6472 9742 9875
6th Prize Rs.50/-
0312 2353 3933 5286 6304 7802 8816
0388 2378 4238 5287 6323 7861 8906
0735 2494 4502 5359 6411 7907 9026
0890 2520 4575 5440 6635 7912 9331
0949 2575 4594 5451 6648 7996 9511
1035 2586 4629 5494 6767 8129 9545
1189 2590 4690 5576 6827 8155 9606
1254 2601 4762 5627 7129 8162 9618
1310 2854 4791 5729 7138 8255 9971
1715 2949 4850 5918 7227 8287 9985
1812 3052 4874 6031 7240 8396
1825 3060 4941 6106 7242 8488
1852 3866 4978 6120 7424 8552
1974 3888 5110 6247 7624 8618
2086 3932 5145 6265 7631 8629

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:25/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 378763
2nd Prize Rs.7000/- 41246
3rd Prize Rs.3500/-
01630 11873 18314 31230 36443
49816 52204 53462 62835 98098
4th Prize Rs.200/-
2330 3177 6010 6632 6864 7356 7728
8637 9135 9969
5th Prize Rs.100/-
0752 2279 2677 2792 4530 5910 6607
7322 7607 9295
6th Prize Rs.50/-
0062 2158 3382 5350 6800 8356 9292
0163 2233 3418 5441 6856 8456 9305
0234 2427 4080 6004 7198 8504 9357
0389 2437 4221 6026 7410 8620 9401
0567 2536 4416 6063 7447 8666 9538
0600 2545 4468 6093 7626 8675 9636
0740 2590 4580 6132 7723 8831 9681
0841 2640 4586 6156 7805 8852 9850
0896 2753 4695 6308 7854 8863 9910
1290 2805 4717 6641 7916 8868 9990
1386 2918 4833 6644 7932 8917
1641 2968 5070 6658 8063 8958
1736 3216 5175 6683 8161 9077
1850 3248 5180 6717 8195 9092
1857 3257 5234 6737 8221 9101

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 974926
2nd Prize Rs.7000/- 56031
3rd Prize Rs.3500/-
00228 22645 32724 47134 63209
70235 74563 75575 79817 87377
4th Prize Rs.200/-
0052 1163 3638 3729 5376 5680 6925
7909 8296 9712
5th Prize Rs.100/-
1223 2475 3302 4993 5173 5535 5754
6345 6633 9043
6th Prize Rs.50/-
0179 2215 3494 5209 6195 8458 9422
0421 2277 3631 5411 6450 8487 9446
0622 2451 3709 5545 6721 8549 9464
0687 2457 3800 5618 6827 8608 9478
0871 2463 3829 5619 7006 8609 9481
0975 2578 3990 5644 7047 8721 9521
1197 2628 4123 5709 7077 8782 9642
1270 2700 4507 5799 7442 8797 9914
1430 2984 4614 5820 7464 8873 9960
1511 3133 4669 5876 7499 8885 9967
1839 3143 4765 5955 7559 8941
1891 3205 4809 6011 8252 9201
2175 3269 4825 6015 8269 9310
2191 3310 4972 6026 8346 9338
2202 3420 5114 6119 8446 9378

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:25/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 686271
2nd Prize Rs.7000/- 32232
3rd Prize Rs.3500/-
11829 21909 25362 33858 40380
48530 49475 56852 68137 89902
4th Prize Rs.200/-
0807 1472 2012 2297 3535 4486 4632
5730 7314 9688
5th Prize Rs.100/-
0586 1363 1391 1794 3127 4563 4842
4994 7863 9588
6th Prize Rs.50/-
0051 1923 3201 4163 5954 6975 8897
0615 1944 3325 4235 5973 6983 9173
0638 2080 3488 4275 5976 7199 9268
0695 2104 3502 4404 5984 7204 9279
0701 2170 3548 4513 6039 7738 9424
0756 2202 3566 4778 6047 7836 9486
0885 2300 3576 4800 6080 7905 9495
1036 2464 3624 4863 6304 8010 9504
1059 2731 3705 4936 6333 8236 9646
1158 2895 3863 4997 6413 8270 9943
1369 2953 3901 5057 6551 8458
1640 2989 3944 5245 6709 8572
1795 3047 3984 5333 6834 8573
1848 3115 4083 5648 6928 8627
1887 3152 4106 5711 6967 8658

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 573390
2nd Prize Rs.7000/- 26399
3rd Prize Rs.3500/-
12959 26972 31979 36085 56288
67130 68511 75976 77651 85149
4th Prize Rs.200/-
0337 1965 1994 3580 5732 6204 6381
6767 8556 9076
5th Prize Rs.100/-
0046 0670 1223 1942 2194 3360 3529
4523 5743 8713
6th Prize Rs.50/-
0196 1996 3632 4940 6188 7360 8858
0253 2089 3650 5125 6335 7694 9069
0555 2162 3712 5131 6457 7777 9093
0568 2305 3743 5171 6459 7781 9183
0630 2377 3771 5382 6562 7960 9198
0637 2433 3840 5393 6619 7987 9242
0753 2528 4036 5452 6752 7996 9297
0768 2663 4127 5526 6832 8092 9343
0974 2869 4165 5774 6836 8144 9780
1204 3222 4283 5855 6870 8250 9955
1281 3296 4290 5935 6881 8326
1323 3333 4319 5965 6919 8469
1387 3448 4353 6041 6983 8483
1574 3540 4356 6072 7186 8523
1935 3567 4927 6163 7287 8650

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:25/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 148875
2nd Prize Rs.7000/- 48538
3rd Prize Rs.3500/-
31017 46682 64488 70358 71062
89491 91699 91700 94227 97560
4th Prize Rs.200/-
0939 1535 2051 4169 5235 6915 7008
8058 8868 9538
5th Prize Rs.100/-
0855 1519 1881 3731 4223 7073 7586
7749 8130 8193
6th Prize Rs.50/-
0039 1596 3065 4796 6164 7414 9069
0114 1704 3092 4876 6179 7421 9097
0125 1725 3173 4943 6187 7570 9115
0183 1880 3236 4976 6382 7825 9118
0187 1887 3350 5218 6461 7905 9221
0314 1917 3369 5306 6473 8072 9375
0318 2142 3570 5466 6588 8151 9643
0515 2276 3586 5542 6813 8239 9648
0894 2323 3633 5579 6900 8363 9653
0981 2363 4004 5612 6921 8379 9720
0994 2441 4005 5676 6947 8533
1136 2481 4100 5788 7072 8692
1172 2493 4246 5980 7133 8717
1214 2526 4594 6037 7188 8823
1221 3013 4630 6088 7212 8846

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 395475
2nd Prize Rs.7000/- 25174
3rd Prize Rs.3500/-
00171 01500 14330 24981 47018
63036 65153 77394 85530 96961
4th Prize Rs.200/-
1356 1776 2007 2535 3222 5448 7098
7314 9411 9749
5th Prize Rs.100/-
2941 3797 4041 4440 5392 6736 7367
8590 8708 9740
6th Prize Rs.50/-
0055 1444 2911 4966 6276 7669 9416
0075 1481 3067 5004 6281 7955 9454
0248 1661 3321 5021 6307 7974 9550
0582 1709 3479 5148 6356 8012 9616
0624 1910 3613 5367 6473 8063 9645
0706 1949 3650 5419 6692 8174 9650
0709 2035 3997 5476 6754 8334 9731
0766 2096 4110 5639 6756 8472 9768
0824 2316 4162 5761 6868 8543 9858
0881 2420 4354 5811 6996 8576 9864
0968 2527 4415 5834 7013 8609
0994 2580 4437 5925 7246 8799
1138 2662 4780 6155 7258 8846
1147 2762 4801 6162 7463 9327
1434 2795 4813 6171 7604 9395

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:25/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 534803
2nd Prize Rs.7000/- 24635
3rd Prize Rs.3500/-
02300 03492 18456 27769 38721
41286 41727 50787 64381 73339
4th Prize Rs.200/-
1760 2115 2456 4825 5014 5853 7236
7413 8077 9654
5th Prize Rs.100/-
0222 1717 3983 4171 5899 6778 6816
7102 7924 8421
6th Prize Rs.50/-
0070 1434 3054 4124 5801 7390 8846
0234 1454 3081 4216 5848 7449 8849
0280 1539 3174 4265 5939 7479 9095
0292 1576 3181 4272 6013 7484 9141
0364 1654 3187 4363 6112 7887 9187
0496 1685 3188 4375 6137 7920 9273
0538 1967 3213 4403 6177 8001 9351
0693 2064 3416 4697 6584 8073 9566
0823 2106 3472 4753 6820 8270 9600
0826 2286 3729 4999 6909 8348 9623
0970 2360 3753 5017 7098 8354
1130 2623 3782 5325 7110 8706
1173 2645 3940 5401 7135 8764
1202 2704 3949 5620 7293 8828
1402 2922 4011 5759 7316 8845

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 938114
2nd Prize Rs.7000/- 48939
3rd Prize Rs.3500/-
00566 07058 15161 37530 41304
42393 50512 60221 81234 93898
4th Prize Rs.200/-
2043 5571 5780 6180 6631 6874 7828
8373 8622 8645
5th Prize Rs.100/-
0416 0758 0790 1390 7143 7683 8312
8371 9641 9722
6th Prize Rs.50/-
0004 1851 3236 4702 6379 7304 8685
0229 2023 3271 4951 6501 7313 8735
0308 2175 3294 5108 6517 7345 8780
0339 2316 3456 5131 6556 7351 9040
0374 2508 3486 5260 6713 7357 9213
0524 2613 3629 5268 6715 7406 9318
0596 2688 3677 5357 6775 7437 9458
0720 2737 3731 5665 6885 7463 9555
1151 2750 3813 5861 6910 7635 9637
1158 2797 3935 5976 6946 7709 9879
1282 2912 4264 6021 7026 7747
1363 2991 4339 6237 7065 7892
1458 3059 4563 6253 7137 7984
1520 3126 4580 6272 7158 8112
1771 3146 4627 6276 7211 8307

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:25/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 321433
2nd Prize Rs.7000/- 76707
3rd Prize Rs.3500/-
19810 21209 32106 32643 43326
54421 65627 76210 87933 98605
4th Prize Rs.200/-
0719 2684 3380 4313 6108 6252 6370
6821 8893 9642
5th Prize Rs.100/-
1755 2585 3312 5306 5948 6553 6718
7194 9260 9347
6th Prize Rs.50/-
0103 1944 3798 5720 7390 8405 9424
0268 2077 3990 5747 7430 8512 9439
0327 2324 4354 5792 7514 8660 9517
0471 2511 4363 5841 7523 8738 9528
0526 2596 4474 5920 7590 8787 9560
0549 2658 4521 5980 7650 8915 9565
0805 2800 4575 6083 7675 8996 9671
1000 2906 4680 6161 7760 9028 9742
1135 2952 4724 6391 7881 9063 9809
1207 2984 4738 6602 7889 9167 9942
1230 3190 4799 6697 7913 9193
1305 3421 5191 7050 8026 9204
1519 3598 5215 7181 8074 9235
1598 3618 5237 7375 8087 9236
1840 3792 5477 7385 8195 9375

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 153190
2nd Prize Rs.7000/- 75328
3rd Prize Rs.3500/-
18678 29796 31400 42403 53783
64939 75956 86420 97151 97788
4th Prize Rs.200/-
0393 3176 5649 6559 7248 7688 7953
8932 9280 9302
5th Prize Rs.100/-
0088 1284 1505 2887 3195 4481 5349
6179 6603 8902
6th Prize Rs.50/-
0017 0936 2433 4122 5833 7593 9185
0135 0971 2437 4162 5835 7656 9233
0171 1194 2542 4571 5860 7932 9476
0173 1221 2591 4642 5937 8016 9513
0198 1604 2674 4676 5984 8042 9653
0275 1635 2695 4702 6125 8087 9725
0328 1825 2708 4906 6163 8111 9731
0339 1886 2752 4986 6419 8121 9909
0355 2018 2963 5384 6483 8294 9914
0387 2029 3131 5392 6577 8526 9966
0428 2118 3241 5560 6721 8570
0491 2135 3507 5571 7054 8695
0556 2290 3994 5740 7140 8812
0708 2336 4046 5767 7258 9062
0869 2378 4082 5821 7455 9169

# ఘోర ప్రమాదం

వద్దకు రాగానే కారు అదుపు తప్పి రహదారి పక్కన ఆగి ఉన్న లారీని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న రామారావు, మెర్సీ, సనత్ తేజలు అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన అయిదు గురు తీవ్రంగా గాయపడటంతో వారిని ఆంబులెన్స్‌లో గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఆవరణంలో బంధువులు మృతదేహాలను చూసి పెట్టిన కన్నీటి రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి.

# పెనుగాలుల బీభత్సం

లలో నిమగ్నమైయి వున్నారు. ఇక అద్దంకి మండలంలోని కొన్ని గ్రామాలలో వేసిన బొప్పాయి, అరటి పండ్లతోటలు పెనుగాలులకు నేలకొరిగాయి. కొరిశపాడు మండలంలో కొరిశపాడు సమీపంలో పెద్ద పెద్ద వృక్షాలు పెనుగాలులకు నేలకొరిగాయి. అనమనమూరు గ్రామంలో కుమ్మరిపల్లి నాగరాజుకు చెందిన 3ఎకరాల అరటితోట పెనుగాలులకు నేలమట్టం అయింది. ఇండ్లా వేణు ఇంటిపై రేకులు లేచిపోయాయి. ఇక గ్రామంలోని పెద్ద పెద్ద చెట్లుకూడ నేలకొరిగాయి. కొన్ని గుడెశలు నేలమట్టం అయ్యాయి. ఈ పెనుగాలులతో కూడి వర్షం తీవ్ర నష్టాన్ని కలుగచేసింది. సంతమాగులూరు మండలంలో గత 50 సంవత్సరాలుగా ఇటువంటి పరిస్థితి చూడలేదని స్థానికులు అంటున్నారు. ఈ రహదారిపై 100లాది చెట్లు నేలమట్టం అయి సంతమాగులూరు, పుట్టంవారిపాలెం మధ్య దిగ్బంధం అయింది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో సంతమాగులూరు పోలీసులు ట్రాఫిక్ మళ్ళింపు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అద్దంకి నియోజకవర్గంలో ఈదురు గాలులు, సంతమాగులూరులో అత్యధికంగా బీభత్సాన్ని సృష్టించింది. అయితే సంతమాగులూరు పోలీసులు చెట్ల తొలగింపు ప్రక్రియలో తనమునకలై వున్నారు.

# 'రైతు భరోసా'తో చేయూత

నిరంతరం అధికార వ్యవసాయ అధికార యంత్రాంగం ద్వారా దృష్టిని పెడుతుంది.వ్యవసాయ విజ్ఞానకేంద్రాలుగాను,రూ.20వేల పరిధిలో రైతుబ్యాంకింగ్ చేసే సదుపాయం,ఈ- క్రాపింగ్,ధాన్యం,ఇతర పంటల కొనుగోలుకు సంబంధించిన అంశాలపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులను సమన్వయం చేస్తున్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది..విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు.నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్దితి ఇకపై ఉండకూడదన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనంగాని, ఎరువుగాని,పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్దితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్దను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు.ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయసహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు.ఈ-క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు.ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్దితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తాం దన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.ఇదంతా కుడా జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఇవన్ని కుడా రైతు భరోసా కేంద్రాల పరిధిలోకి తీసుకుని వచ్చే దిశలో చాలా అడుగులు ముందుకు వేస్తూ వస్తున్నామన్నారు.ఇందులో భాగంగానే ఏలాగు రైతుభరోసా కేంద్రాల్లో స్మార్ట్ టీవీలు పెడుతున్నాం ఇందుకు అనుగుణంగా ఛానల్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.దీని ద్వారా రైతులకు సంబంధించి చాలా విషయాలపై సమాచారాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.

## వారం - వర్జ్యం

**26-5-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి రోహిణి
సప్తమి తె.05-00; ఆశ్లేష సా.06-50
వర్జ్యం ఉ.06-24 ల 08-10
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**వృషభం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సామాన్య ధన లాభం.

**మిథునం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. సమస్యలు తీరుతాయి.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కన్య:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ప్రముఖులను కలుసుకుంటారు.

**తుల:** సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది. సమస్యలు తీరుతాయి.

**వృశ్చికం:** సన్మాన యోగం. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** వాహన యోగం. అనుకున్న పనులు సమయానికి పూర్తి చేస్తారు.

**మకరం:** శుభ కార్యాలకు అనుకూలం. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కుంభం:** కుటుంబంలో సమస్యలు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**మీనం:** క్రయ-విక్రయాలు యథాతథం. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-5-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 115, పేజీలు : 12 వెల : 6.50


బహిష్కరణ మంచి విధానం కాదు: మాయావతి

9లో

గ్యాంగ్‌స్టర్ లారెన్స్ ఢిల్లీ జైలుకు తరలింపు

# 'రైతు భరోసా'తో చేయూత



## ● వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలు ● 1035 కోత యంత్రాలు అందజేత: సిఎం జగన్

**విజయవాడ మే25, ప్రభాతవార్తప్రతినిధి:** రైతు వ్యవసాయరంగాన్ని బలీయమైన ఆర్థిక ఆదాయ వ్యవస్థగా ప్రభుత్వం గుర్తిస్తోంది. అందుకు అనుగుణంగా సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయరంగంలో పలు కీలకమైన సంస్కరణలను తీసుకుని వచ్చింది. అత్యాధునీక విధానాలను వ్యవసాయంలో ప్రవేశపెట్టింది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సాధించే దిశలో చర్యలు చేపట్టింది.. అత్యంత ఆధునీక పద్దతులను అనుసరించాలన్న సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయశాఖ కార్యచరణ ప్రణాళికను చేట్టింది. గ్రామాల్లో ప్రతి రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా హైరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఈ కమ్యూనిటి హైరింగ్ కేంద్ర వ్యవస్ధ ద్వారా ఆధునీక సేద్యపు పద్ధతులు అనుసరణకు వీలుగా అవసరమైన పనిముట్లు, యంత్రాలు రైతులకు అందజేస్తోంది. ఈ కేంద్రాల ద్వారా పంటకోత యంత్రాలను రైతులకు అందజేస్తోంది. ఇప్పటికే రైతులకు 1035 కోత యంత్రాల అందజేత లక్ష్యం కార్యచరణ చేపట్టిన ప్రభుత్వం వీటి సంఖ్యను మరింత పెంచుతుంది ఆర్థిక వనరుగా వ్యవసాయాన్ని ప్రకటించారు. ఈ రంగాన్ని అన్ని విధాలు అభివృద్ది చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసారు. రైతు భరోసా కేంద్రాల పారదర్శక నిర్వాహణపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. రైతుకు సాగు ప్రారంభించిన దగ్గర నుంచి పంట ఉత్పత్తులు వచ్చేంత వరకు ప్రభుత్వం క్రియాశీలక బాధ్యతను తీసుకోవాలని సిఎం జగన్మోహన రెడ్డి అధికారులకు సూచించారు.

పంటకు గిట్టుబాటు ధర లభించకుంటే ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తోందనే నమ్మకం మరింత కలిగించాలన్నారు. తీవ్ర సంక్షోభకర పరిస్థితుల్లో సైతం రైతుకు అన్ని విధాలుగా ప్రభుత్వం భరోసాగా ఉంటుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించే దిశలో వారి పంటలను అవసరమైతే ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. రైతుల కోసం రూ. మూడు వేల కోట్ల ధరల స్ధిరీకరణ నిధిని, ప్రకృతి విపత్తుల సమయంలో అండగా నిలిచేందుకు వీలుగా రూ. 2000కోట్లు నిధి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏపీలో రైతు భరోసా కేంద్రాలు, ఉద్యానరంగాభివృద్ధి, ఆక్వా డెవలప్‌మెంట్, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ తదితరంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

≫2

## గ్రూప్-1,-2 పోస్టుల భర్తీకి

# త్వరలో నోటిఫికేషన్

### ప్రక్రియ చురుగ్గా సాగుతోందన్న సిఎం జగన్

### నిరుద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు

**విజయవాడ,మే25, ప్రభాతవార్తప్రతినిధి:** నిరుద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. సుదీర్ఘకాలం నుంచి ఎపిపీఎస్సీ పోస్టుల కోసం ఎదురు చూస్తున్న అభ్యర్ధులకు గ్రూప్-1, గ్రూప్-2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో 1000కి పైగా ఈ క్యాడర్లల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలంటూ సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న గ్రూప్-1, గ్రూప్-2 పోస్టుల భర్తీపై సిఎం జగన్ ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించాల్సిన అవసరతమనపై ఉందన్నారు. ఇప్పటికే ఆయా ప్రభుత్వరంగ శాఖలో పరిధిలో పోస్టుల భర్తీకి తీసుకున్న చర్యలు, నియామకాలు, ఏ శాఖల్లో పోస్టు కోసం నోటిఫికేషన్లు ఇచ్చామనే అంశాలపై ఆరా తీసారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల నుంచి ఖాళీల వివరాలు తెప్పించుకున్నామని తెలిపారు. పోస్టుల భర్తీ ప్రక్రియ చురుగ్గా సాగుతొందని అధికారులు సిఎం జగన్ తెలిపారు.

సిఎం జగన్ అధికారులను గ్రూప్-1.గ్రూప్-2 పోస్టుల సర్వీసుల పరిధి గురించి అడిగారు. గ్రూప్-1కి సంబంధించి 100కిపైగా, గ్రూప్-2కి సంబంధించి సుమారు 900కిపైగా ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు. మొత్తంగా 1000కిపైగా పోస్టులు భర్తీ చేయాల్సివుందన్నారు. ఇందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని తెలిపారు. సిఎం జగన్ అధికారులు చెప్పిన వివరాలు విన్న తరువాత తక్షణం పోస్టులన్నింటి భర్తీ చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. వీలైనంత త్వరలో దీనికి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు, నిర్దిష్ట కాల వ్యవధిలోనే ఉద్యోగాలు భర్తీ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి తదితరంశాలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఆయా అంశాలపై అవగాహనతో వ్యవహరించాలన్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత ఉండాలన్నారు.

# మోడీ సర్కార్‌కు తొమ్మిదేళ్లు

### దేశ వ్యాప్తంగా సంబరాలకు బిజెపి ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, మే 25:** దేశ ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణం చేసి శుక్రవారం నాటికి తొమ్మిదేళ్లు. 2014 మే 26న ప్రధానమంత్రి పదవి చేపట్టిన మోడీ, 2019లో మే30న రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో బిజెపి దేశవ్యాప్తంగా సంబరాలకు ఏర్పాట్లు చేసింది. ఇక ప్రధాన మంత్రులంతా మన దేశానికి స్వాతంత్ర్యంరాకముందు జన్మించిన వారే. ఎక్కువ కాలం ముఖ్య మంత్రిగా చేసి, ప్రధానిగానూ సేవలందించిన లీడర్

≫2



## సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్‌సూద్

# బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, మే 25:** సిబిఐ డైరెక్టర్‌గా పంజాబ్ డిజిపి ప్రవీణ్‌సూద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత డైరెక్టర్ జైస్వాల్ తర్వాత ప్రవీణ్‌సూద్ అత్యంత సీనియర్ ఐపిఎస్ అధికారి అని తేల్చారు. 1986 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయినప్రవీణ్ గుజరాత్ డిజిపిగా కూడా పనిచేసారు. ప్రస్తుత డైరెక్టర్ సుభోద్‌కుమార్ జైస్వాల్ నుంచి ప్రవీణ్ బాద్యతలు స్వీకరించారు. కర్ణాటక కేడర్ ఐపిఎస్ అధికారి అయిన ప్రవీణ్ ఆ రాష్ట్ర డిజిపిగా పని చేసారు. ప్రధానిమోడీ అధ్యక్షతన ఉన్న అత్యున్నత కమిటీ ప్రవీణ్‌సూద్ నియామకాన్ని ఆమోదించింది. సుప్రీంకోర్టు సిజె డివై చంద్రచూడ్, ప్రతిపక్ష నేత ఆధిర్‌రంజన్‌చౌదరిలతోకూడిన కమిటీ సూద్‌ను ఎంపికచేసింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రా జిల్లాలో 1964లో జన్మించిన

≫2

## అవినాష్ బెయిలుపై

# నేడు హైకోర్టు విచారణ



### వాదనలకు గంట సమయం కావాలన్న సిబిఐ

### అందుకే మరుసటి రోజు విచారిస్తామన్న హైకోర్టు

### నేడు 10-30 గంటలకు తెలంగాణ హైకోర్టులో విచారణ

**కర్నూలు, మే 25, ప్రభాత వార్త :** కడప ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా పడింది. వేసవి సెలవులు కావడంతో వెకేషన్ కోర్టులో విచారణ జరుగుతోంది. అయితే వాదనలు విన్పించేందుకు సుమారు గంట సమయం కావాలని సిబిఐ తరపు న్యాయవాది కోరారు. పిటిషన్లు ఎక్కువగా ఉన్నందున అంత సమయం కేటాయించలేక విచారణను మరుసటి రోజుకు వాయిదా వేశారు. గురువారంతో ఆయన ముందస్తు బెయిల్ ఉత్కంఠతో పాటు, కర్నూల్లో నడుస్తున్న హైడ్రామాకు తెరపడుతుందని అందరూ భావించారు. కానీ మరుసటి రోజుకు వాయిదా పడటంతో ఒకంత నిరుత్సాహం చోటుచేసుకుంది. ఇక కర్నూలులోని హైడ్రామాలో గురువారం చిన్నపాటి ప్రత్యేకతలు ఉన్నాయి. అందులో ఒకటి కెఎ పాల్ అవినాష్ తల్లిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ప్రార్థన చేశారు. అదేవిధంగా అవినాష్ నిర్దోషిగా బయట పడతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే క్రమంలో లక్ష్మమ్మ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు బులిటెన్ విడుదల చేశాయి.

అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై గురువారం నిర్ణయం రావలసి ఉంది. బెయిల్‌పై మంగళవారం సుప్రీంకోర్టు సూచించిన విషయం తెలిసిందే. అయితే సుప్రీంకోర్టు సూచనల మేరకు గురువారం బెయిల్ పిటిషన్‌పై విచారణ జరగాలి. కాగా తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ ముందు ఉన్న పిటిషన్ల జాబితాలో అవినాష్ పిటిషన్ నెంబర్ 77. కాగా ప్రస్తుతం 35 నంబరు పిటిషన్ విచారణలో నడుస్తోంది.

అయినప్పటికీ సుప్రీంకోర్టు సూచన మేరకు విచారించేందుకు సిద్ధమైన బెంచ్ వాదనల కోసం ఎంత సమయం కావాలని ఇరువర్గాలను కోరింది. అవినాష్ తరపు న్యాయవాది సాధారణ సమయమేనని చెప్పినప్పటికీ, సిబిఐ తర

≫2

### తెలంగాణ ఇంజినీరింగ్‌లో ర్యాంక్ సాధించినవారు



సనపాల అనిరుధ్ విశాఖపట్నం



మణీందర్ గుంటూరు



చల్లా ఉమేష్ వరుణ్ కృష్ణా



అభినీత్ మాజేటి రంగారెడ్డి

# టిఎస్ ఎంసెట్‌లో ఎపి విద్యార్థుల హవా

## టాప్-10లో వారే ఎక్కువ

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** తెలంగాణ ఎంసెట్-2023 ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు హవా చాటారు. ఇటు ఇంజనీరింగ్‌తోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షల్లోనూ టాప్-10లో ఏపీ విద్యార్థులే ఎక్కువగా ఉన్నారు. ఇంజనీరింగ్ టాప్-10లో తెలంగాణ విద్యార్థులు ఇద్దరు ఉండగా.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష టాప్-10లో ముగ్గురు తెలంగాణ విద్యార్థులున్నారు. ఇంజనీరింగ్,

≫2

### తెలంగాణ అగ్రికల్చర్, ఫార్మసీలో ర్యాంక్ సాధించినవారు



బి. సత్యరాజ జశ్వంత్ తూ.గోదారి



నాసిక వెంకట్ తేజ ప్రకాశం



సఫల్ లక్ష్మి పసుపులేటి రంగారెడ్డి



డి. కార్తికేయరెడ్డి గుంటూరు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన వాహనాలు

# నెల్లూరు జిల్లాలో ఘోర ప్రమాదం

### చిన్నారి సహా ముగ్గురు దుర్మరణం

**మనుబోలు(నెల్లూరు), మే 25, ప్రభాతవార్త:** చెన్నై - కోల్‌కత్తా 16వ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చిన్నారితో సహా ముగ్గురు మృతి చెందారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మనుబోలుమండలం బద్దెవోలు సమీపంలో బుధవారం తెల్లవారు జామున 5.30 గంటల సమయంలో ఆగి వున్న లారీని కారు ఢీకొనడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్ధానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్ధలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం దామేగుంటకు చెందిన గ్రేష్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆసుపత్రిలో చూపించేందుకు బంధువులు దుర్గా ప్రసాద్, విష్ణుప్రియ, రామారావు (40), వనిత, ఎంజెల్, మెర్సీ (15), సనత్ తేజ (3)లతో కలిసి కారులో చెన్నై బయలుదేరారు. మనుబోలు మండలం బద్దెవోలు అడ్డరోడ్డు

≫2

## ఆర్-5 జోన్‌లో నేడు

# ఇళ్లపట్టాల పంపిణి

### 50 వేల మంది లబ్ధిదారులకు ఇవ్వనున్న సిఎం జగన్

**విజయవాడ, మే25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్మోహనరెడ్డి అమరావతిలోని ఆర్-5 జోన్‌తో సహా పలు గ్రామాల పేదలకు ఇళ్ళ స్ధలాల పట్టాలను ఈ నెల26న అందజేయనున్నారు. ఆర్-5 జోన్‌లో పేదలకు ఇళ్ళ స్ధలాలను పంపిణీ చేయాలనే పట్టుదలతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఇక్కడ పేదలకు ఇళ్ళ స్ధలాలు ఇస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని కొందరు. ఈ సీటికి ఇబ్బందని కొందరు, స్ధలాలను పారిశ్రామికంగా అభివృద్ది ఇచ్చాం తప్పించి పేదలకు ఇవ్వడానికి కాదని అమరావతి ఉద్యమకారులు అభ్యంతరాలు చెబుతూ వచ్చారు.

వారు ఈ అంశంపై హైకోర్టు, సుప్రీం కోర్టులో న్యాయపోరాటాలు చేసారు. అయితే ప్రభుత్వానికి పేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయడానికి న్యాయస్ధానాలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. కోర్టు కేసులు కొలిక్కిరావడంమతో అమరావతివలో రైతుల వ్యతిరేకత మధ్య ఆర్-5 జోన్‌లో ఇళ్ళ పట్టాలను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఏపీ సీఎం జగన్ శుక్రవారం పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన 50వేల మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను ప్రభుత్వం ఇవ్వనుంది.

అమరావతి పరిధిలోని పలు గ్రామాల్లో 1402.58 ఎకరాల్లో ఇందు కోసం లేఅవుట్లు వేసి అభివృద్ది పనులను చేపట్టారు. కొన్ని లేఅవుట్‌ల్లో అభివృద్ది ప్రక్రియ పూర్తయింది. సరిహద్దు రాళ్ళు వేయటమే కాకుండా వాటిపై నెంబరింగ్ ప్రక్రియ పూర్తి చేసారు.

ఆయా లే అవుట్ల దగ్గర లేఅవుట్ మ్యాప్‌లను కుడా ప్రదర్శనకు పెట్టారు. ఇళ్ళ స్ధలాల పట్టాల పంపిణీ కోసం వెంకటపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన వెంకటేశ్వరస్వామి దేవాలయం దగ్గర భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లును గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, పట్టణాభివద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పేదలకు ఇళ్ల స్ధలాల పట్టాలు ఇవ్వకుండా టిడిపి అధినేత చంద్రబాబు అనేక పన్నాగాలు చేసారన్నారు. హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు చంద్రబాబు వెళ్ళాడన్నారు. ఆయన ఎన్ని చేసినా చివరి పేదలు, ప్రభుత్వ విధానమే గెలిచిందన్నారు. సీఎం జగన్ అమరావతిలో 51 వేలకు పైగా పేదలకు శుక్రవారం ఇళ్ళ పట్టాలు ఇస్తారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉంటే చంద్రబాబుకు అంటరాని తనమా అని ప్రశ్నించారు. చంద్రబాబు సమాధి అన్న స్థలాల్లోనే వచ్చే ఎన్నికల్లో ఆయన పార్టీని పేదలు సమాధి చేస్తారన్నారు.

# పెనుగాలుల బీభత్సం



అద్దరోడ్డు, సంతమాగులూరు మధ్య రోడ్లపై కూలిన వృక్షాలు



అనమనమూరులో నేలకొరిగిన అరటి తోటలు

### అద్దంకి నియోజకవర్గంలో కూలిన చెట్లు

### నిలిచి పోయిన ట్రాఫిక్, వాహనాల దారిమళ్లింపు

### సంతమాగులూరులో 30కి పైగా కూలిన విద్యుత్ స్తంభాలు

### నేలకొరిగిన అరటి తోటలు

**అద్దంకి, మే 25, ప్రభాతవార్త :** అద్దంకి నియోజకవర్గంలో గురువారం మధ్యాహ్నం పెనుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. రోడ్లపై పెద్ద పెద్ద చెట్లు విరిగిపడి కొన్ని చోట్ల ట్రాఫిక్ నిలిచిపోయింది. విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అరటి తోటలు, బొప్పాయి, పెనుగాలులతో నేలకొరిగాయి. ఇండ్లపై రేకులతో కూడి పైకప్పులు లేచి పోయాయి. మధ్యాహ్నం సమయంలో ఆకాశం మేఘావృతమై పెనుగాలులు ప్రారంభమయ్యాయి. దీంతో సంతమాగులూరు మండలంలోని పేరేచర్ల, తోకపల్లి హైవేపై పుట్టావారిపాలెం, సంతమాగులూరు మధ్య పెద్ద పెద్ద వృక్షాలు విరిగి రోడ్డపై అడ్డంగా పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయ్యాయి. పెనుగాలులతో సంతమాగులూరు, పుట్టావారిపాలెం ప్రాంతాలలో 30కి పైగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వినుకొండ వైపునుంచి నరసరావుపేట వెళ్లె ట్రాఫిక్‌ను అడ్డరోడ్డు వద్ద నుండి రొంపిచర్ల, అన్నవరం మీదగా నరసరావుపేటకి, చిలకలూరిపేట వైపు వెళ్లె వాహనాలను కొప్పరం మీదగా తిరిగి బల్లికురవ రోడ్డులోని సంతమాగులూరు చేరుకొని, చిలకలూరిపేటకు వెళ్లె విధంగా దారి మళ్లించారు.

సంతమాగులూరు ఎస్.ఐ. ఎంవి శివకుమార్ ఆధ్వర్యంలో చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని ప్రొకైయిన్‌ల ద్వారా, యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రికి అయినా ట్రాఫిక్‌ను యాధాతదంగా నడిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక విద్యుత్ సరఫరా విషయమై పూర్తి సమాచారం అందాల్సివుంది. అశాఖ అధికారులు పునరుద్ద పను

≫2


వార్త

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక,
కార్యరూపంలో సాధించి చూపెట్టు.
-స్వామి వివేకానంద

# పటిష్టమైన చట్టమే పరిష్కారం!

'అ రిచి, అరిచి వాళ్లుపోతే, అమ్ముకుతిని మనం పోదాం అన్నట్లుగా ఉంది నకిలీ, నాసిరకం విత్తన వ్యాపారుల వ్యవహారశైలి. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను నిలువున మోసంచేసేవారిని ఏ పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని పిడిచట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనుకకు పంపేందుకు వెనుకాడబోమని పాలకులు అరిచి, కేకలు పెడుతున్నా, హెచ్చరికలు చేస్తున్నా ఆ నకిలీ విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లోలేరు. యేడాదియేడాదికి ఈవ్యాపారం పెరిగిపోతున్నట్లు వార్తలుఅందుతున్నాయి. యేటా పట్టుబడుతున్న వేలాది క్వింటాళ్ల నకిలీ, నాసిరకం విత్తనాలు ఏలినవారి నిర్వాకాన్ని ఎత్తిచూపుతున్నాయి. గురువారం రోహిణికార్తె ఆరంభంతో ఖరీఫ్ సాగుకు అన్నదాతలు శ్రీకారం చుట్టబోతున్నారు. ఈసారి వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలంగా ఉండే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే నైరుతిరుతుపవనాల రాకగూర్చి శాస్త్రజ్ఞులు వెల్లడిస్తున్నారు. రెండు, మూడువారాలు ఆలస్యమైనా అవసరం మేరకు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నకిలీ వ్యాపారులు ఇప్పటికే వ్యూహం ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో ఈ నాసిరకం, నకిలీ విత్తనాలను అమ్మకానికి సిద్ధం చేసినట్లు సమాచారం. పొరుగు రాష్ట్రాల నుండి ఈవిత్తనాలను రహస్యమార్గాల ద్వారా ఆయా ప్రాంతాలకు చేర్చుకున్నట్లు చెప్తున్నారు. కొందరి రైతులను సంప్రదించి రైతుల ద్వారానే అమ్మించే కార్యక్రమం కూడా చేస్తున్నట్లు చెప్తున్నారు. ఇక ఈ నకిలీవ్యాపారం బాహాటంగా జరుగుతున్నా అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోలేకపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు కూడా కొన్ని ప్రాంతాల్లో రైతులను సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్పనిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారుమూలగ్రామాల్లో ఈ వ్యాపారం జరగడం లేదు. హైదరాబాద్‌తోసహా తెలంగాణలోని కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, అటు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, ఒక ప్రాంతమేమిటి అన్నిచోట్ల ఈ నకిలీ, నాసిరకం విత్తనాల వ్యాపారం జరుగుతున్నది. పాలకులు చర్యలు తీసుకొని విత్తనం ఎంతసరఫరా చేస్తున్నా కొరతఅనేక జిల్లాల్లో స్పష్టంగా కనపడుతున్నది. దీన్ని ఆసరాగా చేసుకొని ఈ నకిలీ, నాసిరకం వ్యాపారులు విజృంభిస్తున్నారు. ప్రతియేడాది జరుగుతున్నదే ఇది. ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదనే చెప్పొచ్చు. పోలీసులన్నా, చట్టాలన్నా, వ్యవసాయ అధికారులన్నా, పాలకులు చేసే హెచ్చరికలన్నా భయభక్తులు లేకుండా పోయాయి. అన్నింటికంటే ముఖ్యంగా విత్తన చట్టమే పటిష్టంగా లేకపోవడమే ఈ పరిస్థితికి కారణం. ఈచట్టం రైతుల కంటే నల్లబజారు వ్యాపారులకే ఉపయోగకరంగా ఉందని, అందువల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయనే రైతుల ఆవేదన అర్థంచేసుకునేవారే లేకుండాపోయారు. కొత్తచట్టం రావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. అందుకే పట్టుబడినవారు కొద్దిపాటి జరిమానాలతో, శిక్షలతో బయటకు వచ్చిమళ్లీ మారుపేర్లతో అదే వ్యాపారంలో కొనసాగుతూ రైతులను బురిడీకొట్టిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో విత్తన నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. అందుకే మన విత్తనాలు అక్కడ అంతగాఆమోదం పొందలేకపోతున్నాయి. భారతదేశంలో విత్తనవ్యాపారం దాదాపు ఇరవైఎనిమిది వేల కోట్లకుపైగా ఉంటుందని అంచనా. ఇందులో ఏడువేల కోట్లవరకు కూరగాయల విత్తనాలు కాగా, మరో నాలుగువేల కోట్లకుపైగా పత్తి, రూ.2,500 కోట్లకుపైగా వరి, రూ.900కోట్లకుపైగా మిర్చి తదితర విత్తనాల వ్యాపారాలు జరుగుతున్నట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. అదీకాక మరో ఐదు, పదివేల కోట్లవ్యాపారం నల్లబజారులో జరు గుతున్నట్లు అంచనావేస్తున్నారు. ఇంత పెద్దఎత్తున వ్యాపారం జరుగుతున్నా పటిష్టమైన నిఘాలేకపోవడంతో నకిలీ, నాసిరకం విత్తనాలు రైతులను నిలువునా ముంచేస్తున్నాయి. అసలు విత్తనాలు ఎలాతయారు చేస్తున్నారు? వారికి ఉన్నవన రులు ఏమిటి? సిబ్బంది ఎంత? తదితర వివరాలు ఏమీప్రభుత్వాలు పటిష్టమైన నిఘాతో పట్టించుకోకపోవడానికి ఎన్నో కారణాలున్నాయి. తనిఖీలుకూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా అరికట్టడమేకాకుండా పట్టుబడితే తీవ్రమైన శిక్షలు అమలు చేస్తున్నారు. మనదేశంలో ఆ పరిస్థితులులేవు. పెట్టుబడి అంతాపెట్టి తీరా పంట చేతికి వచ్చే సమయంలో నాసిరకం అనితేలి దిగుబడులు గణనీయంగా తగ్గిపోతే రైతు కుప్పకూలిపోతున్నాడు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో అధికశాతంవిత్తనాలతో మోసపోయినవారే. దిగుబడులు కూడా ఈ నాసిరకం విత్తనాలతో తీవ్రంగాప్రభావాన్ని చూపుతున్నాయి. మన దేశం మొత్తం భూభాగంలో 46శాతం సాగుయోగ్యమైందని అంచనా. చైనా వంటి దేశాల్లో 11 శాతంకూడా లేదు. సాఫ్ట్‌వేర్ వంటి సేవలపరంగా ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ ఈనాటికీ భారతదేశంలో 65 శాతం గ్రామాల్లో వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ పాలకులు మాత్రం మాటల్లో రైతుల పట్ల ఎంతో వాత్సల్యం చూపుతున్నా చేతల్లోకన్పించడం లేదు. నిజమైన భారత దేశం గ్రామాల్లోనే ఉందని, గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజంగా స్వాతంత్ర్యఫలాలు అందినట్లు మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని గ్రహించి ఆ మేరకు పాలకులు అడుగులు వేయాలి. అన్నింటికంటే ముందుగా రైతులను దగా చేస్తున్న నకిలీ వ్యాపారులపై ఉక్కుపాదం మోపడం మాటల్లోకాకుండా చేతల్లో చూపాలి.

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేకపోవచ్చు. కానీ మిత్రుని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

# ప్రజావాక్కు



## పెద్దనోట్ల రద్దు కల్లోలం సృష్టించనుందా?

ఆరేళ్లక్రిందట పెద్దనోట్లరద్దుతో ప్రజల్ని తిరిగి తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, దేశవ్యాపారాన్ని అస్తవ్యస్తం చేయడంతో ఆర్థిక వ్యవస్థకు తగిలిన దెబ్బ సామాన్యమైంది కాదు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో నమోదైన జిడిపిలో 8.2 శాతం వృద్ధి రేటును మళ్లీ ఇప్పటి వరకు సాధించలేకపోయింది. మనదేశంలో నోటు రద్దయిన వెంటనే 2018-19 అంటే మూడేళ్లలోనే 6.1 శాతానికిదిగజారిపోయింది. అప్పట్లోపూర్తిగా మూతపడిన చిన్న, మధ్యతరహావ్యాపారాలుమళ్లీ తెరుచుకోలేదు. పెద్దనోట్లు ఇబ్బడిముబ్బడిగా డిపాజిట్ కావడంతో బ్యాంకులు రుణవితరణను పెంచింది. దీనితో మొండి బకాయిల్ని 2016 మార్చిలో 7.6 శాతం, 2017 మార్చిలో 9.6 శాతం, 2018 మార్చిలో 11.2 శాతం పోగు చేసుకున్నాయి. దేశంలోనే మొత్తం వాణిజ్య బ్యాంకుల స్థూల ఎన్‌పిఏలు రెండేళ్లలో 7.5 శాతం నుంచి 11.2 శాతానికి రికార్డు స్థాయికి పెరిగిపోయాయి.

-డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్, వరంగల్

## అధికార మార్పిడి జరిగేనా?

వరుస ఓటములతో కృంగికృశించిపోయిన కాంగ్రెస్ పార్టీకి కర్ణాటక గెలుపువెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చి ఉంటుంది. ఆ పార్టీ నాయకులలో కొండంత విశ్వాసాన్ని నింపి ఉంటుంది. అయితే ఈ విజయం ఆ పార్టీకి అంత సులభంగా దక్కలేదు. నాయకులు, కార్యకర్తలు ఏకమై ఐకమత్యంతో పనిచేయడం వల్లనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంసాధించగలిగింది. కర్ణాటకఅనే కాదు గత సంవత్సరం చివరిలో జరిగిన హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లోనూ గెలిచి కాంగ్రెస్ పార్టీ ఆ రాష్ట్రంలోనే అధికారంలోకి రాగలిగింది. రెండురాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపిని మట్టికరిపించగలిగింది. అధికార టిఆర్‌ఎస్‌కి చెక్‌పెట్టిఇంటికిపంప గలుగుతుందా? ఆపార్టీ హ్యాట్రిక్ ఆశలపై నీళ్లు చల్లగలుగుతుందా? బిజెపిని మరోమారు మూడోస్థానానికి పరిమితం చేయగలుగుతుందా? తెలంగాణలో ఏం జరగబోతోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## రీకాల్ చేసే చట్టం చేయాలి

ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి నాయకులను రీకాల్ చేసేవిధానాన్నిఅమలుచేయాలి. నాయకున్ని రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకున్నాక ఆ వ్యక్తి ఐదు సంవత్సరాల పాటు ఏం చేసినా చెల్లుతుంది అనేలాఉంది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించే నాయకుని అడిగే హక్కు ఉన్న చోట మాత్రమే దోపిడీ వ్యవస్థ తగ్గుతుంది.

-గడ్డం వేణు, భూపాలపల్లిజిల్లా

## మానవ చర్యలతో జీవుల అంతర్ధానం

భూమ్మీద మనిషితో సహజీవనం చేసేజీవులు శరవేగంతో అంతరిస్తున్నాయి. గత 50ఏళ్ల నుంచి వెన్నెముక గల ప్రాణులు సగటున 68 శాతం మేరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం 35వేల జాతులుఅంతరించే దశలోఉన్నాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ చెబుతున్న మాట ఇది. ఒక్క 20వ శతాబ్దంలోనే దాదాపు543సకశేరుకాలు అంతర్ధానమైనట్లు పరిశోధన పత్రాలు పేర్కొంటున్నాయి. దీనికి ఒకరకంగా మనల్నే నిందించుకోవాల్సి ఉంటుంది. భూగోళం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభానికి మనిషే ప్రధాన కారణమన్నది కాదనలేని సత్యం. పారిశ్రామిక విప్లవం ఆరంభమైనప్పటి నుంచే ఇది మొదలైంది. గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలు, ఓజోన్‌పొర తగ్గటం దగ్గర్నుంచి అడవులనరికివేత, ప్లాస్టిక్ వ్యర్థాలు, అన్నీ పర్యావరణానికి హాని చేస్తూనే వస్తున్నాయి. జీవుల మనుగడను ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టేస్తూనే ఉన్నాయి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

## ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ) చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ రుణాలు, రవాణాఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లుగా చెల్లించక పోవడంతోతీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పెరుగుతున్న ధరలననుసరించి కేంద్రప్రభుత్వంప్రకటించినట్లు రాష్ట్రప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు వెంటనే డిఏ, ఇతర బకాయిలు, రాయితీలు చెల్లించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

## కలుషితం అవుతున్న జలాలు

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధంచేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాలి. అందుకోసం ప్రత్యేక గుంతలు, ఏర్పాటు చేసుకునేలా చూడాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చైనా సరిహద్దులలో ఇండియాపై దురాక్రమణలు!

**చైనా అరుణాచల్ మాదేనని క్లెయిమ్‌చేస్తుంది. అంతకుముందు సరిహద్దుల్లోనున్న గ్రామాల పేర్లకు చైనీస్ పేర్లు పెట్టింది. అదేవిధంగా చైనాలోని నదుల మీద పెద్ద ప్రాజెక్టులు కట్టి ఇండియా నది బ్రహ్మపుత్రకు నీరురాకుండా చేస్తుంది. అంతేకాక ఇండియాలోని అరుణాచల్‌ప్రదేశ్ పర్వత ప్రాంతంలో యురేని యం నిక్షేపాలుఉన్నాయి. బొగ్గు, అల్యూమినియం ఖనిజ లవణాలు లభ్యమవుతున్నాయి. దానిపై చైనా ఆశ పెంచుకొని అరుణాచల్ ప్రాంతమే తమదని పదేపదే చెబుతుంది. సరిహద్దులలో అలజడులు సృష్టించుటకు ప్రయత్నిస్తుంది.**

**డా.కె.ఆసయ్య, ఐఐఎస్**

ఇండియా, చైనాల మధ్య సరిహద్దుల సమస్యలు అరుణాచల్‌ప్రదేశ్ చేరాయి. 2020మేలో లడక్ తూర్పు ప్రాంతంలో నెం.7, నెం.9, ఏరియాలపై సైనిక ఘర్షణలకు దిగిన చైనా భారీగా నష్టపోయింది. ఇండియా తరపున 21 మంది సైనికులు ఘర్షణలో చనిపోయారు. అంటే ఇండియా చైనాకు దీటైన సమాధానం చెప్పగలిగింది. అందుకే మన విదేశాంగశాఖ నానుడి ఏమంటే 2023 ఇండియా1962లో ఉన్నట్లులేదు. చైనా ఎలాంటి చర్చలకు పాల్పడినా ధీటైన సమాధానం చెప్పగలదు. ఇండియా పదాదిదళం, తుపాకీదళం, సరిహద్దుదళాలు ఆనాటి నుండి సరిహద్దులలో మోహరించి ఉన్నాయి. ఎప్పుడు చైనా దొంగతనంగా తూర్పులడక్ ప్రాంతం మీద దండయాత్ర చేస్తుందోనని త్రివిధ దళాలను అప్రమత్తంగా ఉంచింది. ఇండియా, రష్యా నుంచి ఖరీదు చేసిన ఆయుధ సామాగ్రి కాకుండా జర్మనీ నుండి గన్స్, ఫ్రాన్సు నుండి రాఫేల్ యుద్ధ విమానాలు 12టిని కొనుగోలు చేసింది.. ఇండియా మిస్సైళ్ల ఉత్పత్తులలో స్వయం సమృద్ధి సాధించుటేకాక మనదే:o విదేశాలకు వెయ్యి కోట్లకుపైగా ఆయుధాలను ఎగుమతులు చేస్తుంది. ఎన్నో దేశాలకు ఆయుధాలను సరఫరా చేయడమేకాక వారిపై సైనికులకు యుద్ధ శిక్షణ ఇవ్వడంతో ఆరితేరింది. అంతర్జాతీయంగా న్యూక్లియర్ ఎనర్జీని కలిగి ఉంది. బాంబు తయారు చేసే కెపాసిటీని భారత్ కలిగి ఉంది. అయినా ఇండియా ఎప్పుడూ తనకు తాను ఏ దేశం మీద యుద్ధానికి ఎగబడలేదు. కాని చైనా, పాకిస్థాన్‌లు ఇండియా మీద దండెత్తినప్పుడు తగిన సమాధానాలు చెప్పగలిగింది. 1962లో చైనా హఠాత్తుగా ఇండియాపై దండెత్తడంతో ఉన్న సరిహద్దు దళాలతో సమాధానం చెప్పింది. ఇండియాకు చైనాతో 3,900కి.మీ సరిహద్దు కలిగి ఉంది. దాన్నే మాక్ మోహన్‌లైన్‌తో బ్రిటిషువారు డిమార్క్ చేశారు. కాని చట్టబద్ధం చేయలేదు. అంతేగాక చైనా టిబెట్‌ను ఆక్రమించుకొనప్పుడు దలైలామా పాలకుడు ఇండియాకు పారిపోయి వచ్చి రాజకీయ ఆశ్రయం పొందుట వలన చైనా ఇండియాపై సంప్రదాయంగా విరోధం కలిగి ఉంది. టిబెట్, భూటాన్, నేపాల్‌లు బఫర్ రాజ్యాలుగా ఇండియా, చైనాల మధ్య ఉన్నాయి. ఇండియా సరిహద్దులు అప్పర్ హిమాలయాల దగ్గర నుండి ఈశాన్య అరుణాచల్ వరకు సరిహద్దు ఉంది. ఇందులో చాలా ప్రాంతం మంచుతో కప్పి ఉంటుంది. చైనా ఇండియా తటస్థంగా 1964 మధ్యకాలంలో ఈ రెండు దేశాల మధ్య ప్రధాని రాజీవ్ గాంధీ దౌత్య సంబంధాలు నెలకొల్పారు. ఆ తరువాత నేటి విదేశాంగ మంత్రి జయశంకర్ దౌత్యవేత్తగా పనిచేశారు. 2020కు ముందు నెపాల్ సరిహద్దు ప్రాంతంలో డోక్లాం ఏరియాలో ఇళ్లు, రోడ్ల నిర్మాణాలు చేయడం ఇండియా దాన్ని వ్యతిరేకించి నిలిపివేయగలిగింది. చైనా ఇండియా పట్ల తరచూ సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడుటకు కారణం ఇండియా ప్రచ్ఛన్న యుద్ధానంతరం, అలీన విధానాన్ని వదలివేసి అమెరికా అండతో 2వ న్యూక్లియర్ పరీక్షను జరిపింది. 2016 కాలంలో మిస్సైళ్ల ఉత్పత్తిని ప్రారంభించింది. ఇండియా ఏకైక అగ్రరాజ్యమైన అమెరికాకు ఫేవరేట్ నేషన్‌గా మారింది. చైనాను అమెరికా నియంత్రించే భాగంగా ఇండియాకు చేయూతనిచ్చి, ఇండియాను మధ్యవర్తిగా వ్యవహరించుటకు నియమించింది. హాంకాంగ్, ఆస్ట్రేలియా, జపాన్, ఇండియా, దక్షిణ పసిఫిక్ సముద్రంలోని దేశాల మీద చైనా దురాక్రమణకు పాల్పడకుండా అమెరికా ఒప్పందంలో చేరింది. ఇండియాను అభివృద్ధి పథంలో వదిలేస్తే చైనాకు ఆసియా దేశాలలో పోటీకి నిలబడుతుందని, ఈపై కారణాల వలన ప్రతిసారి సరిహద్దు సమస్యను లేపి తరచూ అరక్షణను చైనా సృష్టించుతుంది. ఐక్యరాజ్యసమితిలో సెక్యూరిటీ కౌన్సిల్‌లో



శాశ్వత సభ్యత్వాన్ని చైనా గట్టిగా వ్యతిరేకిస్తుంది. ఇప్పుడు ఇండియా చైనాతో వాణిజ్యం మీద షరతులు విధించింది. బిఆర్‌సి రోడ్డు నిర్మాణాన్ని చైనా మొదలుపెట్టలేదు. దానితో చికాకుతో ఇండియాపై సరిహద్దుల ఉల్లంఘనకు పాల్పడుతుంది. మొన్న ఏప్రిల్ నెలలో భారత హోంమంత్రి అమిత్‌షా అరుణాచల్‌ప్రదేశ్ సందర్శించినప్పుడు చైనా అరుణాచల్ మాదేనని క్లెయిమ్‌చేస్తుంది. అంతకుముందు సరిహద్దుల్లోనున్న గ్రామాల పేర్లకు చైనీస్ పేర్లు పెట్టింది. అదేవిధంగా చైనాలోని నదుల మీద పెద్ద ప్రాజెక్టులు కట్టి ఇండియా నది బ్రహ్మపుత్రకు నీరురాకుండా చేస్తుంది. అంతేకాక ఇండియాలోని అరుణాచల్‌ప్రదేశ్ పర్వత ప్రాంతంలో యురేనియం నిక్షేపాలుఉన్నాయి. బొగ్గు, అల్యూమినియం ఖనిజ లవణాలు లభ్యమవుతున్నాయి. దానిపై చైనా ఆశ పెంచుకొని అరుణాచల్ ప్రాంతమే తమదని పదేపదే చెబుతుంది. సరిహద్దులలో అలజడులు సృష్టించుటకు ప్రయత్నిస్తుంది. కాని ఇండియా హోం మంత్రి అరుణాచల్‌ను సందర్శించి సైనికస్థావరాలను కూడా సంద ర్శించి ఇండియా భూభాగం నుండి కొంచెం స్థలాన్ని కూడా ఇతరులు ఆక్రమించుటకు ఒప్పుకోమని ప్రకటించారు. ఇందుకు చైనా తన నిరసన తెలుపుతూ అరుణాచల్‌ప్రదేశ్‌లోని గ్రామాలు దక్షిణ టిబెట్‌లో భాగం అని ప్రకటించింది. చైనా ఇండియాలో తన సైన్యాన్ని యుద్ధసామాగ్రిని సరిహద్దులలో అప్రమత్తంగా ఉంచాయి. ఎప్పుడైనా రెండు దేశాల మధ్య ఘర్షణలు మొదల వ్వొచ్చుననే అనుమానం నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మూడు సంవత్సరాలలో రెండు, మూడు సార్లు తలపడ్డాయి కదా! సరిహద్దుల్లో ఘర్షణలు రాకుండా రెండు దేశాల మధ్య యుద్ధానికి తలపడకుండా 16సార్లు సైనికాధికారులు అంటే లెఫ్టినెంట్ జనరళ్ల మధ్య చర్చలుజరిగాయి. కాని రెండు దేశాల సైన్యం మధ్య అను మానాలు, పొరపొచ్చులు వైదొల గలేదు. అమెరికా చైనానుండి ఇండియాకు ప్రమాదం వాటిల్లకుండా దక్షిణ పసిఫిక్ సముద్రాన్ని రక్షించుటకు స్క్వాడ్ ఒప్పందం కుదిర్చింది. అంతేగాక జి20 దేశాల గ్రూపుకు ఇండియాను అధ్యక్షత వహించుట వలన ఇండియాకు రక్షణ మద్దతు దొరుకుతుంది. చైనా అమెరికాను తైవాన్ విష యంలో పదేపదే ఛాలెంజ్ చేస్తుంది. తైవాన్ చుట్టుపక్కల సైనిక నౌకవిన్యాసాలు జరిపి తైవాన్ మీద యుద్ధానికి తలపడుతుంది. అమెరికా తైవాన్‌ను కాపాడుతుంది. 6వ దలైలామాను నిర్ణయిం చడంలో టిబెట్‌కు అవకాశం, చైనా ప్రభావం చూపుతుంది. అదే విధంగా ఇండియా మీద కూడా ఏదో ఒక సరిహద్దు ప్రాంతంలో అలజడులు సృష్టించి శాంతికి భంగం కలిగించనున్నది. చైనా, అమెరికా మధ్యనున్న శత్రుత్వంలో ఇండియానుపావుగా అమెరికా వాడుకుంటున్నది. చైనాను ఎదుర్కొనుటకు ఇండియా ప్రభుత్వం సరిహద్దులలో గ్రామాల అభివృద్ధి చేసి కావలసిన అవసరాలను, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేస్తుంది. ఇండియా తరువాతి దలైలా మాను నిర్ణయించడంలో నిశ్శబ్దాన్ని పాటిస్తుంది. కేంద్రంలోని మితవాదపార్టీ తన సోషల్ వ్యవస్థలు, మహాసభలు సరిహద్దు రాష్ట్రాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల విద్య, ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించుతుంది. ముఖ్యంగా ఏదిఏమైనా నేటి పాలకులు సరిహద్దు రాష్ట్రాల అభివృద్ధికి, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కౌన్సిల్ ఆరు రాష్ట్రాలలో కేపిటల్ హబ్‌లు ఏర్పాటు చేసి పలు అభివృద్ధికి ముఖ్యంగా సాంకేతిక సమాచార రంగాలలో చాలాకృషి సల్పుతుంది. ప్రధాని మోడీ ఈశాన్య రాష్ట్రాలు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గౌహతి కేంద్రంగా ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుంది. ఏదిఏమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధతో పనిచేస్తూ అటు బర్మా, బంగ్లాదేశ్‌ల నుండిఇన్‌ఫిల్ట్రేషన్‌ను ఆపడానికి ప్రయత్నం జరుగుతూనే ఉంది. అందుకుగాను ఈశాన్య రాష్ట్రాలలో ప్రత్యేక పోలీసు చట్టాలను సస్పెండ్ చేసింది. దానితో అభివృద్ధి మరింత జరుగుతుందన్నారు. ●

# రాజధాని ప్రాంతంలో పేదలు ఉండకూడదా!

**బొల్లిముంత సాంబశివరావు**

మూడు రాజధానుల అంశం, అమరావతి ప్రాంతంలో పేదలకు ఇళ్లస్థలాల కేటాయింపుపై వైసీపీ, టిడిపి మధ్య విబేధాలు, విమర్శలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఇందులో ఎవరి రాజకీయాల, ఆర్థికప్రయోజనాలు వారికి ఉన్నాయి. చివరికి పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వవద్దనే స్థాయికి ఈ విబేధాలు చేరాయి. అమరావతి రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం భూములు కేటాయింపుపై టిడిపి నాయకత్వంలోని కొందరు రైతులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. రాజధాని ప్రాంతంలో పేదలకు భూములు ఇస్తే సమతుల్యత దెబ్బతింటుందని, అభివృద్ధి కుంటుపడుతుందని వింతగా చెబుతున్నారు. 2021లో రాజధాని అమరావతి ప్రాంతంలో పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చే చర్యలు వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సందర్భంలో రైతులు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకోవడంతో ఆ ప్రక్రియ మధ్యలోనే ఆగిపోయింది. 2022 అక్టోబర్‌లో వైసీపీ ప్రభుత్వం సిఆర్‌డిఏ చట్టం-2014కి మార్పులు చేసింది. చట్టంలోని సెక్షన్ 53(డి) ప్రకారం ల్యాండ్ పూలింగ్ కింద సేకరించిన మొత్తం భూమిలో ఐదు శాతం భూమిని గృహ నిర్మాణాలకు కేటాయించవచ్చన్న అంశాన్ని ఆధారం చేసుకుని రాష్ట్రప్రభుత్వం చట్టంలోని సెక్షన్ 41లో మార్పులు చేసింది. దీన్నే ఆర్5జోన్ అంటారు. సవరణలపై గవర్నర్ కూడా ఆమోదం తెలిపారు. గుంటూరుజిల్లా మంగళగిరి మండలంలోని కురగల్లు, నిడమర్రు, కృష్ణాయపాలెం, తుల్లూరు మండలంలోని మందడ, ఐనవోలు గ్రామాల పరిధిలోని భూములు 11 వందల ఎకరాలను ఇళ్ల నిర్మాణం కోసం కేటాయిస్తున్నట్లు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. గత సంవత్సరం చేసిన చట్టాలకు అనుగుణంగా 2023మార్చి 31న జీవోనెం.45 విడుదల చేసింది. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో 50వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వబోతున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ జీవోపై స్టే ఇవ్వాలని రైతులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశంపై హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసింది. ఈతీర్పు సందర్భంగా రైతులనుద్దేశించి ఇలా అన్నది. మీకిచ్చిన 35 సెంట్ల భూమి నుంచి పేదలకు స్థలం ఇస్తున్నారా! పేదలకు ఇళ్ల స్థలం ఇవ్వటం వలన మీకు వచ్చే నష్టం ఏమిటి? అని పిటిషనర్లను సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించినట్లు వార్తలు వచ్చాయి. మీకు ప్లాట్లు ఇస్తున్నప్పుడు పేదలకు ఇచ్చేస్థలాలను ఎందుకు అడ్డుకుంటు



న్నారని ప్రశ్నించినట్లు తెలుస్తున్నది. దీంతో తమ పిటిషన్లను, పిటిషన్‌దార్లు ఉపసంహరించుకున్నారు. స్టే కోసం రైతులు హైకోర్టును ఆశ్రయించారు. అందుకు హైకోర్టు కూడా నిరాకరించింది. రాజధానిలో పేదలకు భూములు ఇస్తే అది అభివృద్ధేనని, అన్ని వర్గాల ప్రజలు రాజధానిలో ఉండాలని చెప్పింది. తుది తీర్పుకు లోబడి పేదలకు పట్టాలు ఇవ్వాలని చెప్పింది. హైకోర్టు తీర్పుపై రైతులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో రాజధాని రైతుల తరపున న్యాయవాది సూరపనేని హైకోర్టు సిజెకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చేందుకు సన్నహాలు చేస్తున్నదని లేఖరూపంలో అనుబంధ పిటిషన్ వేశారు. విచారించిన హైకోర్టు దాన్ని కొట్టివేసింది. సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఇళ్ల స్థలాల పంపిణీపై స్టే ఇవ్వడానికి నిరాకరించడమే కాకుండా తుది తీర్పుకు లోబడి ఇళ్లస్థలాల ఇవ్వవచ్చని తీర్పుఇచ్చింది. వైసీపీప్రభుత్వం అందుకు లోబడి ఇళ్లపట్టాలు ఇస్తున్నట్లు ప్రకటించింది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజధాని ప్రాంతంలోని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలం ఇస్తానంటున్నది. అందుకు రాజకీయ కారణాలు ఏమైనా కావచ్చు. పాలక పార్టీల మధ్య వైరుధ్యాల మూలంగా వాటి వర్గ స్వభావానికి భిన్నంగా కొన్ని సందర్భాల్లో ప్రజలకు కొంత మేరకు ఉపయోగపడే కార్యక్రమాలు ప్రకటిస్తారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంచేపట్టిన ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం అందులో భాగమే. వాస్తవంగా ఇళ్లస్థలానికి ఒకసెంట్ చాలదు. కనీసం రెండు సెంట్లుకావాలి. టిడిపిని దెబ్బకొట్టి రాజకీయ ప్రయోజనం పొందడం వైసీపీప్రభుత్వం ప్రధాన లక్ష్యంకాబట్టి సెంట్‌భూమిని ఇంటికి పరిమితం చేయడంలో వర్గ స్వభావం ఇమిడి ఉంది. ఇళ్లస్థలాల పంపిణీపై జరుగుతున్న విమర్శల్లోభాగంగా పేదలకు, ధనికులకు మధ్య జరుగుతున్న పోరాటంగా ముఖ్యమంత్రి చెప్పడం వర్గపోరాటాన్ని అవహేళన చేయటమే. ఏ దేశమైనా, ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందడానికి శ్రామికులే మూలం. శ్రామిక శక్తే ఫ్యాక్టరీల నిర్మాణానికి, ఉత్పత్తులకు మూలమై ప్రజల అవసరాలను తీరుస్తుంది. శ్రామికుల శక్తినిదోచుకునే బడా పెట్టుబడిదారులు వేలాది కోట్లకు అధిపతులైనారు. పేదలు దుర్భర జీవితాలు గడుపుతున్నారు. శ్రామికులు లేకపోతే ఉత్పత్తి ఆగిపోయి మానవ మనుగడే స్తంభించిపోతుంది. అంతటి శక్తి కలిగినశ్రామిక పేదలు రాజధాని ప్రాంతంలోఉంటే సమతుల్యత దెబ్బతింటుందనడం పేదల ఎడలవారి స్వభావాన్ని తెలియచేస్తున్నది. రాజధానికి వెయ్యి ఎకరాల కన్నా ఎక్కువ అవసరం లేదని ఆనాడు చంద్రబాబు భూసేకరణకువ్యతిరేకంగా ఆందోళనలు చేసినసిపిఐ, సిపిఎం పార్టీలు నేడు టిడిపి కొమ్ముకాస్తున్నాయి. మూడు రాజధానుల ప్రతిపాదనకు వ్యతిరేకంగా టిడిపిని మించి ఆందోళనలు చేస్తున్నఈ పార్టీలు పేదలకు ఇస్తామన్న ఇళ్ల స్థలాలను అడ్డుకునే వారికి వ్యతిరేకంగా ఎందుకు ఆందోళనలు చేయడం లేదు. ●

# తొమ్మిదేళ్లలో రైతు ఆదాయం రెట్టింపయిందా?

**నీరుకొండ ప్రసాద్**

మే 26వ తేదీకి ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తిఅవుతుంది. దేశ ప్రజలకుఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ అసమర్థ, అసంబద్ధ పాలనా విధానాల ద్వారా దేశ ఆర్థిక, సామాజిక జనజీవనాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారు. 2014 ఎన్నికల్లో అభివృద్ధి అజెండాతో కొత్తతరం నేతగా మోడీ తెరపైకి రావడంతో దేశ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తమ జీవితాల్లో ఏదో అద్భుతమైన మార్పు జరగబోతుందని ప్రజలు ఆశపడ్డారు. రాజకీయ వ్యవస్థను మెరుగుపరచి, ఆర్థికవ్యవస్థను పటిష్టపరిచి అందరి శ్రేయస్సు కోసం నిర్ణయాలు తీసుకునే సమర్థవంతమైన నేత మన ముందుకువచ్చారని సంబరపడ్డారు. అద్భుత ప్రసంగాలు, అమోఘమైన వాగ్దానాలు, హావభావ విన్యాసాలు, ఆచరణ ఎరుగని ఆదర్శాలతో దేశ ప్రజలను బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చిన మోడీ దేశాన్ని అన్నివిధాలా అధోగతిపాలు చేశారు. 2014 ఎన్నికలకు ముందు ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగం, అవినీతి అంశాలను మోడీ ఎన్నికల అస్త్రాలుగా మలుచుకున్నారు. దేశంలోని అవినీతిపరులు దేశ సంపదను లూటీ చేసి స్విస్ బ్యాంకుల్లో లక్షల కోట్లు దాచుకున్నారని, దానిని దేశ ప్రజలకు పంచితే ఒక్కొక్కరికి 15లక్షల రూపాయలు వస్తాయని ప్రతిఒక్కరి అకౌంట్‌లో వేస్తామని మోడీ వాగ్దానం చేశారు. ప్రతి సంవత్సరం వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆత్మహత్యలు నివారించడానికి రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు ఆదాయం పెరిగే విధంగా చేస్తామన్నారు. రెట్టింపు మాట దేవుడెరుగు పెట్టుబడి వ్యయాన్ని రెట్టింపు చేశారు. ఉపాధి అవకాశాలు లేక యువత శక్తి వృధా అవుతున్నది. అందువల్ల ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ హామీలను సాధించగలిగే శక్తి, యుక్తి, దేశాన్ని ముందుకు తీసుకుపోయే సామర్థ్యం నరేంద్రమోడీకి మాత్రమే ఉందని ఊదరగొట్టారు కమలనాథులు. దేశంలో అత్యధిక మంది ఆధారపడి ఉన్న వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదు. ప్రభుత్వ విధానాల వల్ల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు భారీగా పెరిగిపోయాయి. రైతుపండించిన పంటలకు గిట్టుబాటుధరలు లేక రైతులు వ్యవసాయాన్నే మానేసే పరిస్థితి తెచ్చారు. వ్యవసాయ సంక్షోభం తీవ్ర రూపందాల్చింది. వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా ఉన్న జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచారు. వ్యవసాయరంగం స్థితిగతులు మార్చే ప్రయత్నం జరగలేదు. వ్యవసాయాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించే రైతుల ఆత్మహత్యలు నివారించే చర్యలు చేపట్టలేదు. ప్రధాన వ్యవసాయరంగం తిరోగమనంలోకి నెట్టారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒక్కసారి కూడా మీడియా సమావేశం జరుపలేదు. ఎన్నికలముందు చెప్పింది వేరు, నేడు చేస్తున్నది వేరు. తొమ్మిదేళ్లనాడు చెప్పిన దానికి, చేసిన దానికి ఎక్కడా పొంతన లేదు. తొమ్మిదేళ్లుగా వాగ్దానాల వరద పారించారు తప్ప అవి వాస్తవ రూపం దాల్చలేదు. ఆకలి, అవిద్య, అనారోగ్యం, మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి వంటి ప్రాథమిక సమస్యలు పరిష్కరించలేకపోయారు. సమాఖ్య భావనకు తూట్లు, రాజ్యాంగ వ్యవస్థలపై దాడులు, ప్రశ్నించే గళాలకు సంకెళ్లు నిత్యకృత్యమయ్యాయి. దేశాన్ని తిరోగమన బాటపట్టించారు. కాంగ్రెస్ పార్టీకి 60 ఏళ్లు అధికారం ఇచ్చారు. నాకు 60రోజులు చాలు అచ్చేదిన్ తెస్తాను అని దేశ ప్రజలను నమ్మిం చారు. నేడు అచ్చేదిన్ అంటూ ఆశలు పెట్టి ఆవిష్కరించిన సుందర స్వప్నం కరిగిపోయింది. అక్షరాల మోడీ పాలన మేడిపండును తలపిస్తున్నది. మెక్ ఇన్ ఇండియా ఫెయిల్, డిజిటల్ ఇండియా ఫ్లాప్, స్మార్ట్‌సిటీస్ ఫ్లాప్, స్టార్టప్ ఇండియా ఫెయిల్, స్కిల్‌ఇండియా ఫెయిల్, ఫసల్ బీమా ఫెయిల్, బ్యాంకుల లూటీ, నల్లధనం వెనక్కి తేవడంపై తెల్ల మొహం, పేదల ఖాతాల్లో 15లక్షలువేయడంమోసం, యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన దగా, ఆర్థిక నేరగాళ్లపై చర్యలు అంటూ ఆర్థిక నేరగాళ్లను అక్కున చేర్చుకోవడం, చట్టాలను చుట్టాలుగా మార్చుకోవడం తప్ప గతాన్ని తవ్వడం తప్ప దేశానికి తానుఏం చేశారో చెప్పలేని దుస్థితి. ఒక సామాన్యుడు దేశ ప్రధాని అయితే సామాన్యుల కష్టాలు తెలిసిన వాడుగా దేశాన్ని పాలిస్తారని ప్రజలు భావించారు. ప్రభుత్వాలు ఉన్నది ప్రజల ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచడానికా? లేక వారి జీవన ప్రమాణాలు పణంగా పెట్టి ఆదాయం సమకూర్చుకోవడానికా? నిత్యావసర వస్తువుల ధరలు, వంటగ్యాస్ ధరలు, వంటనూనెల ధరలు మంటలు మండుతున్నాయి. ఆ మంటల్లో సామాన్య, మధ్య తరగతి ప్రజల జీవితాలు మగ్గిపోతున్నాయి. ఒకవైపు పడిపోతున్న నిజ ఆదాయాలు, మరోవైపు ఆకాశాన్ని అంటుతున్న ధరలతో అసంఖ్యాక అభాగ్యుల పరిస్థితి దారుణంగా తయారైంది. మోడీపాలనకు ముందు వంటగ్యాస్ ధర రూ.450 ఉంటే నేడు రూ.1175 అయింది. పెట్రోలు రూ.70 నుండి రూ.110కి, డీజిల్ రూ.55 నుండి రూ.97కు, వంటనూనె రూ.83 నుండి రూ. 175కు పెరిగి పోయాయి. ఈ ధరాభారం మోయలేక సామాన్యుల నడ్డి విరుగుతున్నది. డీజిలు, పెట్రోల్ ధరలు పెరగడంతో వ్యవ సాయ అనుబంధరంగాలు పూర్తిగా దివాలా తీశాయి. రైతులకు ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. కాంగ్రెస్ కన్నా తాము విలక్షణమైన రాజకీయ పక్షంగా ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన మోడీ కాంగ్రెస్ కంటే ఎక్కువగా రాజకీయాల్లో మునిగితేలారు. దేశ ప్రజాస్వామ్యానికి చీకట్లు కమ్ముకొన్నాయి. నాసిరకం నాయకత్వం దేశానికి పెనుప్రమాదంగా పరిణమించింది. కావునా ఇటువంటి పరిస్థితుల్లో దేశాన్ని ముక్త్ భారత్ చేయడం తప్ప మరో మార్గం లేదు. అప్పుడే దేశ సమగ్రాభివృద్ధికి బాటలు పడగలవు. ●

# విజయవాడ వార్త





## సిపి క్రాంతి రాణాటాటాను కలిసిన టాస్క్‌ఫోర్స్ ఏడిసిపి జివి రమణమూర్తి

**విజయవాడ క్రైం,మే 25,ప్రభాతవార్త**



టాస్క్‌ఫోర్స్ ఏడిసిపిగా నియామకమైన జివి రమణమూర్తి గురువారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటాను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహూకరించారు.

## ప్రాసిక్యూటర్ల బదిలీల్లో కౌన్సిలింగ్ విధానాన్ని అమలు జరపాలి

**: పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్భేశుల ఖాసిం**

**విజయవాడ క్రైం,మే 25,ప్రభాతవార్త**



ప్రస్తుతం జరుగబోయే ప్రాసిక్యూటర్ల బదిలీల్లో కౌన్సి లింగ్ విధానాన్ని అమలు జరపాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్స్(కేడర్) వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఎపి అధ్యక్షులు దుర్భేశుల ఖాసిం, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్‌గా ప్రాసిక్యూషన్ కార్యాలయంలో నూతనంగా పదవీ భాధ్యతలు స్వీకరించిన జల్లా సుదర్శనరెడ్డిని కోరారు. ఆయన నూతనంగా పదవీ భాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఖాసింతో పాటు ప్రధాన కార్యదర్శి ఎఆర్ పవన్‌కుమార్,సహాయ కార్యదర్శి కె.జయశ్రీ,కోశాధికారి ఎన్.నాగమణిలు ఆయనను దుశ్శాలువతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా వారి కోరికను విని సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సుదర్శనరెడ్డి బదిలీలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## అనధికార వాటర్ ప్లాంట్‌లో నకిలీ నీళ్ల వ్యాపారం..

**ఎ కొండూరు, మే 25, ప్రభాత'వార్త' :**ఎన్‌టిఆర్ జిల్లా మండల కేంద్రమైన ఎ కొండూరులో మాజీ ఎమ్మెల్యే రైస్‌మిల్లు పక్కన రైస్‌మిల్లు లీజుకు తీసుకున్న వ్యక్తి అనధికార వాటర్ ప్లాంట్‌ను నెలకొల్పి నకిలీ నీళ్ల వ్యాపారం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నాడని ప్రజలు ఆరోపించారు. ఈ నకిలీ నీళ్ల వ్యాపారం చేస్తూ గత కొన్నేళ్లుగా వేలాది రూపాయలు సంపాదిస్తూ అనధికార వాటర్ ప్లాంట్‌కు ఎటువంటి అనుమతులు లేకపోగా ఫిల్టర్ వాటర్‌లో కెమికల్స్ ఎక్కువ మోతాదులో కలిపి చేసుగా ఉన్న నీళ్లను క్యాన్‌ల ద్వారా విక్రయించడం అలాగే ఈ నీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉందని, దీనివల్ల కిడ్నీలు పాడైపోయే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ అనధికార వాటర్ ప్లాంట్ యజమానిపై చర్యలు తీసుకొని ఈ నకిలీ నీళ్ల వ్యాపారాన్ని అరికట్టాలని ఈ ప్రాంత ప్రజలు జిల్లా కలెక్టర్ తహాశీల్దార్‌కు ఆరోగ్య శాఖకు వెల్లడి చేశారు.



## ఎండిన మంచినీటి బావి, పూడికతీతకు శ్రీకారం చుట్టిన సర్పంచ్

**ఎ కొండూరు, మే 25, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలోని ఊర చెరువు కట్ట కింద ఉన్న మంచినీటి భావి ఈ వేసవిలో ఎండిపోవడంతో గ్రామ సర్పంచ్ మోర్ల లక్ష్మి సాంబశివరావు గురువారం భావిలో కూలీలను దించి పూడికతీత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ ఊర చెరువు కట్ట కింద మంచినీటి బావి నీరును సుమారు వంద సంవత్సరాల నుండి గ్రామ ప్రజలు వివిద గ్రామాల పరిసర ప్రాంత ప్రజలు ఈ బావి నీటిని తాగునీరుగా వినియోగిస్తున్నారు. ఈ గ్రామంలో రక్షిత పథకం, డైరెక్ట్ పంపింగ్ స్కీమ్‌లు ఉన్నా, ఈ బావినీటిని సుమారు 90శాతం మంది తాగునీరు కింద వినియోగించడం విశేషం. ఈ బావినీరు సేవించడం ద్వారా ప్రజలకు మోకాళ్ల నొప్పులు, ఇంకా ఇతర దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతున్నాయని పలువురు నమ్మకం ఉంది. అందువల్ల ఈ బావి నీటిని అనేక మంది అన్ని వర్గాల ప్రజలు బకెట్లతో బిందెల్లో తోడుకొని ప్రతిరోజు కొన్ని వందల బిందెల నీటిని తీసుకొనివెళ్లి తాగు నీటికి వినియోగిస్తున్నారు. ఈ మంచినీటి బావి ఈ వేసవిలో ఎండి పోవడానికి కారణం పక్కనే ఉన్న ఊర చెరువుకు ఈ వేసవిలో తెలంగాణ రాష్ట్రం మైలవరం బ్రాంచ్ కాల్వ ద్వారా ఎపి స్టేట్‌కు సాగర్ జలాలను చెరువులకు నేటి వరకు సరఫరా చేయకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి చెరువులు, బావులు ఎండిపోయాయి. ఈ నేపథ్యంలో సర్పంచ్ లక్ష్మి సాంబశివరావులు నడుం బిగించి మంచినీటి బావిలో ఉన్న పూడికతీతకు శ్రీకారం చుట్టారు. దీంతో కొంతమేర బావిలో నీటి ఊట పెరగడం ద్వారా తాగునీటిని ఉపశమనం కలుగుతుంది. దీంతో ప్రజలు సర్పంచ్ సిబ్బందిని అభినందించారు.



## తిరువూరు ఎస్సీ రిజర్వ్‌డు ఎమ్మెల్యే సీటు మహిళా అభ్యర్థులకు కేటాయించాలి


**.. వైసిపి టిడిపి జనసేన పార్టీల హైకమాండ్‌కు వినతి**

**ఎ కొండూరు, మే 25, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాన్ని 2024లో జరిగే శాసనసభ ఎన్నికల్లో మహిళలకు కేటాయించాలని నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన మహిళలు వివిధ హోదాల్లో ఉన్న మహిళా నాయకురాళ్లు ఆయా పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో మహిళా ఓటర్లు పురుష ఓటర్ల కంటే ఎక్కువగా ఉన్న నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి ఏనాడు మహిళలకు ఈ నియోజకవర్గాన్ని ఏ పార్టీలు కేటాయించకపోవడం పట్ల మహిళలు ఆయా పార్టీల తీరును ఆక్షేపించారు. ప్రస్తుతం ఈ ఎస్సీ నియోజకవర్గం నుండి రాబోయే శాసనసభ ఎన్నికల్లో వైసిపి నుండి మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి, ఉమ్మడి రాష్ట్ర, మాజీ ముఖ్యమంత్రి, హోంశాఖ మాజీమంత్రి కోనేరు రంగారావు మనవరాలు కోనేరు సత్యప్రియ, టిడిపి నుండి మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు సతీమణి నల్లగట్ల సుధారాణి పోటీ చేయడానికి తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో రాబోయే శాసనసభ ఎన్నికల్లో కొత్త మహిళ అభ్యర్థులను బరిలోకి దించాలని తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ కొండూరు మండల ప్రాంత మహిళా ఓటర్లు, వివిధ హోదాల్లో ఉన్న మహిళా ప్రజా ప్రతినిధులు ఆయా పార్టీల హై కమాండ్‌కు అల్టీమేటం జారీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత మొదట్లో జనరల్ స్థానంగా ఉండగా ఆ తర్వాత జనాబా ప్రాతిపదికన ఎస్సీలకు రిజర్వు చేశారు. సుమారు గత అర్థ శతాబ్దం నుండి ఈ నియోజక వర్గం నుండి ఎస్సీ పురుష అభ్యర్థులు మాత్రమే పోటీ చేస్తుండటం, మహిళలకు ఏ రాజకీయ పార్టీ సీటు కేటాయించకపోవడంతో ఈ నియోజకవర్గం నుండి చట్ట సభల్లో మహిళలకు ప్రాతినిధ్య లేకపోవడం పట్ల మహిళా ఓటర్లు అధికంగా ఉన్న మహిళలు ఆయా పార్టీలపై గుర్రుగా ఉన్నాయి. ఇకనైనా రాబోయే 2024 శాసనసభ ఎన్నికల్లో ఈ సీటును వైసిపి టిడిపి జనసేన పార్టీల అధిష్టానం మహిళలకు కేటాయించి పోటీచేసి ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాలని తద్వారా ఎన్‌టిఆర్ జిల్లాలో మహిళలకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించే విధంగా అవకాశం కల్పించాలని వివిధ హోదాల్లో ఉన్న ఆయా పార్టీల మహిళ ప్రజా ప్రతినిదులు అధిష్టానానికి వేడుకొంటున్నారు.

## కర్రసాము పోటీల్లో స్టెమ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య, మే 25, ప్రభాతవార్త :** శిలంబం అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన 2023సంవత్సరం 4వ జాతీయ స్థాయి శిలంబం పోటీల్లో స్టెమ్ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి 2బంగారు పతకాలు,1కాంస్య పతకం సాధించి స్టెమ్ పాఠశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశారు.పోటీల్లో 9వ తరగతి నుండి బి.నిశాంత్,7వ తరగతి నుండి ఎ.హర్షితలు బంగారు పతకాలు సాధించగా 6వ తరగతి నుండి బి.సంజన కాంస్య పతకాన్ని సాధించారు.బహుమతి ప్రధానం అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ రెవ.భరత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కర్రసాము లాంటి కార్యక్రమాల్లో కూడా పాలొ్గని శారీరకంగా,మానసికంగా ఎదగాలని వారిని అభినందించారు.తర్వాత ఎకడమిక్ డైరెక్టర్ దిలీప్,విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారి ప్రతిభకు ఎంతో హర్షించారు.వీరి ప్రతిభకు తోడ్పడినటువంటి కోచ్‌లను సత్కరించారు.విద్యార్థులను దీవించారు.



# నేడు సిఎంచే ఇళ్లపట్టాల పంపిణీ

**గుంటూరు, మే 25, ప్రభాతవార్త ప్రతినిధి:**



తుళ్లూరు మండలం వెంకటపాలెంలో సిఆర్డీఏ పరిధిలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం ఇంటి పట్టాలను శుక్రవారం సిఎం జగన్ మోహన్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేసే కార్యక్రమం బహిరంగ సభ ఏర్పాట్లను గురువారం రాష్ట్ర మంత్రులు జోగి రమేష్, డాక్టర్ ఆదిమూలపు సురేష్, , మేరుగ నాగార్జున, విడదల రజనీ, బాపట్ల ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి, దువ్వాడ శ్రీనివాస్, ప్రణాళిక బోర్డు చైర్మన్ మల్లాది విష్ణు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, సిఆర్డీఏ కమిషన్ వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ ఎండి శ్రీలక్ష్మి, జెసి జి.రాజకుమారి తదితరులు పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు రాష్ట్ర సిఎం జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సిఆర్డీఏ పరిధిలో ఏర్పాటు చేసిన 25 లేఔట్లలో దాదాపు 51 వేల మంది లబ్దిదారులకు ఇంటి పట్టాలను అందిస్తున్నారన్నారు. అదేవిధంగా 8 ప్రాంతాల్లో ఉన్న టిడ్కో గృహ సముదాయాల్లోని సుమారు 5 వేల ఫ్లాట్లను రిజిస్ట్రేషన్ చేసి లబ్దిదాఉలకు పంపిణీ చేయటం జరుగతుందన్నారు..

## ఎన్టీఆర్‌తోనే తెలుగువారి ఆత్మగౌరవం

**గుంటూరు, మే 25, ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక బస్టాండ్ ఎన్టీఆర్ ఐలాండ్‌ను కక్షపూరితంగా కావాలనే నగరపాలకసంస్థ మరమ్మతులు చేపట్టటం లేదని తూర్పు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నజీర్ అహ్మద్ విమర్శించారు.. ఈమేరకు నిరసగా చేపట్టారు.. అనంతరం మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వటానికి వెళ్తున్న నేతలను, కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవటంతో ఒకదశలో పోలీసులు, కార్యకర్తలకు మధ్య తీవ్రతోపులాట జరిగింది.. దీంతో తెదేపా నేతలు కార్పొరేషన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. అనంతరం డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఎన్టీఆర్ ఐలాండ్‌ను సుందరీకరణ చేయాలని డిమాండ్ చేశారు.. ఈసందర్భంగా మహమ్మద్ నజీర్ మాట్లాడారు.. కేంద్రం నుంచి వచ్చే నిధులతో నగర సుందరీకరణ పేరుతో మేయర్, ఎమ్మెల్యే ముస్తఫా కమిషన్లు దండుకుంటూ, ఎన్టీఆర్ ఐలాండ్ సుందరీకరణను విస్మరించారని దుయ్యబట్టారు. గత మూడు నెలలుగా మేయర్, ఎమ్మెల్యేలకు విన్నపాలు ఇచ్చినటువంటి పరిస్థితి కానీ మూడు నెలలుగా ఈరోజు, రేపు అంటూ అధికారులు పనులను తాత్సారం చేస్తున్నారని, దీనికి కారణం మేయర్ కక్షసాధింపు ధోరణితోనే నగర కూడలిలో ఉన్న ఐలాండ్‌లు అన్నింటినీ కేంద్రప్రభుత్వ నిధులతో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా తీసుకోవటం జరిగిందన్నారు.. కేవలం ఎన్టీఆర్ విగ్రహాల్లోనే నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు.. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాల్లో నాటిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.. ఆయన విగ్రహానికి మరమ్మతులు చేయకపోవటం దారుణమని అన్నారు.. మీరు టెండర్లు పిలిచారు.. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తూ ఆంధ్రులను ఎన్టీఆర్ అభిమానులను అవమానపరిచే పరిస్థితులు కానవస్తున్నాయన్నారు.. జిల్లాకే ఎన్టీఆర్ పేరు పెడతానని ప్రజలను మోసగించిన జగన్ అదే బాటలో నగర మేయర్ ఎమ్మెల్యే ముస్తఫా అనుసరిస్తున్నారని మండిపడ్డారు. ఇదే విధంగా కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజలు వైకాపా పార్టీని బంగాళాఖాతంలో కలపటం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అశోక్, సమత, భారతి, పార్టీ నేతలు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ ఐలాండ్‌కు మరమ్మతులు చేయటం లేదని పేర్కొంటూ గుంటూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నజీర్, నేతలు

## ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి ఏపిలో జరుగుతుంది


**నరసరావుపేట, మే 25 ప్రభాతవార్త :**

ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, సంక్షేమం ఏపిలో జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ కార్పోరేషన్ ఛైర్మన్ ఎం.వి.నాగిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదని ప్రచారం చేయడం సరికాదన్నారు. ప్రతి గ్రామంలోనూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పాలనకు ముందు ఏ విధంగా ఉంది, నాలుగేళ్ల కాలంలో సచివాలయాలు, విలేజ్ క్లినిక్‌లు, ఆర్‌బికేలు, నాడు - నేడు పనులతో ప్రభుత్వ పాఠశాలలు ఏ విధంగా ఉన్నాయో కళ్ల ముందే కనిపిస్తున్నాయన్నారు. అదే విధంగా రాష్ట్రంలో రామాయపట్నం పోర్టు, బందర్ కోర్టులతో పాటు బోగాపురం, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు వేగంగా ప్రజలకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. చంద్రబాబు ఆస్తులు మాత్రమే ఆయన పాలనలో పెరిగాయన్నారు. రాయలసీమ వంటి ప్రాంతాల నుండి ఇతర రాష్ట్రాలకు ప్రజలు వలస వెళ్లే పరిస్థితి ఆయన హయాంలో ఉండేదన్నారు. పగటిపూట వ్యవసాయానికి 9 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అందిస్తున్న ప్రోత్సాహంతో గడిచిన నాలుగేళ్లలో వ్యవసాయ ఉత్పత్తుల్లో గణనీయమైన పెరుగుదల కనిపిస్తుందన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తే ఎందుకు బాధ కలుగుతుందన్నారు. టిడిపి పాలనలో గజం స్థలం కూడా ప్రజలకు ఇవ్వలేదని, లక్షలాది మందికి ఇళ్ళ స్థలాలతో పాటు ఇళ్ళు కూడా నిర్మించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చేస్తున్నారని తెలిపారు. దివంగత సిఎం వై.ఎస్.ప్రజల కోసం ఒక అడుగు వేస్తే ఆయన కుమారునిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుతం పేద వారి కోసం పది అడుగులకు పైగా వేసి వారికి మంచి చేసే కార్యక్రమాన్ని ముఖ్యమ ంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు. నూటికి నూరు శాతం 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని వ్యవసాయ కార్పోరేషన్ ఛైర్మన్ నాగిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు ఎస్.ఏ.హనీఫ్, రొంపిచర్ల ఎంపిపి గడ్డం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ని ఆటంకాలు పెట్టినా మహాజనంతో మహానాడు

**-డేగల ప్రభాకర్**



**గుంటూరు ప్రతినిధి, మే 25, ప్రభాతవార్త :** వైసీపీ నాయకులు ఎన్ని ఆటంకాలు పెట్టినా టిడిపి మహానాడు మహాజనంతో జరిపి తీరుతామని టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు.రాజమండ్రిలో మహానాడు అలంకరణ బాధ్యతల్లో ఉన్న ఆయన మహానాడుకు ఆటంకాలు కల్పిస్తున్న అధికార పార్టీ తీరుపై గురువారం ఆగ్రహం వ్యక్తంచేశారు.మహానాడుకు వస్తున్న స్పందన చూసి గజగజ వణుకుతున్న వైసీపీ మహానాడును భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు.టిడిపి ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేక టిడిపి తోరణాలపై వైసీపీ తోరణాకట్టడం,టిడిపి ఫ్లెక్సిలను వైసీపీ ఫ్లెక్సిలతో కప్పేయడం వంటి పిచ్చి చేష్టకు దిగుతోందని ఎద్దేవ చేశారు.వైసీపీ నేతలు చేసే వెకిలి చేష్టలు ప్రజలు చూస్తూనే ఉన్నారని,ప్రభుత్వ తీరును అసహ్యించుకుంటున్నారని ఆయన అన్నారు.వైసీపీ వాళ్ళు ఎన్ని వేషాలు వేసినా అవి హనుమంతుడి ముందు కుప్పిగంతులేనని ఎద్దేవ చేశారు.అటు సూర్యుడు ఇటు పొడిచినా టిడిపి మహానాడు స ృష్టించే మహా ప్రభంజనాన్ని ఆపటం వైసీపీ తరం కాదన్నారు.

## నగరంలో లుపిన్ డయాగ్నోస్టిక్స్ లేబోరేటరీ

**విజయవాడ, ఏప్రియల్ 25, ప్రభాత'వార్త' :**అంతర్జాతీయంగా ఫార్మా అగ్రగామి లుపిన్ లిమిటెడ్ నగరంలో తమ శాటిలైట్ లేబోరేటరీని ప్రారంబించింది. అధిక నాణ్యత కలిగిన పరీక్షా సేవలను మెరుగుపరచడం, దేశవ్యాప్తంగా డయాగ్నోస్టిక్స్ నెట్‌వర్క్‌ను లక్ష్యంగా పెంచడం విస్తరణలో ఒక భాగమని సంస్థ సిఈవో రవీంద్రకుమార్ అన్నారు. వివంత హోటల్లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశం మొత్తంలో 27 లేబరేటరీలు, 410 సేకరణ కేంద్రాలతో సమగ్ర రోగ నిర్ధారణకు పరిష్కారమన్నారు. కార్యక్రమంలో సంస్థ కమ్యూనికేషన్స్ మేనేజర్ ప్రియాంకా చావ్లా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ప్రమోషన్ల జాబితా వివరాలు: డిఇఒ

**గుంటూరు, మే 25, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతుల కోసం ఇంకా కావాల్సిన అదనపు ఉపాధ్యాయుల జాబితాను డిఇఒజిఎన్‌టి.బ్లాగ్‌స్పాట్.ఇన్ లో ఉంచటమైందని జిల్లా విద్యాశాఖాధికారి పి,.శైలజ ఒక ప్రకటనలోతెలిపారు. ఈ జాబితాలో గల ఉపాధ్యాయులు తమ పేర్లను పరిశీలించుకుని, పదోన్నతికోసం నాట్ విల్లింగ్ ఇవ్వదలచిన వారి ఈనెల 26న గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో అందించాలని తెలిపారు.. నాట్ విల్లింగ్ చెప్పని పక్షంలో వారిని స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులుగా పరిగణిస్తూ,, వారి ఖాళీలను జరగబోయే బదిలీల్లో చూపటం జరుగుతుందని డిఇఒ శైలజ తెలిపారు.

## అధ్వాన్నంగా నాగులేరు

**కారంపూడి, మే 25 ప్రభాతవార్తః**

ప్రపంచ చరిత్ర కలిగిన కారంపూడికి ఓ గొప్ప చరిత్ర ఉన్నా ఊరు మాత్రం దిబ్బగా మారింది. క్రీస్తు శకం 11వ శతాబ్ధంలో నాటి మహా కవి శ్రీనాథుడు నాగులేరును సందర్శించి చిన్న చిన్న రాళ్ల చిల్లర దేవుళ్లు.. నాగులేటి నీళ్ల నాపరాళ్ల అన్నారు.




అలాంటి నాగులేరు నేడు అధ్వాన్నంగా మారింది. కార్తీకమాసంలో పట్టణ ప్రజలు తెల్లవారుజామున స్నానాలకు వెళ్లడం, ప్రతియేటా పల్నాటి వీరారాధన ఉత్సవాలకు వచ్చిన ఆచార వంతులు నాగులేటి నీటితో పొంగళ్లు చేసుకొని మొక్కుబడులు తీర్చుకునే వారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న వ్యాపారులు ఆ నీటినే వినియోగించేవారు. నాగులేటి నుంచి ప్రవహించిన నీరు నాగులేరు పరివాహక ప్రాంతాల్లో ప్రవహిస్తూ కృష్ణానదిలో కలిసేది. నాగులేరును దక్షిణ కాశిగా పేరు గాంచింది. అలాంటి నాగులేరు నేడు అధ్వాన్న స్థితికి చేరుకుంది. పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో చెత్తాచెదారం, చేపల వ్యర్థాలను నాగులేరులో పడేయడం వలన దుర్వాసన వస్తోందని పలువురు తెలుపుతున్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్న నాగులేరు బ్రిడ్జిపై నడస్తుంటే చెడు వాసనతో ముక్కులు మూసుకునే పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి చెత్తాచెదారం వేయకుండా చూసి పవిత్రమైన నాగులేరుకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## కారంపూడిలో నకిలీ నోట్ల ముఠా సంచారం..?

**కారంపూడి, మే 25 ప్రభాతవార్తః**

నకిలీ కరెన్సీ నోట్ల ముఠా మండల కేంద్రమైన కారంపూడిలో సంచరిస్తున్నట్లు సమాచారం. గతంలో పల్నాడు ప్రాంతంలో నకిలీ నోట్లు తయారీకి అడ్డాగా ఉంది. అప్పట్లో నకిలీ నోట్ల ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం నకిలీ రూ. 500 నోట్లు కలకలం సృష్టించాయి. కారంపూడిలో రోజు వారి కూలీ పని చేసుకునే ఇరువురు ముఠా వర్కర్లకు ఆ నోట్లు చేరాయి. వారం రోజులపాటు కష్టపడి పనిచేసుకొని వాటిని కూలీలు పంచుకునే వారు. ఇరువురికి రూ. 500 నోట్లు వచ్చాయి. వాటిని తమ వాహనానికి పెట్రోల్ కోసం బంకుకు పంపారు. గమనించిన పెట్రోలు బంకు వ్యాపారి నకిలీ నోటుగా గుర్తించి, ఇలాంటి నోట్లను తీసుకురావద్దని హెచ్చరిస్తూ చించి పడేశారు. మరో వ్యక్తి బ్యాంకులో నగదు జమ చేసేందుకు వెళ్లగా బ్యాంకు సిబ్బంది నకిలీ నోటుగా గుర్తించారు. దీంతో కష్టపడిన సొమ్ము నకిలీ నోట్లుగా మారాయని లబోదిబోమంటున్నారు. నకిలీ నోట్ల ముఠా కారంపూడిలో సంచరించడంతో వ్యాపారులు బయపడుతున్నారు. ప్రతి నోటును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నకిలీ, అసలు నోటుకు తేడా తెలియక గ్రామీణ ప్రాంత ప్రజలు సతమతమవుతున్నారు.



# తెలుగువాడి సత్తా ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్

**బాపటరూరల్.మే25,ప్రభాతవార్త :** తెలుగువాడి సత్తాను ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన గొప్ప వ్యక్తి మాజి ముఖ్యమంత్రి నందమూరి తారాక రామారావు అని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. మండల పరిదిలోని అప్పికట్ల గ్రామంలో గురువారం నందమూరి శతజయంతి ఉత్స వాల్లో బాగంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు, నేడు, రేపటి తరానికి ఎన్టీఆర్ ఆదర్శప్రాయులని, ఆయన ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమపథకాలు ఇప్పటికీ దేశంలోని కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు .దేశ రాజకీయాల్లో తెలుగువారి సత్తా పార్టీ స్థాపించిన 9నెలల కాలంలోనే అధికారాన్ని చేజిక్కించుకున్న వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లోకి రాకముందే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించటం బాధాకరమని, వైద్యవిద్యకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే లక్ష్యంతో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 1986 హెల్త్ యూనివర్శిటీని ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన చోరవతో ఏర్పడిన యూనివర్శిటీ కావటం వలన గౌరవార్ధం ఎన్టీఆర్ పేరు పెట్టటం జరిగిందన్నారు. ఎన్టీఆర్ కు కేంద్రప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని అదే విధంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద లంకలో 101 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నందమూరి శతజయంతి ఉత్స వాలు ప్రపంచ మంతా వాడవాడలా జరుపుకుంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళులు అన్నారు. అప్పికట్ల గ్రామం తెలుగుదేశం పార్టీ పురిటిగడ్డ అని అన్నారు. అనంతరం ఎన్టీఆర్ శతజయంతి ఉత్స వాల్లో బాగంగా ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాతా జయప్రకాష్‌నారాయణ., సలగల రాజశేఖర్‌బాబు, మానం విజేత, జిట్టా ప్రమీలారాణి, రాజేశ్వరి, ముక్కాలమల శివ, ఇనగంటి గాంధీ, గ్రామ సర్పంచ్ రాజేష్, భర్తిపూడి సర్పంచ్ అమరేష్, నాయకులు పట్టాబిరామారావు, ఇనగంటి శ్రీనివాసరావు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.




# పెన్షనర్లు ఇకేవైసి చేయించుకోవాలి

**తెనాలి,మే 25, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం నుండి రైటర్డ్ అయిన పిదప పెన్షన్ తీసుకుంటున్న పెన్షనర్లు వారి కుటుంబ పెన్షన్ పొందుతున్న వారు ఈకేవైసి చేయించుకోవాల్సిందిగా తెనాలి పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాచిరాజు రామకృష్ణమూర్తి తెలిపారు. గురువారం పెన్షన్స్ అసోసియేషన్ హాలులో జరిగిన మీడియా సమావేశంలో రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఈకేవైసి ఉచితంగా సబ్ ట్రెజరీ కార్యాలయంలో చేస్తారని ఫోన్ ద్వారా సిఎఫ్ఎంఎస్ నెంబర్ తదితర ఆధార్ నెంబర్‌తో పాటు ఫోన్ నెంబర్ లింకు అయ్యి ఉండాలన్నారు. ఇకేవైసితో సైబర్ నేరాలకు తావ్వుండని ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు సోమయ్యశాస్త్రి, అజ్గర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.



# మహిళ మార్ట్‌తో డ్వాక్రా మహిళల అభివృద్ధి

**రేపల్లెరూరల్, మే 25, ప్రభాతవార్త :**

ఇచ్చినమాటకు కట్టుబడి మాట తప్పని మడమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. గురువారం స్థానిక ఓపెన్ థియేటర్ ఆవరణలో మహిళా మార్ట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలు పారిశ్రామికంగా, వా్యపారపరంగా అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించారన్నారు. ప్రతి మండలంలో మహిళా మార్ట్ ఏర్పాటు చేయటం వలన తక్కువ ధరకు నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసుకోవటమే కాకుండా మార్ట్ వలన వచ్చిన లాభాలను డ్వా క్రా మహిళలే పంచుకోవటం జరుగుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో నిజాపట్నం, రేపల్లెలో రెండు మార్ట్‌లు ప్రారంభించటం జరిగిందన్నారు. జనవరి మాసంలో నిజాపట్నంలో మార్ట్‌ను ప్రారంభించగా ఇప్పటివరకు రూ.3.50లక్షలు లాభం చేకూర్చటం మహిళల అభివృద్ధికి ఇదొక నిదర్శనమన్నారు. ప్రతి డ్వాక్రా మహిళ రూ.300లు పెట్టుబడితో మహిళలందరి భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన మహిళా మార్ట్ డ్వాక్రా మహిళలు లాభం పొందేందుకు ఇదొక రాజబాటన్నారు. దీనిలో ఎటువంటి అపోహలు వద్దని తెలియచేశారు. ఇటీవల ముఖ్యమంత్రి నిజాపట్నం వచ్చిన సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.100 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందన్నారు. రేపల్లె నుండి లంకెవానిదిబ్బ వరకు పెరుమూడి నుండి గంగడిపాలెం వరకు సిసి రహదారులు నిర్మించేందుకు రూ.25కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. జూన్ నెలలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళలకు ఒక తీపి కబురు చెపనున్నారని ఆయన తెలియచేశారు. రేపల్లె మండలంలోని రాజు కాలువ పంచాయితీలో రూ.5లక్షలతో నిర్మించిన సిసి రహదారిని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆర్ఆర్‌డిఎఫ్ నెందర్లాండ్స్ మరియు ఆసిస్ట్‌వారి సహకారంతో మంచినీటి చెరువును అభివృద్దే ధ్యేయంగా దానిని ప్రారంభించారు. రేపల్లె మండలంలోని ఆరు పంచాయితీలలో పనిచేస్తున్న వాలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో 1 నుండి 7 వార్డులలో పనిచేస్తున్న వాలంటీర్లకు మున్సిపల్ కౌన్సిల్ హాలులో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుడా ఛైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, డ్వాక్రా సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# అధికారుల దాష్టీకాలను సహించం

### - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు,మే 25,ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుల అడుగులకు మడుగులొత్తే అధికారుల దాష్టీకాలను సహించేది లేదని, బాధితులకు అండగా టిడిపి ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హెచ్చరించారు. మండల పరిధిలోని ఆరెమండ గ్రామానికి చెందిన చిలుమూరు కన్నయ్య అధికారుల దాష్టీకానికి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పట్టణంలోని డాక్టర్ రవి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడన్న విషయాన్ని తెలుసుకొని నరేంద్రకుమార్ వైద్యశాలకు వెళ్ళి బాధితుడు కన్నయ్యను పరామర్శించారు. రా ష్ట్రంలో సైకో పాలనలో కిందిస్థాయి అధికారులకు కూడా పైత్యం నెత్తికెక్కిందన్నారు. దళితుల పట్ల అధికార యంత్రాంగం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. 1960లో కన్నయ్య కుటుంబ సభ్యులు కొనుగోలు చేసిన నాలుగు సెంట్ల భూమి విషయంలో అనవసరమైన వివాదాన్ని రాజేసిన అధికారులు అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ కన్నయ్య భూమిని ఆక్రమించే ప్రయత్నం చేయడంతో కన్నయ్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. జగనన్న కాలనీ భూముల సేకరణ పేరుతో అక్రమంగా అధికార పార్టీ నాయకులకు అదనపు సొమ్ము చెల్లించిన అధికారులు తమ తప్పును కప్పిపుచ్చుకొనేందుకు పక్కనే ఉన్న కన్నయ్య భూమిలో సగభాగాన్ని జగనన్న కాలనీ స్థలాలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం దారుణమైన విషయమన్నారు. ప్రజల పన్నులతో జీతాలు తీసుకునే అధికారులు సామాన్య ప్రజలకు జవాబుదారీగా ఉండాలే తప్పా, అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా ఉండకూడదన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. బాధితులకు అండగా టిడిపి ఉంటుందన్నారు. కన్నయ్య ఆత్మహత్యాయత్నానికి కారణమైన కిందిస్థాయి అధికారుల మీద జిల్లా స్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. కన్నయ్యను పరామర్శించినవారిలో బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, బొర్రు రామారావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, మాదల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య, లక్ష్మీనారాయణచౌదరి తదితరులున్నారు.



# సంగం పద్ధతులు బేషుగ్గా ఉన్నాయి

### - కేరళ సహకార సమాఖ్య బృందం

**పొన్నూరు,మే 25,ప్రభాతవార్త:** మేలైన పాల ఉత్పత్తుల తయారీ, అమ్మకాలను ఘనణీయంగా పెంచుకోవడంలో సంగం డెయిరీ అధునాతన పద్ధతులను అవలంభిస్తోందని, ఈ పద్ధతులు ఎంతో బాగున్నాయని కేరళ సహకార పాల ఉత్పత్తుల అమ్మకాల సమాఖ్య(మిల్మా) ప్రతినిధుల బృందం కొనియాడింది. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడ సంగం డెయిరీని గురువారం సమాఖ్య బృందం సందర్శించింది. సంగం డెయిరీ తరహాలోనే తమ మార్కెటింగ్ విధానాలను మెరుగుపరుచుకొని తమ పాల ఉత్పత్తులను త్వరితగతిన వినియోగదారులకు అందించేందుకు అవలంభించాల్సిన పద్ధతులను అధ్యయనం చేయడం కోసం సంగం డెయిరీకి వచ్చినట్లు ప్రతినిధులు చెప్పారు. 17మందితో కూడిన అధికార బృందం తెనాలిలోని సంగం డెయిరీ మార్కెటింగ్ విభాగాన్ని, వడ్లమూడిలోని సంగం డెయిరీ ప్రాంగణంలోని పలు విభాగాలను డెయిరీ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. సంగం డెయిరీ అవలంభిస్తున్న పద్ధతుల పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళతో సమావేశం అయ్యారు. కొత్తకొత్త ఉత్పత్తులను తయారు చేయించడంలో ఛైర్మన్ నరేంద్రకుమార్ పాత్రను కొనియాడారు. ఛైర్మన్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ కేరళ పాల ఉత్పత్తుల అమ్మకాల సమాఖ్య(మిల్మా)కు అవసరమైన శిక్షణ, ప్రోత్సాహాన్ని తాము అందిస్తామని, సహకార రంగంలో డెయిరీలు బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు.



# క్యూఎస్ ఐ-గేజ్ ర్యాంకింగ్స్‌లో విజ్ఞాన్‌కు డైమండ్ రేటింగ్ అక్రిడిటేషన్

**పొన్నూరు,మే 25,ప్రభాతవార్త:** లండన్‌లోని క్యూఎస్ ఇంటెలిజెన్స్ యూనిట్ ప్రతిష్టాత్మకంగా ప్రకటించే క్యూఎస్ ఐ-గేజ్ ర్యాంకింగ్స్ లో గుంటూరు జిల్లాలోని చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి డైమండ్ రేటింగ్ అక్రిడిటేషన్ లభించిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగభూషణ్ మాట్లాడుతూ యూనివర్సిటీకి క్యూఎస్ ఐ-గేజ్ ర్యాంకింగ్స్‌ను ఇవ్వాలంటే ప్రధానంగా తొమ్మిది అంశాలను పరిగణలోకి తీసుకొంటారని చెప్పారు. వాటిలో టీచింగ్ అండ్ లెర్నింగ్, ఫ్యాకల్టీ క్వాలిటీ, ఎంప్లాయబిలిటీ, డైవర్సిటీ అండ్ యాక్సిసిబిలిటీ, ఫెసిలిటీస్, సోషల్ రెస్పాన్సిబిలిటీ, గవర్నెన్స్ అండ్ స్ట్రక్చర్, రీసెర్చ్, అకడమిక్ డెవలప్‌మెంట్ ప్రధానంగా ఉంటాయన్నారు. ఈ తొమ్మిది విభాగాల్లోని అంశాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఆరు విభాగాల్లో ప్లాటినమ్ రేటింగ్, రెండు విభాగాల్లో డైమండ్ రేటింగ్, ఒక విభాగంలో డైమండ్ రేటింగ్ సాధించి 90శాతం స్కోర్‌తో డైమండ్ రేటింగ్ అక్రిడిటేషన్ సాధించిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకి క్యూఎస్ఐ-గేజ్ డైమండ్ రేటింగ్ అక్రిడిటేషన్ రెండుళ్ళపాటు లభించిందని తెలియజేశారు. అకడమిక్ రెపుటేషన్, ఎంప్లాయర్ రెపుటేషన్, విద్యార్థుల నిష్పత్తికి తగ్గట్లుగా అధ్యాపకులు, స్కూపస్ జర్నల్స్‌లో పరిశోధన పేపర్లు ప్రచురించడంతోపాటు అధ్యాపకుల సైటేషన్స్ ఎక్కువగా ఉండడం, ఇంటర్నేషనల్ విద్యార్థులు కూడా సరైన నిష్పత్తిలో ఉండటం, ఎక్కువ మంది విద్యార్థులను వివిధ దేశాలకు చెందిన యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుని స్టూడెంట్ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహించడం వల్ల తమ యూనిర్సిటీకి ఉత్తమ రేటింగ్ అక్రిడిటేషన్ అభించిందని వెల్లడించారు. క్యూఎస్ ఐ-గేజ్ డైమండ్ రేటింగ్ అక్రిడిటేషన్ సాధించడానికి కృషి చేసిన యూనివర్సిటీలోని ఐక్యూఏసి బృందాన్ని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, అధ్యాపకులు, అధిపతులు, డీన్లు పాల్గొన్నారు.



# ఎంసెట్ ఫలితాల్లో పొన్నూరు యువకునికి 116 ర్యాంకు

**పొన్నూరు,మే 25,ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలో గురువారం ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో పొన్నూరు పట్టణానికి చెందిన మొహమ్మద్ సోహెల్ తన్వీర్ 116వ ర్యాంక్ సాధించి పొన్నూరు కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేశాడు. ఎండి సెల్ పాయింట్ అధినేత మొహమ్మద్ ఇబ్రహీం రెండవ కుమారుడు సోహెల్ తన్వీర్ ఉత్తమ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, పురప్రముఖులు సోహెల్ తన్వీర్‌ను అభినందించారు.



# శ్రమతోనే సంపద సృష్టి

**పొన్నూరు,మే 25,ప్రభాతవార్త:** శ్రమతోనే సంపద సృష్టించడం జరిగిందని, శ్రమకు శక్తినిచ్చింది కళ అని చెప్పారు. ఇప్టా వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడారు. ప్రజా నాట్యమండలి ఒక సాంస్కృతిక సంస్థ, దాని అనుబంధ శాఖగా ప్రజానాట్యమండలి ఏర్పాటైందన్నారు. ఇప్టా ఆవిర్భవించి 80సంవత్సరాలైదన్నారు. ఈ సందర్భంగా ఇప్టా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జంపని గోవిందరాజు, చారి, రత్నబాబు, శ్రీను సుబాని, సుదీర్ అచ్చయ్య, వలి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న దూదృష్టికి నిదర్శనం అమలవుతున్న సంక్షేమ పథకాలే

### ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి, మే 25, ప్రభాత వార్త : ప్రజలకు మెరుగైన పాలన అందించాలన్న దృఢ సంకల్పం, దూరదృష్టిగల ముఖ్యమంత్రి జగన్ నిర్ణయాల వల్ల పేద వర్గాలకు మెరుగైన సంక్షేమ ఫలాలు చేరువుతున్నాయని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంగలకుదురు గ్రామంలో గురువారం మొదటిరోజు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ఆయన వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, గ్రామ ఎంపిటిసి ముప్పవరపు సంధ్యారాణి, ఎంపిటిసి 2 పేరం అరుణ, వైసిపి నాయకులు వెంట రాగా గ్రామంలో గత మూడున్నర సంవత్సరాలుగా అమలవుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల స్పందనను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపుదల, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ భరోసా, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, వైఎస్ఆర్ నేతన్న నేస్తం, రైతు భరోసా పథకాలు ఆరోగ్యశ్రీ సేవలు నిరుపేదలకు ఇళ్ళ పట్టాల పంపిణీ వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని రానున్న రోజుల్లో మరింత సంక్షేమం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు వైసిపి నాయకులు, వివిధ విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్వమంతా అభిమానులున్న ఎన్టీఆర్ భావితరాలకు స్ఫూర్తి

**తెనాలి, మే 25, ప్రభాత వార్త :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులుగా, నందమూరి తారక రామారావు నటుడిగా, నాయకుడిగా విశ్వమంతా అభిమానులను ఏర్పర్చుకున్న మహనీయుడని భావితరాలకు స్ఫూర్తిగా నిలిచే ఆ మహనీయుని విగ్రహాల రూపకల్పనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సూర్యశిల్పశాల రూపొందిస్తున్న ఎన్టీఆర్ విగ్రహాలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని గణేష్‌యూత్ కన్వీనర్, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరవల్లి మురళి అన్నారు. సూర్యశిల్పశాల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని త్రీడీ టెక్నాలజీతో రూపొందించిన ఎన్టీఆర్ మినీ విగ్రహాల ప్రదర్శనను గురువారం శిల్పశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిధిగా పాల్గొన్న వీరవల్లి మురళీ సూర్యశిల్పశాల త్రీడీ టెక్నాలతో రూపొందించిన ఎన్టీఆర్ విగ్రహాలు ప్రతి అభిమాని ఇంట్లో ఒక ఆకర్షణగా నిలుస్తాయని అన్నారు. ఒకవైపు మహానాడు, మరో వైపు శతాబ్ది ఉత్సవాలు నిర్వహించే ఈ క్రమంలో అభిమానులు పరస్పరం తమ అభిమానాన్ని చాటుకుంటూ ఎన్టీఆర్ మినీ విగ్రహాలను కానుకగా ఇచ్చుకోవడం ద్వారా ఓ ప్రాధాన్యతను సంతరించుకోనున్నాయన్నారు. సూర్యశిల్పశాల శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు తనయుడు శ్రీహర్ష మాట్లాడుతూ త్రీడీ టెక్నాలజీతో అభిమానుల కోరిక మేరకు మూడు అంగుళాల నుండి రెండున్నర అడుగుల ఎత్తు వరకు ఎన్టీఆర్ విగ్రహాలు రూపొందిస్తున్నామని, విదేశాలకు కూడా వీటిని పంపుతున్నట్లు శ్రీహర్ష తెలిపారు. అమెరికా, ఆస్ట్రేలియా, కెడనా, జర్మనీ వంటి దేశాలకు పంపించేందుకు తమకు ఆర్డర్లు వచ్చాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణాలోని బాన్సువాడ, ఆంధ్రప్రదేశ్‌లోని నర్సరావుపేట ప్రాంతాల నుండి ఎన్టీఆర్ మినీ విగ్రహాలకు ఎక్కువగా ఆర్డర్లు వచ్చినట్లు శ్రీహర్ష తెలిపారు. మినీ ఎన్టీఆర్ విగ్రహాల ప్రదర్శన కార్యక్రమంలో గణేష్‌యూత్ సభ్యులు బొద్దులూరి వేణు, నజీమ్, శిల్పులు కాటూరి వెంటేశ్వరరావు, రవితేజ, పాల్గొన్నారు.




# కూలీలకు పని కల్పించాలి

**పొన్నూరు,మే 25,ప్రభాతవార్త:** జాబ్‌కార్డు పొందిన ప్రతి కూలికి పని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని పాండ్రపాడు-వల్లభరావుపాలెం డ్రెయిన్‌లో జరుగుతున్న ఉపాధిహామీ పనుల్లో గ్రామస్థులతో కలిసి జక్కా పనిచేశారు. చాలా కాలం తర్వాత ఆత్మీయులు, స్నేహితులతో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ భారతీయులకు నాటి కాంగ్రెస్ ఈ బృహత్తర పథకాన్ని తెచ్చిందన్నారు. తద్వారా కోట్లాది కూలీలకు పనికల్పించిందన్నారు. ఉపాధిహామీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బాగా పనిచేసిందన్నారు. కూలీలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రస్తుతం అధికారులు కూలీల రక్షణ గురించి ఆలోచించాలని సూచించారు. కార్యక్రమంలో కాశింశెట్టి శివప్రసాద్, కమ్మెల శ్రీను, అంబటి సాంబయ్య, కంచెర్ల సాంబయ్య, దాది మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి విక్రయిస్తున్న నిందితులు అరెస్టు

**తెనాలి,మే 25, ప్రభాత వార్త :** మండలంలోని నందివెలుగు జంక్షన్ సమీపంలో గల బస్టాండ్ వద్ద గంజాయి సరఫరా కొనుగోలు చేస్తున్న ఇద్దరు నిందితులను తెనాలి రూరల్ సిఐ కె.శ్రీనివాసరెడ్డి తమకు లభించిన సమాచారం మేరకు గురువారం వలవేసి పట్టుకున్నారు. వారి వద్ద నుండి 6కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. చెడు వ్యసనాలకు బానిసలై సులభంగా డబ్బులు సంపాదించాలన్న లక్ష్యంతో గంజాయి విక్రయాన్ని వ్యాపారంగా మార్చుకుని యువతను గంజాయి మత్తుకు బానిసలుగా మారుస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని సిఐ శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. కఠెవరం గ్రామానికి చెందిన ఆళ్ళదామోదర్‌రెడ్డి అలియాస్ వైఎస్, విజయవాడకు చెందిన నవీన్ అలియాస్ పుష్ప నవీన్ వద్ద నుండి దామోదర్‌రెడ్డి గంజాయిని తీసుకుంటున్న సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. బల్కుగా గంజాయిని తీసుకువచ్చి 50గ్రాములు, 100గ్రాముల ప్యాకెట్లుగా తయారు చేసి 250లు, రూ.500లు రేట్లు నిర్ణయించి విక్రయిస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. దుగ్గిరాల మండలం మంచికలపూడి గ్రామానికి చెందిన యేమినేని లక్ష్మీనారాయణ గంజాయి కొనుగోలు కోసం వచ్చి పోలీసులకు పట్టుపట్టాడు. ఆ ఇరువురి వద్ద నుండి గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. విశాఖ ఏజన్సీ నుంచి ఎవరు విక్రయిస్తున్నారనే విషయం స్పష్టంగా లభించలేదన్నారు. గంజాయి విక్రయ దారులను అదుపులోకి తీసుకున్న వారిలో రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ చలమేశ్వరరావు, మణికుమార్, పోలీసు సిబ్బంది, రాము తదితరులు ఉన్నారు.



# ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా మన్నవ ప్రభాకర్

**తెనాలి,మే 25, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ కోసం శ్రమించే నాయకులకు తగు గుర్తింపు తప్పక ఇస్తారని అందుకు నిదర్శనం మన్నవ ప్రభాకర్‌కు అంచలంచలుగా లభిస్తున్న అవకాశాలేనని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన మన్నవ ప్రభాకర్ అభినందన కార్యక్రమం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌ను ఎమ్మెల్యే శివకుమార్ దుశ్శాలువతో, పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కఠారి హరీష్, అక్కిదాసు కిరణ్‌కుమార్, ఎన్‌సిసి శ్రీను, ఇస్మాయిల్ బేగ్, చుండూరు సాయి, రాజశేఖర్‌రెడ్డి, టెక్స్‌బాల తదితరులున్నారు.



# శ్రీ గుండీ పార్వతి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం

**భట్టిప్రోలు,మే 25, ప్రభాత వార్త :** మండల కేంద్రమైన భట్టిప్రోలు స్మశాన వాటికలో వెలసి ఉన్న శ్రీ గుండి పార్వతి అమ్మవారి రెండు రోజుల తిరునాళ్ళు గురువారం భక్తి శ్రద్దలతో ప్రారంభమైంది. ఉదయం అమ్మవారికి అభిషేకం అనంతరం కుంకుమ పూజ నిర్వహించారు. భక్తులు పొంగళ్ళతో అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం గుండి పార్వతి అమ్మవారి సేవ కాపు సంఘం ఆధ్వర్యంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో తరలిరాగా అమ్మవారికి ఘట్టంను గ్రామాల్లో ఊరేగింపు చేశారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు అమ్మవారి ఘట్టంకు హారుతులిచ్చి నీరు వారపోసి టెంకాయలు సమర్పించారు. ఊరేగింపు అత్యంత వైభవంగా కనక తప్పట్లు, డీజే సౌండ్స్, కర్రసాము, కాపు సంఘం యువకులు నిర్వహించారు. ఊరేగింపు గుడి నుండి సంకటి వారి వీధి మెయిన్ రోడ్డు, రథం, సెంటర్, బట్టు వారి బజారులో సాగగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే



**కారంపూడి, మే 25 ప్రభాతవార్త:** ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మండల కేంద్రమైన కారంపూడిలో గురువారం ప్రారంభించారు. పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే పీఆర్కేకు ఘన స్వాగతం పలికారు. స్వర్గీయ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పల్నాటి ప్రజల ఆరాధ్యదైవం వీర్ల అంకాళమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గడగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీలకు అతీతంగా నవరత్నాలు అందిరికీ అందించాలన్నదే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షక్ షఫి, కోఆప్షన్ సభ్యుడు అంతరగడ్డ యేసోబు, మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, పట్టణ కన్వీనర్ బొమ్మిన అల్లయ్య, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, వేముల పద్మ లింగయ్య, చీతిరాల వెంకటకోటేశ్వరరావు, మిత్తింటి సాంబశివరావు, గుండా శ్రీనివాసరావు, మండల సచివాలయాల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, చల్లా వీర్ల వరప్రసాద్, పంగులూరి రామకృష్ణయ్య, ఒగూరి రామయ్య, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, డీటీ కీర్తి సుధాస్రవంతి, సీఐ దార్ల జయకుమార్, ఎస్ఐ రామాంజినేయులు, పంచాయతీ కార్యదర్శి కసిన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల షాపుల తనిఖీ



**మాచర్ల, మే 25 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని విత్తనాల షాపులను గురువారం ఏడీఏ జగదీశ్వరరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల సబ్ డివిజన్ పరిధిలో పత్తి, మిర్చి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. డీలర్లు ఎవరైనా ఇబ్బంది పెడుతుంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని ఏడీఏ జగదీశ్వరరెడ్డి చెప్పారు.

## నాగార్జునకొండను సందర్శించిన తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి



**విజయపురిసౌత్, మే 25 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునకొండను తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి ఎం.జి. ప్రియదర్శిని గురువారం కుటుంబసమేతంగా సందర్శించారు. ఆమె మ్యూజియంలోని బుద్ధుని శిలా ఫలకాలు, రాతి పనిముట్లు, మాన్యుమెంట్స్, సింహళవిహార్, మహాస్థూపం, అశ్వమేధ యాగశాలను తిలకించారు. టూరిజం గైడ్ సత్యనారాయణ వారికి నాగార్జునకొండ ప్రాముఖ్యత గురించి వివరించారు.

## మహానాడును విజయవంతం చేయాలి

### : డాక్టర్ అరవింద్‌బాబు



**రొంపిచర్ల, మే 25 ప్రభాతవార్త :** మహానాడును విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. మండలంలోని కర్లకుంట గ్రామంలో గురువారం ఆయన పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడులో 25 వేల మంది పార్టీ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. 28న జరిగే బహిరంగ సభకు లక్షలాదిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలన్నారు. నియోజకవర్గం నుండి అంచనాలకు మించి కార్యకర్తలు రావాలని కోరారు. వైకాపా పాలనలో ఏ వర్గానికి మేలు జరగలేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని కోరారు. నాలుగేళ్లలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించే బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఐకమత్యంతో ముందుకు సాగాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**నరసరావుపేట, మే 25 ప్రభాతవార్త :** పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలో గురువారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్ట్ ఛైర్మన్ పూనూరి కృష్ణకుమారి వివరాలను తెలియజేశారు. పట్టణ కేటరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు తన జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేశారు. అదే విధంగా ఒక ఫ్యాన్ బహూకరించారు. మిఠాయిలను పంచిపెట్టారు. దీంతో పాటు వారికి అవసరమైన టూత్ పేస్ట్‌లు, బ్రష్‌లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వృద్ధుల తరపున ఛైర్మన్ పూనూరి కృష్ణకుమారి కార్యక్రమం నిర్వహించిన శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, సుబ్బారావు, వాసు, మోహన్‌రావు, ఆదినారాయణ, సౌజన్య, షకీరా తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధునికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**రొంపిచర్ల, మే 25 ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధునికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం చేశారు. మండలంలోని మునమాక గ్రామంలో గురువారం ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ షేక్.మీరావలి ఇంట్లో జరిగిన శుభకార్యానికి ఆయన కుటుంబసమేతంగా హాజరయ్యారు. వేడుకలలో పాల్గొన్న అనంతరం గ్రామంలోని పలువురు నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. అనారోగ్యంతో బాధ పడుతున్న షేక్.పెద్ద మస్తాన్‌వలి ని ఈ సందర్భంగా ఆయన పరామర్శించారు. ఆప్యాయతతో ఆయన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మస్తాన్‌వలి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## విత్తనాల షాపుల్లో తనిఖీలు



**క్రోసూరు, మే 25 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన క్రోసూరులోని విత్తనాల షాపుల్లో గురువారం వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ విత్తనాల షాపుల్లో ఉన్న విత్తనాలకు ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లను సంబంధిత కంపెనీల నుండి పొంది ఉండాలన్నారు. విత్తన రకాలు, నిల్వలు, ధరలు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాల వివరాలు, కంపెనీ పేరు, ధర, గడువు తేదీ బిల్లుతో పాటు తెలియజేయాలన్నారు. విత్తన డీలర్లు రైతులు అడిగిన విత్తనాలను మాత్రమే అమ్మకాలు జరపాలన్నారు. రైతులు పంటకాలం పూర్తయ్యే వరకు బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ సూచించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

### చేజర్ల మంచినీటి సమస్య పరిష్కారానికి

# రూ.3.47 కోట్ల నిధులు



**నకరికల్లు, మే 25 ప్రభాతవార్త :** చేజర్ల మంచినీటి సమస్యకు రూ.3.47 కోట్ల నిధులతో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు తెలిపారు. గురువారం మంత్రి అంబటి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఛైర్మన్ బి.సాంబశివారెడ్డి, పల్నాడు జిల్లా వైద్య విభాగం కన్వీనర్ డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి, మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు వెంట ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో రూ.3.47 కోట్ల నిధులను వ్యయం చేసి సాగర్ నీటిని బేతంరాజు చెరువుకు ఎత్తిపోతల పథకం ద్వారా తరలిస్తున్నామన్నారు. ప్రధాన కాలువపై 92.20 కె.ఎం.పాయింట్ వద్ద చేజర్ల ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపట్టడానికి ప్రతిపాదించామన్నారు. దీని ద్వారా రోజుకి 16 గంటల చొప్పున వంద రోజుల పాటు మంచినీటిని లిఫ్ట్ ద్వారా చెరువుకు పంపింగ్ చేసి అక్కడి నుండి గ్రామానికి మంచినీటిని అందిస్తామన్నారు. ఈ ప్రాజెక్ట్ ఏడాది కాలంలో పూర్తవుతుందన్నారు. దీని వలన ఏడాది పొడవున గ్రామానికి మంచినీటితో పాటు 197 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని మంత్రి అంబటి రాంబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మేడం ప్రవీణ్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, భాస్కరరెడ్డి, ఎంపిటిసి వెంకటరెడ్డి, మండల పరిషత్, ఇరిగేషన్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి చేసే సేవకులు వాలంటీర్లు

### : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



**పెదకూరపాడు, మే 25 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పేదలకు మంచి చేసే సేవకులు వాలంటీర్లు అని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సేవా పురస్కారాలు అందజేశారు. పెదకూరపాడు మండలంలోని పొరపాడుకు చెందిన వెలతోటి చినబాబు అనే వాలంటీర్‌కు సేవా వజ్ర కింద రూ.30 వేలు నగదు అందించారు. మరో ఐదుగురికి సేవా రత్న కింద రూ.20 వేలు అందజేశారు. మరో 194 మందికి సేవా మిత్ర పురస్కారం ద్వారా ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.20.70 లక్షలు అందజేశారు. వేతనం కోసం కాకుండా ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చిన వాలంటీర్లను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా జగనన్న ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు మంచి చేయాలని సూచించారు. సుమారు 25 రకాల పథకాలకు కేవలం వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలిచారన్నారు. కులం, మతం, పార్టీ తేడా లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందడం వెనుక వాలంటీర్ల కృషి ఎంతో ఉందన్నారు. అందరూ బాగుండాలనే మంచి సంకల్పంతో పని చేస్తున్న సిఎం జగన్ ఆలోచనను ఆచరణలో పెడుతోంది వాలంటీర్లేనన్నారు. గతంలో ఏదైనా పథకం అందాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సిన దుస్థితి ఉండేదన్నారు. కానీ సిఎం జగన్ అమల్లోకి తెచ్చిన వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నాయకులు, ప్రజా ప్రతినిధుల కంటే ముఖ్యమంత్రి జగన్ వాలంటీర్లనే నమ్ముతున్నారన్నారు. చంద్రబాబు తన హయాంలో ఇచ్చిన హామీలను కనీసం అమలు చేయలేదని విమర్శించారు. కానీ ముఖ్యమంత్రి జగన్ మాత్రం ఇవ్వని హామీలను కూడా నెరవేర్చారన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఇంటికి చేర్చాల్సిన బాధ్యత వాలంటీర్లదేనన్నారు. అప్పుడే వారు సేవకుల నుంచి నాయకులుగా మారతారన్నారు.

## జనసేన పార్టీ జెండా దిమ్మె ధ్వంసంపై నిరసన

**సత్తెనపల్లి, మే 25 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలో అన్ని అనుమతులతో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండా దిమ్మెను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీనిపై నియోజకవర్గ పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు మాట్లాడారు. ఒక జనసేన పార్టీ దిమ్మె ధ్వంసం చేస్తే వంద జనసేన పార్టీ జెండా దిమ్మెలను నిర్మిస్తామన్నారు. ప్రజా క్షేత్రంలో ఎవరి బలం ఎంత ఉందో తేల్చుకోవాలన్నారు. ఇటువంటి చర్యలకు మరోమారు పాల్పడితే సహించేదిలేదని, సరైన బుద్ధి చెప్తామని బొర్రా వెంకట అప్పారావు హెచ్చరించారు.

**దిమ్మె ధ్వంసంపై చర్యలు తీసుకోవాలి...**

జనసేన పార్టీ జెండా దిమ్మెను ధ్వంసం చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని, దిమ్మెను ధ్వంసం చేయడం దుర్మార్గమని ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు తెలియజేశారు.

## మజ్జిగ పంపిణీ



**సత్తెనపల్లి, మే 25 ప్రభాతవార్త :** పట్టణంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని చల్లా రత్తయ్య పేర్కొన్నారు. దాతల సహకారంతో జరుగుతున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. దాతలు డాక్టర్ శ్రీధర్‌ను వారు అభినందించారు. ఎండ అధికంగా ఉన్న ప్రస్తుత రోజుల్లో మజ్జిగ చలివేంద్రాన్ని నెల రోజుల పాటు నిర్వహించడం సంతోషమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, దేవరపల్లి రాఘవ, చిలకల శ్రీనివాసరావు, రమేష్, సత్యనారాయణ, దేవరపల్లి కాశీ తదితరులు పాలొన్నారు.

## స్థిరాస్తుల క్రమబద్ధీకరణకు రీసర్వే దోహదపడుతుంది



**పెదకూరపాడు, మే 25 ప్రభాతవార్త :**

స్థిరాస్తుల క్రమబద్ధీకరణకు రీ సర్వే దోహదపడుతుందని వైకాపా రాష్ట్ర కార్యదర్శి ఎత్తిపోతల పథకం ఛైర్మన్ గుత్తికొండ అంజిరెడ్డి అన్నారు. గురువారం 75 తాళ్ళూరు రెవిన్యూ పరిధిలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. పూర్వీకుల నుండి వారసత్వంగా అనువంశికంగా సంక్రమించిన భూములకు వివాదాలు లేని పూర్తి హక్కులను రీసర్వే ద్వారా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ జి.కోమలి, వాసు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చాలని ఆజాద్‌కాలనీ వాసుల ధర్నా



**వినుకొండ, మే25, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని ఆజాద్‌కాలనీ వాసులకు మంచినీరు అందించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఆ కాలనీ వాసులు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఖాళీ బిందెలతో శివయ్య స్థూపం సెంటర్ నుంచి ప్రదర్శనగా మున్సిపల్ కార్యాలయం వరకు చేరుకొని ధర్నా చేశారు. సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ. మారుతీ వర ప్రసాద్ మాట్లాడుతూ కాలనీ వాసులు మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని సమస్యను పరిష్కరించాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

## ఘనంగా సీతారామాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**నూజెండ్ల, మే25, ప్రభాతవార్త:** మండలంలోని మృత్యుంజయపురం గ్రామ పంచాయితీ పరిధిలోని చెన్నారెడ్డి కాలనీ గ్రామంలో సీతారామస్వామి, ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. ఎమ్మెల్యేతోపాటు వినుకొండ యార్డు ఛైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లుయాదవ్ తదితర నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ ధరకు మించి విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు



**వినుకొండ, మే25, ప్రభాతవార్త:** ఎమ్మార్పీ ధరకు మించి విత్తనాలు అమ్మినట్లుయితే షాపు లైసెన్స్ రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏడిఏ రవిబాబు తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఎంఏవోలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిరప ప్రీమియం రకాలు డినోవ సీడ్స్ వారి క్లాసిక్, సింజెంట వారి 2043 సేమినిస్ వారి 2222 భైరవి కంపెనీవారి సీడ్స్, జీనిక్స్ వారి 2626 ఇతర ప్రీమియం రకాలను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మినట్లయితే తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి గురువారం స్టాక్ రిపోర్టును మండల వ్యవసాయ కార్యాలయంలో సబ్మిట్ చేయాలన్నారు. విత్తనాలు విక్రయించినప్పుడు బిల్స్ ఇవ్వాలని చెప్పారు. బొల్లాపల్లి మండలంకు స ంబంధించి సాయి సీడ్ స్ లో జరిపిన తనిఖీల్లో సరైన వివరాలు చూపని స్టాక్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే ఎంఈవోలు అంజిరెడ్డి, ఆర్. రామరావు, ఏ. అంకారావులకు తెలియజేయాలన్నారు.

## అంకమ్మతల్లి ఆలయంలో మక్కెన దంపతులు ప్రత్యేక పూజలు



**వినుకొండ, మే25, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని కోటప్పనగర్ వద్ద గల శ్రీ అ ంకమ్మతల్లి ఆలయం 11వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినుకొండ మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు వినుకొండ ప్రాంతం ప్రజలపై మెండుగా ఉండాలని కోరుకున్నారు.

## 60 మంది విద్యార్థులకు స్టడీ మెటిరియల్స్ పంపిణీ



**దాచేపల్లి, మే 25, ప్రభాతవార్త:** పట్టణంలోని లైబ్రరీ నందు గత కొన్ని రోజులుగా యూటిఎఫ్ టీచర్ యూనియన్ మండల కమిటి విద్యార్థులకు ఉచితంగా ఏపి మోడల్ స్కూల్ ఎంట్రన్స్ కోచింగ్ నిర్వహించడం జరుగుతుంది. వారధి ఫౌండేషన్ సభ్యులు చిత్తూరు రాఘవేంద్ర 60మంది విద్యార్థులకు స్టడీ మెటిరియల ఖర్చు భరించి విద్యార్థులకు వారధి ఫౌండేషన్ అధ్యక్షులు తగరం ఆనంద కుమార పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యాక్రమంలో టీచర్ మస్తాన్వలి, దాచేపల్లి మెయిన్ స్కూల్ టీచర్ అనురాధ, యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు, నడికూడి 14వ వార్డు కౌన్సిలర్ షరీఫ్ వారధి పౌండేషన్ సభ్యులు డివైఎఫ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయరాజు, లైబ్రరియన్ శివపార్వతి, యూవజన సంఘ సభ్యులు జంగాల శ్రీను, మునగా రాము, రైతు సంఘం నాయకులు జక్కుల వీరాస్వామి, కోలా నవజ్యోతి తదితరులు పాల్గోన్నారు.

## లే అవుట్‌లను తనిఖీ చేసిన కమిషనర్



**సత్తెనపల్లి, మే 25 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ పేదలందరికీ ఇళ్ళు లే అవుట్‌లను గురువారం తనిఖీ చేశారు. ఇళ్ళ నిర్మాణ పురోగతిని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో భాగంగా గండ్లూరు-1, గండ్లూరు-2, భీమవరం, ధూళిపాళ్ల లే అవుట్‌లను పరిశీలించారు. కాంట్రాక్టర్లకు, ఇంజనీర్లకు ఆయన పలు సూచనలు చేశారు. త్వరితగతిన ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. లబ్దిదారులకు సిబ్బంది సహకారం అందించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది, లబ్దిదారులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



**సత్తెనపల్లి, మే 25 ప్రభాతవార్త :** ముప్పాళ్ళ మండలంలోని మాదల గ్రామంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్త పాతూరి శ్రీరామ్‌మూర్తి మృతిచెందారు. సమాచారం తెలుసుకొని గురువారం పార్టీ నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్ళి రూ.10 వేలను ఆర్థిక సహాయంగా అందించారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రావిపాటి మధుబాబు, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు రావిపాటి నాన్నయ్య, తెల్లజర్ల వెంకటేశ్వర్లు, రావిపాటి బూసయ్య, దమ్మాలపాటి రఫీ, బొప్పూడి ఖాజా తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మల్లిబాబు...**



మండలంలోని కుందులవారిపాలెం గ్రామంలో కళ్యాణ వేంకటేశ్వరస్వామిని టిడిపి నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు (మల్లిబాబు) దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకులు ఆయనకు స్వామి వారి దీవెనలతో పాటు తీర్థ ప్రసాదాలను అందించారు. ఆయన వెంట టిడిపి నాయకులు రావిపాటి నాన్నయ్య, రావిపాటి మధుబాబు, భాను మాస్టారు, డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, బండ్లమూడి శ్రీనివాసరావు, పచ్చ సుధీర్, కందుల కోటేశ్వరరావు, ఉల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చెమట ఎక్కువగా పడుతోందా?



కాలమేదైనా.. ఏ సీజన్‌లో ఉండే సమస్యలు ఆ సీజన్‌లో ఎదురవుతూనే ఉంటాయి. ఇక ఎండాకాలంలో తలెత్తే సమస్య గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు భానుడి భగభగలు, మరోవైపు వడగాలులు. వీటి ప్రభావంతో అడుగు బయట పెట్టాలంటేనే భయమేస్తుంది. దీనికి తోడు చెమట చికాకు. అయితే కొందరిలో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఫ్యాన్లు, కూలర్ల గాలికి కూర్చున్నా కొంతమందికి చెమట చికాకు వదలదు. అయితే ఎలాగూ ఎండాకాలమే కదా.. చెమట అలాగే పడుతుందిలే అనుకుంటే పొరపాటే.. ఎందుకంటే అది క్రమంగా మనల్ని డీహైడ్రేషన్‌కి గురిచేసే అవకాశమూ లేకపోలేదు. కాబట్టి ఇలా ఎక్కువ చెమట పట్టడాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఆ సమస్యను వెంటనే తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. ఈ క్రమంలో చెమట ఎక్కువగా పట్టడానికి గల కారణాలు, సహజసిద్ధమైన పరిష్కార మార్గాలు తదితర విషయాల గురించి తెలుసుకుందాం...



చెమట ఎక్కువగా పట్టడానికి పలు కారణాలున్నాయంటున్నారు నిపుణులు. హార్మోన్ల స్థాయిల్లో మార్పులు, అధిక బరువు, మధుమేహం, ఆందోళన, కోపం, శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలు, మెనోపాజ్.. ఇలా వివిధ కారణాల వల్ల చెమట ఎక్కువగా పట్టే అవకాశం ఉంటుంది. అయితే చెమట వల్ల శరీరంలోని మలినాలు, వ్యర్థ పదార్థాలు బయటికి వెళ్లిపోవడం మాట వాస్తవమే అయినప్పటికీ ఇది మరీ అధికంగా ఉంటే మాత్రం ఈ సహజసిద్ధమైన చిట్కాలు పాటించాలని సూచిస్తున్నారు నిపుణులు.

**ఈ మిశ్రమంలో ...** కొంతమంది చంకల్లో ఎక్కువగా చెమట పడుతుంటుంది. అలాంటి వారు ఈ చిన్న చిట్కా ప్రయత్నించడం మంచిది. కొద్దిగా కార్న్‌స్టార్చ్‌లో కొంచెం బేకింగ్ సోడా సరిపడినంత ఎసెన్షియల్ ఆయిల్ కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని చంకల్లో అప్లై చేసి ఒక అరగంట పాటు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ఇలా తరచూ చేస్తుంటే కొద్ది రోజుల్లో అధిక చెమట సమస్య నుంచి విముక్తి పొందచ్చు.

**జ్యూసులు తాగుతున్నారా..?**

ఎండాకాలంలో తియ్యతియ్యగా తయారుచేసే ఏ పండ్ల రసమైనా లొట్టలేసుకుంటూ మరీ తాగేస్తుంటాం. కానీ ఏదైనా ఔషధ గుణాలున్న పానీయాలు తాగమంటే మాత్రం మొహం తిప్పేసుకుంటాం. అయితే అధిక చెమట సమస్యతో బాధపడేవారికి ఇలాంటి ఔషధ గుణాలున్న జ్యూసులు బాగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా గోధుమగడ్డతో తయారుచేసే రసం. టొమాటో రసం వంటి వాటిలో సి.బి6, బి12 విటమిన్లు , ఫోలికామ్లం ఇతర ఖనిజాలు ఎక్కువ మొత్తంలో లభిస్తాయి. ఇవన్నీ శరీరం నుంచి ఎక్కువ మొత్తంలో విడుదలయ్యే చెమటను తగ్గిస్తాయి తద్వారా శరీరం డిహైడ్రేషన్‌కు గురికాకుండా జాగ్రతపడచ్చు.

**నీటి మోతాదు తగ్గకుండా....**

వేసవిలో చెమట అధికంగా వస్తుంది. నీళ్లు తక్కువగా తాగాలి అనుకునే వారూ లేకపోలేదు. కానీ అది కరక్ట్ కాదు. ఓవైపు చెమట పడుతున్నా..మరోవైపు శరీర బరువుకు తగినన్ని నీళ్లు తాగడం తప్పనిసరి. దీంతో పాటు పాలకూర, క్యాలీఫ్లవర్, పుచ్చకాయ, ద్రాక్ష.. వంటి కూరగాయలు, పండ్లు తీసుకోవడం తప్పనిసరి. ఇవన్నీ శరీరం నుంచి విడుదలయ్యే చెమటను తగ్గంచడంతోపాటు జీవక్రియల్ని వేగవంతం చేస్తాయి.

**వేడి తగ్గడానికి ఇలా...** పచ్చిమిర్చి, మసాలాలు.. వంటి కొన్ని ఘాటైన పదార్థాలు కూడా శరీరంలో అధిక వేడి పుట్టించి ఎక్కువ చెమట విడుదల య్యేలా చేస్తాయి. కాబట్టి ఈ కాలంలో వాటిని తీసుకోవడం వీలైనంతగా తగ్గించడం మంచిది. కెఫీన్ నాడీ వ్యవస్థను ప్రేరేపించి శరీరంలో అడ్రినలిన్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. తద్వారా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. కాబట్టి కాఫీని సాధ్యమైనంత తక్కువగా త్రాగడం ఉత్త మం. ఒత్తిడి, ఆందోళనలు వంటివి తగ్గించుకోవడం ముఖ్యం. అలాగే ఈ కాలంలో శరీరానికి గాలి తగిలేలా వదులుగా ఉండే దుస్తులు, అది కూడా కాటన్ దుస్తుల్ని ధరిస్తే సౌకర్యవంతంగా ఉంటుంది. ❑

# సిరిధాన్యాలతో చిరుతిళ్లు

**ఎంత ప్రయత్నించినా పిల్లలతో పోషకాహారాన్ని తినిపించడం తల్లులకు సవాలే! మార్కెట్‌లో దొరికే చిరుతిళ్లలా అవి వాళ్లని మెప్పించలేవు మరి. ఎంతోమంది తల్లులకు సమస్యగా మారిన దీనికి పరిష్కారం చూపాలనుకున్నారీ అమ్మలు. 'రిగ్దమ్ ఫుడ్స్' పేరుతో సిరిధాన్యాలతో చిరుతిళ్లు తయారుచేస్తూ లాభాల బాట పట్టడమే కాదు. ప్రభుత్వాల గుర్తింపూ పొందారు దిబ్యజ్యోతి, మాధవి. ఆ విజయగాథను తెలుసుకుందాం..**



దిబ్యజ్యోతిది అసోం.. భర్త ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. పిల్లల కోసం టీచర్ వృత్తిని వదులుకుని సొంతంగా ఏదైనా ప్రయత్నిద్దామని 'అంత్రప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం'లో చేరారు. అక్కడే న్యూట్రిషనిస్ట్ మాధవి పోమర్ పరిచయమయ్యారు. ఈమెది తిరుపతి. హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఈవిడా పిల్లల కోసమని కెరియర్‌ని పక్కన పెట్టారు. వీళ్లిద్దరూ ఎప్పుడు కలిసినా చిన్నారుల్లో అనారోగ్య ఆహారపుటలవాట్ల గురించే చర్చ! తమలాగే ఎంతోమంది అమ్మలదీ ఇదే సమస్యని గుర్తించాక సిరిధాన్యాలతో చిరుతిళ్లు చేస్తే' అన్న ఆలోచన వచ్చింది. అలా 'రిగ్దమ్ ఫుడ్స్' ప్రారంభమైంది.

**రెడీ టు ఈట్ ఉత్పత్తులతో...** 'సంస్థ 2014లోనే ప్రారంభించినా రెండేళ్లు పరిశోధనకే కేటాయించాం. ఐఐఎమ్ఆర్, ఇక్రిశాట్ సంస్థలతో సంప్రదింపులు జరిపాం. స్పష్టత వచ్చాక మొదట రెడీమేడ్ ఉత్పత్తులు తయారుచేసి వారాంతాల్లో స్టాల్స్ పెట్టి అమ్మేవాళ్లం. అప్పుడే వండటం తెలీక జొన్న, రాగి వంటివాటిని ఎక్కువమంది ఇష్టపడకపోవడం గమనించాం. దీంతో 'రెడీ టు ఈట్' ఉత్పత్తులపై దృష్టి పెట్టాం. రాగి చాకోబార్‌లు, బిస్కెట్లు, చాకో బాల్స్, బ్రేక్‌ఫాస్ట్ బార్స్, న్యూట్రీబాం వంటివి తయారు చేయించి, ఆన్‌లైన్‌లో అమ్మకాలు ప్రారంభించాం' అంటారు మాధవి. సరకు తీసుకొని డబ్బులు త్వరగా ఇచ్చేవారు కాదు. పూర్తిగా ఎగ్గొట్టినవాళ్లూ ఉన్నారు. ఓసారి సరకు అహ్మదాబాద్ పంపిస్తే అమ్ముడుపోవటం లేదని డబ్బు, సరకు రెండూ ఇవ్వలేదు. రూ.2లక్షల దాకా పోయింది. ఇంకా సంస్థల్లో, ప్రాజెక్టుల్లో ఆడాళ్లమని అవకాశాలిచ్చేవారు కాదు. తెల్లవారు జామున 2గం.కి ఇంటికెళ్లి.. తిరిగి 6గం.లకు నిద్రలేచి పిల్లలకు వండిపెట్టిన సందర్భాలెన్నో. ఎన్ని ఎదురైనా నిరుత్సాహపడలేదు. ఓపికగా ప్రయత్నించాం. కాబట్టే రూ.10 లక్షలు పెట్టుబడితో ప్రారంభిస్తే 2019 నాటికే రూ.40 లక్షల టర్నోవర్‌కు చేర్చగలిగాం. కరోనా సమయంలో వ్యాపారం తగ్గినా ఇప్పుడు మళ్లీ పుంజుకుంటున్నా'మని చెబుతారు మాధవి.

**జీ-20 సదస్సుకు...** వారి శ్రమకు గుర్తింపుగా అసోం ప్రభుత్వం నుంచి పిలుపొచ్చింది. 2023ని 'అంతర్జాతీయ సిరిధాన్యాల సంవత్సరం'గా గుర్తించిన సందర్భంగా జీ-20 ప్రతినిధులకు మిల్లెట్ బుట్టలను అందించాలనుకుంది. వీరి గురించి తెలిసి 1000 బుట్టలు ఆర్డరిచ్చి. జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు బహూకరించింది. దిబ్య, మాధవి.. సిరిధాన్యాలకు ప్రచారం కల్పించడానికి దిస్పూర్‌లో అసోం సెక్రటేరియట్ 'మిల్లెట్ కెఫే' ప్రారంభించారు. కిచిడీ, పాస్తా, మిల్లెట్ లడ్డు, నూడిల్స్ వంటివి తయారు చేస్తున్నారు. గుహహటిలోనూ మరో శాఖ ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం తరుఫున ఇక్రిశాట్ ఆదిలాబాద్‌లో 'మాల్ న్యూట్రిషన్ ప్రోగ్రాం' చేపట్టింది. అక్కడి గిరిజన పిల్లలు, మహిళల్లో రక్తహీనతను పోగొట్టడానికి సిరిధాన్యాలతో చేసిన ఉత్పత్తులు అందిస్తున్నారు. రిగ్దమ్ కూడా వాటిని అందించే వాటిల్లో ఒకటి. సంస్థలో ఉద్యోగులు పదిమందిలోపే. నెలకు 300 కేజీల సరకు అందించాలి. ఒక్కోసారి రాత్రి 3గం. అయ్యేది. కానీ అవి తిన్నాక పిల్లల్లో చాలా మార్పు వచ్చిందన్న ప్రశంసలొచ్చినపుడు కష్టమంతా మర్చిపోయా'మంటారీ ద్వయం. మహిళల వ్యాపారాన్ని చాలామంది సీరియస్‌గా తీసుకోరు. అయినా ధైర్యం, ఓపికతో కొనసాగిచ గలిగితేనే విజయం దక్కుతుందంటారు. రిగ్దమ్ 2016లో ఎలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ అంత్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా) నుంచి బెస్ట్ మిల్లెట్ ఫుడ్ స్టార్టప్ పురస్కారాన్నీ అందుకుంది. ❑



# భోజనానికి ముందు.. తర్వాత !

హోటల్‌కెళ్తే భోజనం తర్వాత.. తప్పనిసరిగా కాసిని సోంపు పలుకులు రుచి చూస్తాం లేకపోతే ఏదో వెలితిగా అనిపిస్తుంది. నోటికి తాజా పరిమళం ఇవ్వడంతోపాటు మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనీ ఈ సోంపు అందిస్తుంది.

- సాధారణంగా భోజనం తర్వాత అరుగుదల కోసమని సోంపు తింటాం కదా.. ఈ సారి టిఫిన్‌కీ, భోజనానికి మధ్య కాసిని గింజలు నమిలి చూడండి. ఇలా చేయడం వల్ల మనం సాధారణంగా తినేదానికన్నా తక్కువ తింటామట. దాదాపుగా పదిశాతం తక్కువ కెలోరీలు అందుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.
- దీనిలో పీచు చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే సోంపు తిన్న తర్వాత మళ్లీ ఇంకా ఏదో తినాలన్న కోరిక ఉండదు. కడుపు నిండిపోయినట్టుగా ఉంటుంది. బరువు తగ్గాలనుకొనేవారు సోంపుని అలవాటు చేసుకుంటే మంచిది.
- సోంపుతో చేసిన టీని ఎప్పుడైనా తాగారా? వారంలో ఒకసారైనా తాగండి. మూత్ర సమస్యలుంటే తొలగిపోతాయి. శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లకి ఒత్తిడిని అదుపులో ఉంచే శక్తి ఉంది.
- మంచి నిద్ర పట్టించి, అలసట లేకుండా చేస్తాయి సోంపు గింజలు.



దాంతో తెల్లారి చురుగ్గా ఉంటూ వ్యాయామం చేయాలన్న కోరిక మనలో కలుగుతుందట రక్తాన్ని శుద్ధిచేస్తుంది సోంపు. ❑

# నిరంతరం నాజూగ్గా..

**అమ్మాయిలంతా** సన్నజాజి తీగలాగా ఉండేందుకే ఓటేస్తున్నారు. నోరు కట్టుకొని మరీ బరువు తగ్గేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. తర్వాత అదే బరువును కొనసాగించడంలో మాత్రం కేవలం 20శాతం మందే విజయవంతమవుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. అలాకాకుండా ఉండేందుకు కొన్ని చిట్కాలు చెబుతున్నారు నిపుణులు.



**తక్కువగా..** తినే ప్రతిసారీ మీ శరీరాన్ని దృష్టిలో ఉంచుకోండి. భోజనం ప్లేటుని చిన్నగా ఉండేలా చూసుకోవాలి. చిన్న దాంట్లో అయితే తక్కువగా పెట్టుకున్నా.. ఎక్కువ మొత్తంలో కనిపిస్తాయి. టివి, ఫోన్‌లు కట్టేసి, ఆహారంపై ధ్యాస పెట్టాలి.

**నియమం..** చాలా కాలం డైటింగ్ చేసి ఇష్టమైన పదార్థాలన్నింటినీ దూరం పెట్టి ఉంటారు. ఒక సారీ మీ లక్ష్యాన్ని చేరగానే.. ఇక దానిపై దృష్టి తగ్గిపోతుంది. ఒక్కసారే ప్రీతికరమైనవన్నీ తింటే మళ్లీ బరువు పెరుగుతారు. వారానికి ఒకసారే అలా తినాలనే నియమం పెట్టుకోవాలి. దాన్ని తు.చ తప్పక అనుసరించాలి.

**ఏడుకు ముందే..** రాత్రిళ్లు పనిలో పడో, ఇంట్లో వాళ్లందరికీ వడ్డిస్తూనో.. మనందరికీ ఆలస్యంగా భోజనం చేయటం అలవాటు. అది బరువు పెరిగేందుకు ప్రధాన కారణమని మీకు తెలుసా.. తిన్న ఆహారం జీర్ణమవ్వడానికి సమయం పడుతుంది. తినగానే నిద్రకు ఉపక్రమిస్తే అది కొవ్వు రూపంలో శరీరంలో పేరుకుపోతుంది. అందువల్ల రాత్రి ఏడుగంటలలోపే భోజనం చేయాలి.

**క్రమం తప్పకుండా...**

ఎలాగూ బరువు తగ్గాం కదా.. ఇంక వ్యాయామం ఆపేద్దాం అనుకుంటాం.. అది మంచి పద్ధతి కాదు. ఉన్నట్లుండి ఒక్కసారై మళ్లీ బరువు పెరుగుతాం. కాబట్టి క్రమం తప్పక వ్యాయామం చేయాలి. చిరుతిళ్లు తినాలనే కోరిక సహజమే.. బదులుగా పండ్లు, నట్స్, డార్క్ చాక్లెట్లు వంట వాటిని తీసుకోవచ్చు. ❑

## చెలిచిట్కా



వెనిగర్‌లో నానబెట్టిన దూదిని హ్యాండ్ బ్యాగులో వేస్తే దుర్వాసనలు రాకుండా ఉంటాయి. ❑

# ఐస్‌క్రీమ్ ఇస్తున్నారా?

**వేడిని భరించలేక చల్లచల్లగా** ఏదో ఒకటి తాగేయాలనిపిస్తుంది. ఈ పరిస్థితి మనదే కాదు.. పిల్లలది కూడాః వాళ్లకేమో మనసు ఐస్‌క్రీమ్ మీదకి మళ్లుఉంటుంది. రోజూ కావాలని మారాం చేస్తుంటారు. కానీ వారానికి ఒక స్కూప్ లేదా 50 మి.లీ.మాత్రమే ఇవ్వాలంటున్నారు పోషకాహార నిపుణులు. దానిలో ఉండే కొవ్వులు, చక్కెరలు దీర్ఘకాలంలో ఆరోగ్యానికి చేటు చేస్తాయట. కాబట్టి...



- అరటిపండు గుజ్జు చేసి, ఫ్రీజ్ చేయండి. తర్వాత దాన్ని మెదిపి, స్ట్రాబెర్రీ నట్స్ ముక్కలు, కొద్దిగా తేనె కలిపి ఇస్తే సరి. చల్లగా తినేస్తారు. పోషకాలూ అందుతాయి.
- పాలను కాగబెట్టి చల్లార్చి దానికి నానబెట్టిన ఖర్జూరాలు, నచ్చిన పండ్లు కలిపి మిక్సీ పట్టి ఫ్రిజ్‌లో ఉంచేయండి. చల్లచల్లని మిల్క్‌షేక్ రెడీ. స్ట్రాబెర్రీ, అరటి, పుచ్చకాయ ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. డార్క్, చెక్లెట్‌ని కరిగించి, ఈ ముక్కలను దానిలో ముంచి ఒక ట్రేలో పెట్టి, ఫ్రిజ్‌లో ఉంచితే సరి. డార్క్, చాక్లెట్‌లో చక్కెర తక్కువ. కొద్దిమొత్తంలో తీసుకుంటే మెదడూ చురుగ్గా ఉంటుంది. ఇక పండ్లతో పోషకాలెన్నో .
- పెరుగుని బాగా గిలకొట్టి.. దానిలో నచ్చిన పండ్లను చిన్న చిన్న ముక్కలుగా కోసి వేయాలి. ఐస్‌క్రీమ్ కోన్లలో ఈ మిశ్రమాన్ని పోసి డీప్‌లో పెడితే సరి. పెరుగు చలవ చేయడమే కాదు. జీర్ణవ్యవస్థ సక్రమంగా జరిగేలా చూస్తుంది.

వద్దు అని పిల్లలను ఆపడం కష్టమే. కాబట్టి ఇలా ప్రత్యామ్నాయాలను ఎంచుకుంటే ఆరోగ్యం వాళ్లకీ ఆనందం ఏమంటారు? ❑

## బ్రెడ్ హల్వా



**కావల్సినవి :** బ్రెడ్‌ప్యాకెట్-ఒకటి, పాలు, లీటరు చక్కెర- ఒకటింబావు కప్పు, నెయ్యి-కప్పు, జీడిపప్పు-పావుకప్పు, యాలకులపొడి- అరచెంచా.

**తయారీ :** బ్రెడ్‌స్లైసుల అంచులు తీసేసి రెండు ముక్కల్లా చేసుకోవాలి. వీటిని పెనంమీద ఉంచి.. నెయ్యి వేసుకుంటూ రెండువైపులా కాల్చి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు అదే పెనంపై కాస్త నెయ్యివేసి జీడిపప్పు వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాలను పొయ్యిమీద పెట్టి మురిగించాలి. అవి పావువంతు ఆవిరైపోయాక చక్కెర కలిపి మంట తగ్గించాలి. పాలు చిక్కగా మారుతాయి. ఇంతలోపు బ్రెడ్ ముక్కల్ని పొడిలా చేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు చిక్కగా మారిన పాలల్లో బ్రెడ్ పొడి వేస్తూ ఉండలు కట్టకుండా కలపాలి. తరువాత మంట తగ్గించి మిగిలిన నెయ్యి వేసుకోవాలి. హల్వా లా అయ్యాక జీడి పప్పు, యాలకుల పొడివేసి దింపేయాలి. ❑

# సనాతన ధర్మం

మానవ జీవితం విలువైనది. అందుకుగాను అందరూ మసలుకోవాలి. అప్పుడే ఈ జీవితానికి సార్థకత అని గ్రహించాలి. విలువైన మానవ జీవితం యొక్క విలువలు మంచి పేరు తెచ్చుకోవాలి.మానవుడు సనాతన ధర్మం పాటించాలి. సత్య, ధర్మ, శాంతి, ప్రేమలతో ప్రతి నిత్యం మసలుకోవాలి. సనాతన ధర్మంతో ఉండడం మానవుడు అలవాటు చేసుకోవాలి. ఇతరులు క్షేమం కోరుకోవాలి. దయా గుణం, ధర్మ గుణం, దాన గుణం కలిగి ఉండాలి. అట్టివారు విశ్వ వ్యాప్తంగా కీర్తింపబడతారు. మహనీయుల చరిత్ర సనాతన ధర్మంతో ముడిపడి వున్నది మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుంది. మానవత్వంతో తెలుసుకోవాలి. ఈ లోకంలో ఏదీ శాశ్వతంకాదు అని అందరూ గ్రహించాలి. శాశ్వతం కాని ఈ దేహంపై మోహం ఎందులకు ఇతరుల సేవ కోసం మనం కొంత సమయం కేటాయించాలి. తన స్వార్థం తన వారు తన అనేది వదులుకోవాలి. అన్న నగ్న సత్యం సానతన ధర్మం మనకు ప్రబోధిస్తుంది. మహనీయులు స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస బోధనలు మనకు ఇవే కనిపిస్తాయి. వినిపిస్తాయి. సర్వ ధర్మములలో సనాతన ధర్మం ఒకటి ధర్మరాజు సనాతన ధర్మం పాటించి లోకానికి ధర్మరాజు అయ్యాడు. సత్యం పాటించిన వారందరూ సానాతన ధర్మం విశిష్టత తెలుసుకోగాలి గారు. అట్టి సనాతన ధర్మం మన కాపాడాలి హిందూ సంస్కృతికి నిదర్శనం సనాతం ధర్మం.

ఆధ్యాత్మికం

- ఎల్ ప్రఫుల్లచంద్ర

# ఈ ప్రవర్తనతో బాధించొద్దు..

కొంత మంది పిల్లలు తల్లులపై అరుస్తుంటారు. తల్లులు చెప్పేది వినడానికి ఆసక్తి చూపించరో వారికి తెలియదు. పిల్లలపై పెద్దవాళ్లు నిత్యం ఈ రకంగా ప్రవర్తిస్తున్నారంటే అది వారి మానసికనారోగ్యం కావొచ్చంటున్నారు నిపుణులు. తమ ప్రవర్తనను మార్చుకోకపోతే ఈ ప్రభావం పిల్లల భవిష్యత్తుపై పడే ప్రమాదం ఉందంటున్నారు.



ఇంట్లో ఆర్థికంగా లేదా భాగస్వామితో సమస్యలు పెద్దవాళ్లను ఒత్తిడి, ఆందోళనకు గురిచేస్తుంటాయి. వీలైనంత త్వరగా వీటి నుంచి బయటపడటానికి ప్రయత్నించాలి. లేదంటే ఇవన్నీ చిక్కుముడులుగా మారి కుంగుబాటుకు గురి చేస్తాయి. ఈ ప్రభావంతో పిల్లలపై కోపాన్ని ప్రదర్శిస్తారు. అయితే తల్లిదండ్రుల సమస్యల గురించి చిన్నపిల్లలకు అవగాహన ఉండదు. దీంతో కారణం లేకుండా అమ్మానాన్న తమపై ఎందుకిలా ప్రర్తిస్తున్నారో తెలియక అయోమయానికి లోనవుతారు. తల్లిదండ్రుల దగ్గరకు రావడానికి కూడా బయపడి, నెమ్మదిగా ఒంటరితనానికి అలవడతారు. నాలుగురితో కలవడానికి కూడాఆసక్తి చూపించరు.

**స్వేచ్ఛగా...** చిన్నారులను నియంత్రించే ధోరణిలో పెద్దవాళ్ల ప్రవర్తన కటువుగా ఉండకూడదు. చదువు లేదా స్నేహితుల విషయాల్లో వారి ఆలోచనలు, అభిప్రాయాలను చెప్పనివ్వాలి. మానసిక ఒత్తిడికి గురయ్యే తల్లిదండ్రులు తమ పిల్లలకు స్వేచ్ఛనివ్వరని పలు అధ్యయనాల్లోనూ తెలింది. దీని వెనుక పెద్దవాళ్ల భయాలు లేదా వారి ఆందోళనే కారణమంటారు నిపుణులు. పిల్లలేం చెప్పినా నమ్మినట్లుగా ప్రవర్తిస్తారు. దీంతో తమ ఆశయాలు, లక్ష్యాలను ఎవరితో పంచుకోవాలో తెలీక, అమ్మా నాన్నను నమ్మించ లేక పిల్లలు తీవ్ర ఒత్తిడికి లోనవుతారు. ఇది వారి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తుంది.

**వెనకబడకుండా...** మాటలతో పిల్లలను అవమానించ కూడదు. వారిలోని లోపాలను నిత్యం ఎత్తిచూపే ప్రయత్నం చేయ కూడదు. ఇలా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయేలా మాట్లాడటం ఆ తల్లిదండ్రుల మానిసికనారోగ్యాన్ని ప్రతిబింబించేవే అని చెబుతున్నారు నిపుణులు. ఇవన్నీ చిన్నారులను తీవ్రంగా బాధిస్తాయి. దీంతో వారు నైపుణ్యాలను పెంచుకోలేరు. ఆత్మనూన్యతకు గురై అందరికన్నా వెనుకబడతారు. అలా కాకుండా పిల్లలను ప్రోత్సహించే బాధ్యత అమ్మానాన్నలదే. చిన్నప్పటి నుంచి వారి బలాలు, బలహీనతలను గుర్తించి తగిన చేయూతనిస్తే, అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారు. దీనికోసం తల్లి దండ్రులు తమ శారీరక, మానిసకారోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరమెంతైనా ఉంది. ❑

# గుజరాత్‌నుంచి ఢిల్లీ మండోలి జైలుకు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ తరలింపు



**న్యూఢిల్లీ, మే 25:** డ్రగ్స్ స్మగ్లింగ్‌కేసులో గుజరాత్ ఎటిఎస్ పోలీసులు అరెస్టు చేసిన గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయిని ఢిల్లీలోని మండోలి జైలుకు తరలించారు. గురువారం తెల్లవారు ఝామునసే లారెన్స్‌ను పూర్తి బందోబస్తుమధ్య జైలుకు తీసుకువచ్చారు. ఈ గ్యాంగ్‌స్టర్‌ను గుజరాత్ ఎటిఎస్ సిబ్బంది ఏప్రిల్ లోనే డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో అరెస్టుచేసారు. భద్రతా కారణాల రీత్యా ఆతడిని తీహార్‌జైలుకు కాకుండా మండోలి జైలుకు తరలించినట్లు అధికారులు తెలిపారు. తీహార్‌జైలులోనే ఈనెల 2వ తేదీ గ్యాంగ్‌స్టర్ టిల్లూ తాజ్‌పూరియాను హత్యచేసినందున భద్రత రీత్యా తీహార్ జైలుకాకుండా మండోలి జైలుకు తరలించినట్లు చెప్పారు. ఎన్ఐఎ నమోదుచేసిన కేసులో దర్యాప్తునిమిత్తం లారెన్స్‌ను గుజరాత్‌జైలునుంచి ఢిల్లీకి తీసుకువచ్చారు. దేశీయ విమానంలోనే బిష్ణోయిని తీసుకువచ్చినట్లు జైళ్లశాఖ డిజి సంజయ్ బనివాల్‌తెలిపారు.

సరిహద్దులమీదుగా అక్రమ డ్రగ్స్ స్మగ్లింగ్‌చేస్తున్నాడన్న అభియోగాలపై బిష్ణోయిని తీసుకువచ్చారు. 40 కిలోల హెరాయిన్‌ను పాకిస్థాన్ చేపలుపట్టే పడవలో అరేబియా తీరానికి రావడంపై నిఘా ఉంచిన గుజరాత్ ఎటిఎస్ సిబ్బంది పట్టుకున్నారు. ఈ గంజాయి విలువ 200 కోట్లుగా ఉంటుందని అంచనా. అలాగే పంజాబ్ గాయకుడు సిద్దూ మూసేవాలా హత్యకేసులో కూడా లారెన్స్ ప్రధాన నిందితుడు.

గత ఏడాదే పంజాబ్‌పోలీసులు లారెన్స్‌ను అరెస్టుచేసారు. బిష్ణోయి గ్యాంగ్‌సభ్యుడిని బ్రిటానియా చౌక్ ప్లై ఓవర్‌వద్ద ఎన్‌కౌంటర్‌లోమట్టుబెట్టారు. హతుడు యోగేష్ అలియాస్ హిమాంశు అని తేల్చారు. ఒక హత్యాయత్నంకేసులో అరెస్టు అయి గడచిన మూడేళ్లుగా తాత్కాలిక బెయిల్‌పై కొనసాగుతున్నాడు.

# తీవ్ర అనారోగ్యంతో వాష్‌రూంలో కుప్పకూలిన సత్యేంద్రజైన్

**న్యూఢిల్లీ, మే 26:** దేశ రాజధాని ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యేంద్ర జైన్ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. ఆయన గురువారం ఉదయం తీహార్ జైలులోని బాత్రూమ్‌లో కళ్లు తిరిగి పడిపోయారు. దీంతో జైలు అధికారులు సత్యేంద్ర జైన్‌ను వెంటనే పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆసుపత్రికి తరలించారు. కాగా జైన్ గడచిన వారం రోజుల్లో అనారోగ్యంతో రెండుసార్లు ఆసుపత్రిలో చేరారు.



తీహార్ జైలు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, బుధ వారం రాత్రి సత్యేంద్ర జైన్ తన వార్డులోని బాత్రూమ్‌లో పడిపోయారు. దీనికి ముందు మే 22న అనారోగ్యం కారణంగా సత్యేంద్ర జైన్‌ను ఢిల్లీ పోలీసులు సఫ్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం తిరిగి జైలుకు తీసుకు వచ్చారు. అయితే బాత్‌రూమ్‌లో పడిపోవడంతో ఆయన వెన్నముకకు గాయమైనట్లు తెలుస్తోంది. కాగా మాజా మంత్రి జైన్ మనీ లాండరింగ్ కేసులో నిందుతునిగా ఉన్నారు. అందులో భాగంగానే జైలు శిక్ష అనుభవిస్తున్నారు. కొంత కాలంగా వెన్నెముక సమస్యతో బాధపడుతున్న జైన్ పలుమార్లు బెయిల్‌కు ప్రయత్నించి నప్పటికీ, న్యాయస్థానాల్లో ఆయనకు ఊరట లభించలేదు. ఈ క్రమంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తరఫున పిటిషన్ వేసిన సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీ, జైల్లో ఉన్న సమయంలో జైన్ 35 కిలోల బరువు తగ్గారని ధర్మాసనం ముందు విన్నవించారు. పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం, పిటిషన్ అత్యవసర విచారణ కోసం వెకేషన్ బెంచ్‌ను ఆశ్రయించేందుకు అవకాశం కల్పించింది.

# ప్రపంచంలోనే అతిపెద్ద హైవే

## దీనిపై ప్రయాణిస్తూ 14 దేశాలు చుట్టేయొచ్చు

**న్యూఢిల్లీ, మే 25:** ఏ దేశంలోని రోడ్లయినా వివిధ ప్రాంతాలను కలుపుతాయనే విషయం మనకు తెలిసిందే. వివిధ రోడ్లపై ప్రయాణించడం ద్వారా మనం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరుకోవచ్చు. అయితే కొన్ని రోడ్లు చిన్నవిగా, మరికొన్ని రోడ్లు పెద్దవిగా ఉండటాన్ని మనం గమనించే ఉంటాం. మనదేశంలోని అతిపెద్ద రోడ్డు వషయానికివస్తే అది నేషనల్ హైవే 44. ఇది 3,745 కిలోమీటర్ల దూరం కలిగి ఉంది. ఇది కన్యాకుమారితో మొదలై శ్రీనగర్ వరకు ఉంటుంది. అయితే ప్రపంచంలో దీనికి మించిన అతిపెద్ద హైవే ఉందని, దానిపై



ప్రయాణిస్తే ఏకంగా 14 దేశాలు చుట్టేయవచ్చనే సంగతి తెలుసా? ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికాలను కలిపే పాన్ అమెరికా హైవే ప్రపంచంలోనే అతి పెద్ద రహదారి. అలస్కాలో మొదలై అర్జెంటీనా వరకూ ఈ రహదారి కొనసాగుతుంది. రెండు మహా ద్వీపాలను అనుసంధానించే ఈ సింగిల్ రూట్ నిర్మాణానికి 1923లో తొలి అడుగు పడింది. ఈ హైవేను మొత్తం 14 దేశాలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కాగా ఈ రహదారిలోని 110 కిలోమీటర్ల ఒక భాగం నిర్మాణం ఇప్పటివరకు పూర్తి కాలేదు. ఈ భాగాన్ని దారియన్ గ్యాప్ అని అంటారు. ఇది పనామా, కొలంబియాల మధ్య ఉంది. కాగా ఈ దారియన్ గ్యాప్ ప్రాంతం కిడ్నాప్‌లు, డ్రగ్ ట్రాఫికింగ్, స్మగ్లింగ్ తదితర అక్రమ కార్యకలాపాలకు నిలయంగా మారింది. దీంతో జనం ఈ మార్గాన్ని దాటేందుకు బోటు లేదా ఫ్లైట్ మాధ్యమంలో బైపాస్ చేస్తారు.

# పార్లమెంట్ ప్రారంభోత్సవ వివాదం

## విపక్షాలకు మోడీ

## స్ట్రాంగ్ కౌంటర్



**న్యూఢిల్లీ, మే 25:** పార్లమెంట్ నూతన భవనం ప్రారంభోత్సవంపై అధికార, విపక్ష పార్టీల మధ్య రాజకీయ దుమారం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ వేడుకను బహిష్కరిస్తూ విపక్ష పార్టీలు తీసుకున్న నిర్ణయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పరోక్షంగా తప్పుపట్టారు. ఆస్ట్రేలియాలోని ప్రతిపక్ష పార్టీలతో పోలుస్తూ ఘాటు విమర్శలు చేశారు. ఆరు రోజుల విదేశీ పర్యటనను ముగించుకొని మోడీ గురువారం ఉదయం భారత్ చేరుకున్నారు. ఈ క్రమంలో ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ప్రవాస భారతీయులతో జరిగిన సభను ప్రధాని ప్రస్తావిస్తూ, అందులో 20 వేల మంది పాల్గొన్నారు. ఆ దేశ ప్రధాని ఆంథోనీ అల్బనీస్, మాజీ ప్రధాని, ఇతర విపక్ష ఎంపీలు, నేతలు వచ్చారు. అధికార, ప్రతిపక్ష నేతలు తమ దేశానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ అందులో పాల్గొన్నారు. ఒక కమ్యూనిటీ ఈవెంట్‌కు వారంతా కలిసికట్టుగా హాజరయ్యారు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రదర్శించారు అని మోడీ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ప్రారంభోత్సవాన్ని విపక్షాలు బహిష్కరిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల తీరును ప్రధాని ఇలా పరోక్షంగా దుయ్యబట్టారు. ఇక కరోనా వైరస్ వ్యాప్తి తీవ్రస్థాయిలో ఉన్న సమయంలో భారత్ విదేశాలకు టీకాలు సరఫరా చేయడాన్ని అప్పట్లో విపక్ష పార్టీలు తప్పుపట్టాయి. ప్రధాని దాని గురించి కూడా ప్రస్తావిస్తూ, సంక్షోభ సమయంలో మోడీ ప్రపంచ దేశాలకు టీకాలు ఎందుకు ఇస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇది బుద్ధుడు, గాంధీ తిరిగిన నేల. మనం మన శత్రువుల గురించి కూడా ఆలోచిస్తాం. మనం కరుణతో ప్రేరేపితమైన వ్యక్తులం అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, రాష్ట్రపతి లేకుండా పార్లమెంట్ కొత్త భవనాన్ని ఎలా ప్రారంభిస్తారని విపక్షాలు నిలదీస్తుండగా, గతంలో పార్లమెంటులోని అనుబంధ భవనాలకు అప్పటి ప్రధానులు ఇందిర, రాజీవ్ గాంధీలే ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారని బిజెపి విమర్శలను తిప్పికొడుతోంది. ఈ నెల 28న ప్రధాని మోడీ పార్లమెంటు కొత్త భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి తాము హాజరుకాబోమంటూ 19 ప్రతిపక్ష పార్టీలు బుధవారం సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. దీనికి ప్రతిగా బిజెపి సహా 14 ఎన్‌డిఎ పక్షాలు స్పందించాయి. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలకు విపక్షాలు తిలోదకాలిస్తున్నాయంటూ ప్రకటన విడుదల చేశాయి. ఇదిలా ఉండగా, శిరోమణ అకాలీదళ్, వైకాపా, బిజూ జనతాదళ్ హాజరవుతామని తెలిపాయి.

# హింసతో అట్టుడికే మణిపూర్‌లో 3రోజులు బసచేస్తా

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**ఇంఫాల్, మే 25:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌ను సందర్శించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. అయితే ఈశాన్యరాష్ట్రంలోప్రజలు శాంతిభద్రతల నిర్వహణకు సహకరించాలనికోరారు. కోర్టు తీర్పుపై మణిపూర్‌లో రెండు జాతులమధ్యవైరం పెరిగింది. ప్రతి ఒక్కరికీ న్యాయంజరుగుతుందని, శాంతియుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. సత్వరమే మణిపూర్‌వెళ్లి చర్చలుజరుపుతామని, అక్కడే మూడురోజులపాటు బసచేసి మణిపూర్ ప్రజలు ఆందోళన చేస్తున్న గ్రూపులతో చర్చలు జరిపి శాంతిని నెలకొల్పేందుకు తనవంతు కృషిచేస్తానని గువాహతికి వచ్చిన అమిత్‌షా చెప్పారు. ఒక వ్యక్తి చనిపోగా నాలుగు ఇళ్లు దగ్ధంచేసారనిఅధికారులు వెల్లడించారు. ఇప్పటివరకూ జరిగిన అల్లర్లలో 70 మంది చనిపోగా రెండువేలకుపైగా ఇళ్లు ధ్వంసం అయినట్లు తేలింది. వేలాదిమంది ఇళ్లనువీడి సరిహద్దు రాష్ట్రాలకు వలసపోతున్నారు. రాష్ట్రంలోని కుకీ, మైటీ తెగలమధ్యనే ఈ పోరునడుస్తోంది. తమకు రిజర్వుచేసిన ప్రాంతాల్లో భూములు సేకరించుకునేందుకు అనుమతించాలని ఇతర ట్రైబల్‌గ్రూపులనుంచి తమకు కేటాయించిన భూములను సేకరించేందుకు అనుమతించాలని మైటీ ప్రజలుకోరుతున్నారు. రాష్ట్రంలో మిలిటరీ బృందాలు తిరుగుతున్నాయి. కొన్ని వారాలనుంచి కర్ఫ్యూ కూడా అమలవుతోంది. రాష్ట్రమంత్రి గోవిదాస్ కొంతౌజామ్ ఇంటిని సైతం ఆందోళనకారులు ధ్వంసంచేసారు. మిలిటెంట్లు, కొన్ని తెగలమధ్య కొన్ని దశాబ్దాలుగా ఈశాన్యప్రాంతంలో పోరు జరుగుతోంది. మరింతగా తమకు స్వయంప్రతిపత్తిని కల్పించాలని వారంతా డిమాండ్‌చేస్తున్నారు. 1950నుంచి చూస్తే మణిపూర్‌లో కనీసం 50వేలమందికిపైగా హతులయినట్లు చరిత్ర చెపుతోంది.

# ఎయిర్‌పోర్టులో అధికారి పట్ల మోడీ తీవ్ర అసహనం




**న్యూఢిల్లీ, మే 25:** ప్రధాని మోదీ విదేశీ పర్యటన ముగించుకుని ఢిల్లీ చేరుకున్న సంగతి తెలిసిందే. అయితే విమానం దిగి వస్తుండగా ఓ అధికారి పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేయడం వీడియోలో రికార్డయింది. మోదీ నడుచుకుంటూ వస్తుండగా ఆ అధికారి నమస్కారం చేస్తూ మోదీ సమీపానికి వెళ్లారు. దాంతో ఆగిపోయిన మోదీ వెనక్కి వెళ్లాలని ఆ అధికారికి సూచించారు. మోదీ ఏం చెబుతున్నారో ఆ అధికారికి అర్థం కాకపోవడంతో కాసేపు గందరగోళం నెలకొంది. దాంతో మోదీ మరింత అసహనానికి లోనయ్యారు. బాగా వెనక్కి వెళ్ల అంటూ చేతులు ఊపుతూ సంజ్ఞలు చేశారు. అక్కడున్న ఇతరులు ఆ అధికారిని వెనక్కి వచ్చి నిలుచోవాలని సూచించారు. ఆ వ్యక్తి వెనక్కి వచ్చి నిలుచోవడంతో అప్పుడు మోదీ అందరికీ నమస్కారం చేసుకుంటూ ముందుకు కదిలారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాంగ్రెస్ ఎంపి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఈ వీడియోపై విమర్శనాత్మకంగా స్పందించారు. కొరియోగ్రఫీకి గురువు అన్నదగ్గ వ్యక్తి ఏం చేశాడో చూడండి అంటూ ఆ వీడియోను రిట్వీట్ చేశారు. ప్రతి చోట అందరి దృష్టి తనపై ఉండేలా చూసపుకోవడంలో మోడీ దిట్ట అని, తాను తప్ప ఇంకెవరూ కనిపించకూడదని భావిస్తుంటారని విపక్ష నేతలు ప్రధానిపై విమర్శలు చేస్తుండటం తెలిసిందే.

# ప్రపంచ దేశాల్లో 68.92 కోట్లకు పెరిగిన బాధితులు 68.82 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 25:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.92 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 68.82 లక్షలమంది చనిపోయారు. మరో 38,216 మందిపరిస్థితి ఆందోళనంగా ఉంది. రికవరీలు 66.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమందివరకూ ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.93 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.60 లక్షలమంది చనిపోయారు. మరో 5798 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.66 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6244 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.09లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.73 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 15,416 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,124 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,84,285 మందిపరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,765 చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,296 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో 1.43 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,858 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,45,344 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# ఆర్థికమాంద్యంవైపు దూసుకెళుతున్న జర్మనీ!

**బెర్లిన్, మే 25:** ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా కొనసాగుతున్న యూరోప్‌లోని అతిపెద్ద దేశం జర్మనీ ఆర్థిక మాంద్యం దిశగా వెళుతోంది. ఆదేశ కరెన్సీ యూరో గురువారం భారీగా క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలర్ రెండునెలల గరిష్టానికి చేరింది.జర్మనీ ఆర్థికవ్యవస్థ మొదటి త్రైమాసికంలో స్వల్పంగా తగ్గింది. 2022 నాలుగోత్రైమాసికంలో ప్రతికూల వృద్ధిరేటుతో ఆర్థిక మాంద్యంలోకి ప్రవేశించిందని రేటింగ్ సంస్థలు పేర్కొంటున్నాయి. అంతర్జాతీయ రేటింగ్స్ ఏజెన్సీ ఫిట్చ్ అమెరికాకు ట్రిపుల్‌ఎ డెట్‌రేటింగ్స్ ఇచ్చింది. ప్రతికూల రేటింగ్‌లోనే కొనసాగించింది. ప్రజాప్రతినిధులు ప్రత్యేకించి రిపబ్లికన్లు రుణపరిమితి సీలింగ్‌ను పెంచకపోతే ఆదేశం కూడా అభివృద్ధికి బదులు తిరోగమనంలో ఉంటుందని అంచనావేసింది. యూరోప్ దేశాల్లోనెలకొన్న అనిశ్చితుల కారణంగా యూరో కరెన్సీ కొన్నినెలల కనిష్టానికి చేరింది. తాజాగా ఈ ఆర్థిక క్షీణత మొదట యూరోప్‌లోని జర్మనీనుంచే వచ్చింది. మొదటి త్రైమాసికంలో స్వల్పంగా క్షీణించిన ఆర్థికవ్యవస్థ రానురాను ప్రతికూల వృద్ధితో 2022 నాలుగోత్రైమాసికంలో మాంద్యంలోకి దిగిపోయింది. యూరో కరెన్సీ 0.2శాతం క్షీణించి రెండునెలల కనిష్టాన్ని నమోదుచేసింది. డాలరుతోపోలిస్తే 1.0715గా నమోదయింది. స్టెర్లింగ్ 0.1శాతం క్షీణించింది. ఏప్రిల్ మూడునాటిక్షీణత నమోదుచేసింది. డాలరుతో పోలిస్తే 1.2332గా నమోదయింది. ఇక డాలరుతో



యెన్ చెలామణి 139.705గా నమోదయింది. 0.1శాతం క్షీణించి 139.345గా ఉన్నట్లు రేటింగ్ సంస్థలు అంచనావేసాయి. చైనా కరెన్సీ యువాన్‌కూడా ఆరునెలల కనిష్టానికి చేరింది. డాలరుతోపోలిస్తే 7.0903గా నమోదయింది. ఆస్ట్రేలియా డాలరు కూడా ఆరున్నరనెలల కనిష్టాన్ని నమోదుచేసింది. అమెరికా డాలరుతోపోలిస్తే 0.6523గా చెలామణి అయింది. ఇక న్యూజిలాండ్ డాలర్‌నుచూస్తే అమెరికా డాలరుతోపోలిస్తే 2.2శాతం క్షీణించింది. మరింతగా 0.4శాతం క్షీణిస్తుందని నవంబరు మధ్యస్తంనాటికి దారుకు 0.6077గా ఉంటుందని వెల్లడించారు.

# అమూల్‌పై తమిళనాడులో ఆందోళన

## కేంద్రం జోక్యం కోరిన సిఎం స్టాలిన్




**గాంధీనగర్, మే 25:** గుజరాత్‌కు చెందిన పాల ఉత్పత్తుల సంస్థ అమూల్‌పై ఇటీవలే కర్ణాటకలో ఎన్నికల ముందు పెద్ద దుమారం లేవడం చూశాం. కర్ణాటక ఎన్నికలు ముగిశాయి. ఇప్పుడు పొరుగురాష్ట్రం తమిళనాడులోనూ అమూల్ పట్ల స్థానికుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. ఏకంగా ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్రం జోక్యం కోరుతూ హోంశాఖ మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. తక్షణమే తమిళనాడు నుంచి అమూల్ పాలు సేకరించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమిళనాడులో పాడి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అమూల్ తరఫున కైరా డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ పాలు సేకరిస్తున్న విషయాన్ని స్టాలిన్ ప్రస్తావించారు. అమూల్ తనకున్న మల్టీ స్టేట్ కోఆపరేటివ్ లైసెన్స్ ఆధారంగా తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో పాల ప్రాసెసింగ్, చిల్లింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చినట్లు స్టాలిన్ పేర్కొన్నారు. కృష్ణగిరి, ధర్మపురి, వెల్లోర్, రాణీపేట్, తిరుపత్తూర్, కాంచీపురం, తిరవళ్లూర్ జిల్లాల్లో అమూల్ పాలు సేకరించనున్నట్లు వివరించారు. కోపరేటివ్ సంస్థలు వేటికవే వాటి పరిధిలో పాల సేకరణకు పరిమితం కావాలన్నది సాధారణ నిబంధన అని, ఇలా ఇతర ప్రాంతాల్లో పాల సేకరణ అన్నది క్షీర విప్లవ స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. దీనివల్ల కొన్ని ప్రాంతాల్లో పాలకు కొరత ఏర్పడుతుందన్న ఆందోళన వ్యక్తం చేశారు. పాలను సేకరించి మార్కెటింగ్ చేసే కోఆపరేటివ్ సంస్థల మధ్య అనారోగ్యకర పోటీకి అమూల్ తీసుకున్న నిర్ణయం వీలు కల్పిస్తుందన్నారు. కనుక వెంటనే జోక్యం చేసుకుని తమిళనాడులో పాలు సేకరించకుండా అమూల్‌ను నిరోధించాలని స్టాలిన్ కోరారు.

# అజ్ఞాత వ్యక్తికి రూ.12 కోట్ల లాటరీ


**తిరువనంతపురం, మే 25:** కేరళలో ఓ వ్యక్తికి రూ.12 కోట్ల లాటరీ తగిలింది. విషు బంపర్ లాటరీ పేరుతో తిరువనంతపురం జిల్లాలో ఈ టికెట్లను కేరళ లాటరీ డిపార్ట్‌మెంట్ అమ్మింది. విషు బంపర్ లాటరీ డ్రా జరిగింది. మలప్పురం జిల్లా తిరూర్‌లోని ఎం 5087 ఏజెన్సీకి చెందిన ఆదర్శ్ అనే వ్యక్తి ఈ రూ.12 కోట్ల విన్నింగ్ టికెట్‌ను విక్రయించాడు. విజేత లాటరీ టికెట్ నంబర్ విఇ 475588. దీన్ని కొన్నది ఎవరన్నది ఇంకా తెలియలేదు. 10శాతం ఏజెన్సీ



కమిషన్, 30 శాతం ఇతర పన్నులు మినహాయించుకుని మిగిలిన మొత్తం రూ.7.20 కోట్లు అతడు అందుకోనున్నాడు. ఇదే డ్రాలో మరో ఆరుగురికి రెండో బహుమతి లభించింది. వీరికి ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున అందచేస్తారు.

# అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లక్ష్యంగా చైనా హ్యాకింగ్ మిస్సైల్

**బోస్టన్, మే 25:** ప్రభుత్వ మద్దతు ఉన్న చైనా హ్యాకర్లు అమెరికా కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నారని టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఆరోపించింది. భవిష్యత్తులో సంక్షోభ సమయాల్లో దీన్ని అస్త్రంగా వాడుకొని అమెరికా, ఆసియా మధ్య కీలక కమ్యూనికేషన్‌లకు అంతరాయం కలిగించే అవకాశం ఉందని తెలిపింది. గువాయ్‌లో ఉన్న అమెరికా మిలిటరీ స్థావరానికి చెందిన వెబ్‌సైట్ సహా పలు కీలక



సైట్లు చైనా హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్న వాటిలో ఉన్నాయని మైక్రోసాఫ్ట్ తెలిపింది. ఈ హ్యాకర్లను టెక్ దిగ్గజం వోల్ట్ టైఫూన్'గా పేర్కొంది. వీరు 2021 మధ్య నుంచి యాక్టివ్‌గా ఉన్నట్లు వెల్లడించింది. కమ్యూనికేషన్స్, తయారీ, యుటిలిటీ, రవాణా, నిర్మాణం, మేరీటైమ్, విద్య, ఐటి రంగాల్లోని సంస్థలపై హ్యాకర్లు దాడి చేసే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు ఇదే విషయంపై అమెరికా జాతీయ భద్రతా ఏజెన్సీ, ఎఫ్‌బిఐ, సైబర్ సెక్యూరిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెక్యూరిటీ ఏజెన్సీ సహా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, బ్రిటన్‌లోని సంబంధిత సంస్థలు కూడా సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఇటీవల హ్యాకర్ల కార్యకలాపాలకు సంబంధించిన సాంకేతిక వివరాలను వెల్లడించాయి. బహుశా హ్యాకింగ్‌కు సంబంధించి కీలక అప్‌డేట్‌ను కనుగొని ఉంటారని గూగుల్‌లో సైబర్ సెక్యూరిటీ నిపుణుడొకరు తెలిపారు. సాధారణంగా ఇలాంటి హ్యాకింగ్ ఉత్తర కొరియా, ఇరాన్, రష్యా నుంచి జరుగుతుంటుందని పేర్కొన్నారు. చైనా నుంచి చాలా అరుదుగా ఇలాంటి కార్యకలాపాలు ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ప్రకటనకు చాలా ప్రాధాన్యం ఉందని వివరించారు. అమెరికా, చైనా మధ్య సంబంధాలు గత కొన్నేళ్లుగా క్షీణించిన విషయం విదితమే. గతకొన్ని నెలల్లో అవి మరింత దిగజారాయి. అప్పటి అమెరికా స్పీకర్ నాన్సీ పెలోసీ, తైవాన్‌లో పర్యటించారు.

# రూ. 2000 నోట్ల ఉపసంహరణ ప్రకటనలో మళ్లీ 2016 నాటి డీమానిటైజేషన్ పరిస్థితులు

**చండీగఢ్, మే 25:** 'క్లీన్ నోట్ పాలసీ' కింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ. 2000 నోట్లను చెలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో పంజాబ్‌లోని ఇంధన డీలర్లు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల 2016 డిమానిటైజేషన్ అమలు సందర్భంగా ఎదురైన క్లిష్ట పరిస్థితిని మళ్లీ తాము ఇప్పుడు ఎదుర్కొంటు న్నామని వారు అన్నారు. ఈ మేరకే పంజాబ్ రాష్ట్రంలోని పంజాబ్ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆర్‌బిఐ రెండు వేల రూపాయల నోటును చెలామణి నుంచి ఉపసంహరిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల మళ్లీ పెట్రోల్ బంకుల్లో 2016లో ఎదుర్కొన్నటువంటి పరిస్థితి వస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రెండువేల రూపాయల నోటును చెలామణి నుంచి ఉపసంహరిస్తున్న నేపథ్యంలో పెట్రోల్ పంపుల్లో వందా, రెండు రూపాయల పెట్రోల్ పోయించుకునే వినియోగదారుల్లో చాలా మంది 2 వేల రూపాయల నోట్లను ఉపయోగించేందుకు యత్నిస్తున్నారని, దాంతో పెట్రోల్‌పంపుల్లో చిల్లర సమస్య తలెత్తున్నదని పంజాబ్ పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేశ్‌కుమార్ అన్నారు. రూ. 2000 నోట్లను ఉపసంహరించ డానికి ముందే తాము నగదు అమ్మకాల్లో రూ. 2000 నోట్లు పది శాతం మా త్రమే వచ్చేవని, ప్రస్తుతం దాదాపు 90 శాతం మంది వినియోగదారుల నుంచి పెట్రోల్ పంపుల్లో రెండువేల రూపాయల నోట్లే వస్తున్నాయని ఆయన అన్నారు. అయితే తాము రోజువారీ పద్ధతుల్లో సదరు నగదును బ్యాంకుల్లో జమ చేయాల్సి ఉంటుందని, ప్రస్తుత పరిస్థితి ఇలాగే కొనసాగితే 2016 డిమానిటైజేషన్ సందర్భంగా దాదాపు చాలామంది డీలర్లకు వారి తప్పేమీ లేకున్నా ఇన్‌కంట్యాక్సు డిపార్టు మెంట్ నుంచి నోటీసులు వచ్చాయని, కొని సార్లు ఆదాయపు పన్ను అధికారుల దాడులు కూడా జరిగాయని రాజేశ్ కుమార్ అన్నారు. అలాగే ఇంతకుముందు డిజిటల్ పేమెంట్స్ దాదాపు 40 శాతం ఉండగా ఆర్‌బిఐ నిర్ణయంతో పది శాతానికి పడిపోయిందని ఆయన అన్నారు. వినియోగదారులు కూడా 2000 రూపాయల నోట్లనే ఉపయోగించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని దాంతో నాటకీయంగా నగదు అమ్మకాల లావా దేవీలు పెరిగాయని, తద్వారా తమకు ఆదాయ పన్ను అధికారుల నుంచి మళ్లీ సమస్యలు, ఇబ్బందులు ఎదురవు తాయని కుమార్ అన్నారు. ఈ నేపథ్యంలో చిన్న డినామినేషన్ నోట్ల ను ఎక్కువగా అందుబాటులో ఉంచేలా బ్యాంకులకు ఆర్‌బిఐ మార్గదర్శకాలు ఇవ్వాల్సిందిగా తాము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## పంజాబ్ పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ ఆందోళన

# బాయ్‌కాట్‌చేయడం మంచి సాంప్రదాయం కాదు

## బిఎస్‌పి అధినేత్రి మాయావతి

లక్నో,మే 25: కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి 19 విపక్ష పార్టీలు హాజరుకాకూడదన్న నిర్ణయాన్ని పునరాలోచన చేయాలని బహుజన్‌సమాజ్‌పార్టీ అధినేత్రి మాయావతి పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవాన్ని బాయ్‌కాట్‌చేయడం సహేతుకం కాదని ఆమె పేర్కొన్నారు. కొత్తభవనం ప్రారంభోత్సవం కేంద్ర ప్రభుత్వానికి హక్కు ఉంటుందని, ప్రభుత్వమే ఆ భవనాన్ని నిర్మించిందని అందువల్ల కేంద్ర ప్రభుత్వానికే ప్రారంభోత్సవంచేసే హక్కు ఉంటుందని ఆమె గురువారం ఒక ట్వీట్ పోస్టుచేసారు. కేంద్రంలో ఒకవేళ కాంగ్రెస్ పార్టీ ఉన్నా, ఇప్పటి బిజెపి ప్రభుత్వం ఉన్నా బిఎస్‌పి ఇదేవిధానం కొనసాగిస్తుందని, ప్రజాప్రయోజన అంశాలకు సంబంధించి తప్పకుండా మద్దతు ఇస్తుందని ఆమె వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా స్పందిస్తామన్నారు. ఇపుడు పార్లమెంటు భవనం ప్రారంబోత్సవం కూడా అదే కోణంనుంచి చూస్తామన్నారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని గిరిజన మహిళ గౌరవానికి ముడిపెట్టడం మంచి సాంప్రదాయం కాదని ఆమె హితవు పలికారు. ఈ మాటను అదే గిరిజన మహిళకు వ్యతిరేకంగా అభ్యర్థిని పోటీకి దించినపుడు ఉండాలని మాయావతి సూచించారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంబోత్సవానికి తనకు ఆహ్వానం అందడంపై ఆమె సంతోషం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. 19 విపక్ష పార్టీలు ఈ ప్రారంభోత్సవాన్ని బాయ్‌కాట్‌చేయాలని ఇచ్చిన పిలుపు తర్వాత మాయావతి ప్రకటన ఇపుడు అధికారపక్షానికి మద్దతు పెరిగినట్లయింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 532, మృతులు ఇద్దరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,88,426

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 532 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,88,426కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,50,404మంది కోలుకోగా 6168మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,854చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,016కి చేరగా,80,20,034మంది వరకు కోలుకున్నారు.1,48,550మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,05,488కి చేరింది.అందులో 68,31,212మంది కోలుకున్నారు.71,923మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,200కి చేరింది. అందులో 40,47,664మంది కోలుకున్నారు.

# మొదటిఘాట్‌లో పిట్టగోడలు రక్షణనిస్తాయా!?




## వాహనాలు ఢీ కొంటే ధ్వంసమవుతున్న గోడలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పుణ్యక్షేత్రం తిరుమలకొండకు ఉన్న మొదటి,రెండవ రెండు ఘాట్‌రోడ్లు వాహనాల రాకపోకలకు రక్షణగా నిలుస్తాయా?! వాహనాలు అదుపుతప్పి పిట్టగోడలను, రైలింగ్‌లను ఢీకొంటే అదుపుతప్పి లోయల్లోకి పడిపోకుండా కాపాడగలవా? అనే సందేహాలు ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల్లోనేగాక భక్తుల్లోనూ చివరకు ఆర్టీసి విభాగంలో సీనియర్ డ్రైవర్లను కలవరపరుస్తోంది. తాజాగా బుధవారం మధ్యాహ్నం తిరుమల నుంచి తిరుపతికి వెళుతున్న ఆర్టీసి విద్యుత్‌బస్సు వేగంగా వచ్చి మొదటిఘాట్‌లో(డౌన్‌ఘాట్) 28-29వ మలుపుల వద్ద ఒక్కసారిగా స్టీరింగ్ లాక్‌కావడంతో తిరగలేక అదుపుతప్పి పక్కనే ఉన్న రైలింగ్‌ను ఢీకొని ఆపై తక్కువ ఎత్తులో ఉన్న గోడపైకి దూసుకెళ్లి చిన్నపాటి లోయలో బోల్తా పడింది. 28మంది ప్రయాణీకులతో తిరుపతికి దిగుతున్న విద్యుత్ బస్సు బోల్తాపడిన ఘటనలో ఆరుమంది యాత్రికులు గాయాలకు గురయ్యారు. ఆర్టీసి విద్యుత్ బస్సు డ్రైవర్ రెడ్డప్ప చాకచక్యంతో వ్యవహరించడంతో పెద్దప్రమాదం తప్పింది. లేకుంటే కొంత ముందుకువచ్చి పిట్టగోడను ఢీకొని ఉన్నా పదిఅడుగుల లోయలోకి పడిపోయేది. తిరుమల-తిరుపతి మధ్య ఆర్టీసి విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టిన తరువాత బుధవారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదం తొలిసారిగా నమోదైంది. దీంతో విద్యుత్ బస్సుల కండీషన్, డ్రైవర్ల పనితీరుపై ఇప్పుడు చర్చమొదలైంది. ఏకంగా టిటిడి అధికారులేగాక ఆర్టీసి వర్గాలను కూడా ఒకింత ఆందోళనకు గురిచేసింది. ఈ నేపథ్యంలో తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహనాల వేగం పెరిగితే ప్రయాణానికి రక్షణగా నిలబడుతుందా అనే సందేహాలు భక్తుల్లోనూ వ్యక్తమవుతున్నాయి. ఎప్పుడో రెండు దశాబ్ధాల క్రిందట తిరుమల నుంచి తిరుపతికి దిగే ఆర్టీసి బస్సులు తరచూ అదుపుతప్పి లోయల్లోకి ఒరిగిపోయేవి. ఆ తరువాత ఒక్కసంఘటన కూడా ఆర్టీసి బస్సులు ప్రమాదాలకు గురైనట్లు నమోదు కాలేదు. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణలోభాగంగా 65వరకు విద్యుత్ బస్సులను నడుపుతోంది. ఈ బస్సులన్నీ కొత్తవి కావడం, కండీషన్‌లోనే ఉండటంతో జరిగిన ప్రమాదం అందరిలోనూ భయానికి గురిచేస్తోంది.

**మొదటిఘాట్‌లో క్రాష్‌బారియర్స్,రక్షణగోడల బలోపేతం ఏదీ!?:**
సహజంగానే తిరుమల ఘాట్‌రోడ్లపై ప్రయాణమంటేనే యాత్రికుల వాహనదారులేగాక స్థానికులు కూడా ఒకింత అంతర్మథనం చెందుతారు. అలాంటిది ఆర్టీసి సంస్థ ప్రత్యేకించి తిరుపతి, అలిపిరి, మంగళం, తిరుమల డిపోలకు చెందిన ఘాట్‌లో బస్సులు నడిపే డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణనిస్తారు. వీరికి అన్ని విధాలా బస్సులు నడపడంలో అనుభవం కూడా ఉంటుంది. ఇదే నేపథ్యంలో తిరుమల మొదటి ఘాట్‌లో తిరుపతికి దిగే సమయంలో ఇరవైఏళ్ళుగా ఆర్టీసి బస్సులు ప్రమాదానికి గురైన సంఘటనలు లేదనేది గణాంకాలు. అలాంటిది విద్యుత్‌తో నడిచే బస్సులను ఒలెక్ట్రా సంస్థ కొంతమంది డ్రైవర్లకు శిక్షణనిచ్చి ఈ బస్సులను ఘాట్‌లో నడుపుతోంది. దీనివల్ల కొందరు ఘాట్‌లో బస్సులను ఏమేరకు వేగంతో నడపాలనేది తెలియడంలేదు. పైగా శేషాచలం కొండల మధ్యలో ఉన్న మొదటిఘాట్‌లో మలుపుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా పాటించడంలేదనేది విమర్శలు. దాదాపు 35కోట్ల రూపాయల అంచనాతో మొదటి, రెండు విడతలుగా తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో రెండేళ్ల క్రిందట ఆర్‌సిసి రోడ్లు, క్రాష్‌బారియర్స్,రక్షణ గోడల ఎత్తుపెంపు చేశారు.

అదే విషయంలో మొదటిఘాట్‌లో టిటిడి అధికారులు ప్రతిపాదనలు సిద్దంచేసినా క్రాష్ బారియర్స్ ఏర్పాటు, రక్షణ గోడలు ఎత్తుపెంపు, మరింత పటిష్టంగా నిర్మించడం గాలికొదిలేశారు. ఇదే కారణంతోనే ఆర్టీసి విద్యుత్ బస్సు 28వ మలుపువద్ద అదుపుతప్పడంతో లోయలోకి బోల్తా పడింది.ఈ సంఘటన ప్రాంతాన్ని గురువారం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి రవాణా జిఎం శేషారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. మొదటిఘాట్‌లో యుద్దప్రాతిపదికన వాహనాల ప్రయాణానికి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవడానికి చూడాలని ఆదేశించారు. ఇప్పుడున్న వరకు మొదటిఘాట్‌లో రక్షణగోడలు, రైలింగ్‌లు పెద్దపెద్ద వాహనాల ప్రయాణానికి ఆశించిన స్థాయిలో రక్షణకల్పించలేవనేది ఇంజనీరింగ్ వర్గాల వాదన.



శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ వద్ద నింగికి ఎగిరేందుకు సిద్ధంగా జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్

# 29న ప్రయోగానికి తుది ఏర్పాట్లు

## జిఎస్ఎల్‌వి ఎఫ్12 తర్వాత అన్నీ ప్రతిష్టాత్మక ప్రయోగాలే

**శ్రీహరికోట (తడ), మే 25 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ప్రయోగానికి తుది ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. షార్‌లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ నెల 29న ఉదయం 10.42 గంటలకు భారతీయ నావిక్ ఉపగ్రహం ఎన్‌విఎస్ 01 ప్రయోగిస్తున్నారు. 2232 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం ఇప్పటిదాకా ఉన్న నావిక్ ఉపగ్రహాల సరసన చేరి భారతీయ వాహన చోదకులకు మార్గదర్శిగా మారనుంది. ఈ కీలక ప్రయోగం తర్వాత శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3తో పాటు మరిన్ని ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగాలు చేపట్టనున్నారు. గగన్‌యాన్‌కు ముందస్తు పరీక్షలు, మరిన్ని పరిశోధనలు, మానవ రహిత ఉపగ్రహ ప్రయోగం వంటివి కూడా త్వరలోనే జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ప్రయోగ విజయాన్ని ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలావుంటే షార్‌లో రాకెట్ ప్రయోగం జరుగుతున్న సెకండ్ లాంచ్‌ప్యాడ్ అతిపెద్దవైన విద్యుద్దీపాల మధ్య వెలుగులు విరజిమ్ముతోంది. రాకెట్‌ను రాత్రిపూట ఫోటోలు తీసి ఇస్రో ఇటీవల విడుదల చేసింది. ఆ దృశ్యాలను కన్నులపండుగగా సామాజిక మాధ్యమాలలో తిలకిస్తున్నారు.

## తిరుపతివెళ్లే డౌన్‌ఘాట్ లోనూ కాంక్రీట్ రీటైనింగ్ వాల్ - ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,మే 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికెళ్ళే మొదటిఘాట్ (డౌన్‌ఘాట్) రోడ్డులో ఆర్టీసి విద్యుత్ బస్సు అదుపుతప్పి ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పరిశీలించారు. ఈ ప్రమాదం జరగడానికి ముఖ్యంగా పటిష్టమైన రక్షణ గోడ లేకపోవడమే కారణమని గుర్తించారు. రెండో ఘాట్‌రోడ్డు తరహాలో మొదటిఘాట్‌రోడ్డులోనూ కాంక్రీట్‌తో రీటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ బస్సులో సాంకేతిక ఇబ్బందులు ఏమీ లేవని, అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యం ప్రమాదానికి కారణంగా ఆర్టీసి అధికారులు గుర్తించారన్నారు. తిరుమలకు వచ్చిన భక్తులను, తిరుమలకు చేరుకునే భక్తులను సురక్షితంగా ప్రయాణించేలా ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇలాంటి ప్రమాదాలు మరోసారి జరగకుండా గట్టి చర్యలతోబాటు కాంక్రీట్ రీటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామన్నారు.



## ఉద్యోగాల పేరుతో సామాజిక మాధ్యమాల్లో అసత్యప్రచారం!

### కేసులునమోదు చేయించిన టిటిడి

**తిరుమల, మే 25ప్రభాతవార్తప్రతినిధి:** రౌతుమెతువైతే గుర్రం మూడుకాళ్ళపై నడించిందనే చందంగా ఏడుకొండలస్వామి భక్తులనేగాక చివరకు నిరుద్యోగులను ఉద్యోగాల పేరుతో బురిడీ కొట్టించే టిటిడి నకిలీ వెబ్‌సైట్‌లు ఎక్కువయ్యాయి. ఎంతోమంది నిరుద్యోగులు టిటిడి ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చిందనే నమ్మకంతో వేలాదిరూపాయలు చెల్లించి నష్టపోతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో పలు విభాగాల్లో ఉద్యోగాల భర్తీచేస్తామని నకిలీ సామాజిక మాధ్యమాల్లో నోటిఫికేషన్‌లు ఇచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేస్తున్న 8 సామాజిక మాధ్యమాలపై గురువారం టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

టిటిడి ఐటి జిఎం ఎల్.సందీప్‌రెడ్డి నకిలీ సామాజిక మాధ్యమాలపై తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిరుద్యోగులు నిజంగానే మోసపోయామనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిటిడిలో ఉద్యోగాల పేరుతో నకిలీ సామాజిక మాధ్యమాలు ప్రకటనలు చేసే వాటిని గుర్తించి వాటిపై చర్యలకు ఉపక్రమించారు. ఇలాంటి నకిలీ ప్రకటనలు చూసి మోసపోవద్దని, టిటిడి నిజంగా ప్రకటనచేస్తే అధికారిక వెబ్‌సైట్ "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి"లోనే ,పత్రికల్లో ప్రకటనలు చేస్తుందని పేర్కొన్నారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో మహా సంప్రోక్షణ

### రాత్రి పెద్దశేషవాహనసేవ



**తిరుపతి,మే 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం మహాసంప్రోక్షణ శాస్త్రోక్తంగా నిర్వహించారు. గత ఐదురోజుల నుంచి జరుగుతునన్న మహాసంప్రోక్షణ వైదిక కార్యక్రమాలు ఆలయంలోని యాగశాలలో గురువారం మహాపూర్ణాహుతితో ముగిశాయి. 2021 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు గోవిందరాజ ఆలయ విమానగోపురం బంగారుతాపడం పనులు పూర్తికావడంతో జీర్ణోద్ధారణ, మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అక్షతారోహణం, అర్చక బహుమానం అందించారు. మహాసంప్రోక్షణ చివరగా గురువారం రాత్రి గోవిందరాజస్వామి ఉభయదేవేరులతో కలసి ఏడుతలల పెద్దశేషుని అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు, ఆలయడిప్యూటీ ఇవో శాంతి,ఏఇవో రవికుమార్, సూపరింటెండెంట్లు మోహన్ రావు,నారాయణ, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ధనుంజయులు, రాధాకృష్ణ పాల్గొన్నారు.



కాశ్మీరులోని జమ్ములో నూతనం నిర్మించిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ మహా సంప్రోక్షణకు సిఎం జగన్‌కు ఆహ్వానం అందిస్తున్న టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి

## కాశ్మీర్ టిటిడి ఆలయానికి సిఎం జగన్‌కు ఆహ్వానం

**విజయవాడ,వేం25,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్దానం కాశ్మీరులో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించింది,జూన్ నెల 3వ తేది నుంచి 8వ తేది వరకు జమ్ములో నిర్మించిన ఈ ఆలయంలో మహాసంప్రోక్షణ జరుగుతుంది. మే 8న మిధున లగ్నంలో కళావాహన, ఆరాధన అనంతరం ధ్వజారోహణ క్రమం జరుగుతుంది. ఈ మహత్తర కార్యక్రమానికి ఏపీ సీఎం జగన్‌కు ఆహ్వానం అందింది. ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయంలో టిటిడి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఎస్వీ గ్రూప్ ఆఫ్ టెంపుల్స్(న్యూఢిల్లీ) ప్రెసిడెంట్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ ఆహ్వాన పత్రికను అందించారు,కాశ్మీరులోని జమ్ములో అత్యంత అద్భుతంగా శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాని ్ని నిర్మించింది.ఇక్కడ స్వామివారు మూమ్మూర్తుల తిరుపతి వెంకటేశ్వరునిలా సాక్షాత్కరిస్తారని సమాచారం.తిరుపతిలో మాదిరిగానే ఇక్కడ అన్ని క్రతువులు నిత్య పూజలు జరుగుతాయి.

## వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య కల్యాణం



సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకస్వాములు, వీక్షిస్తున్న ఆలయ ఛైర్మన్

**ఇంద్రకీలాద్రి, మే 25, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామలేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ప్రతిమాసం షష్టి తిధిన నిర్వహించే శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణంలో ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య పాల్గొన్నారు.

**నిత్యాన్నదానానికి విరాళం :**
దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన నర్రా మల్లేశ్వరరావు, శ్రావణ్ కృష్ణ మరియు కుటుంబ సభ్యులు రు.1,01,116/-లు మరియు భరత్ మద్దినేని, సవిత మరియు కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లు విరాళాన్ని ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వారికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## తిరుపతి పాసింజర్ రైలు ఆలస్యంపై ఫిర్యాదు చేసిన ప్రయాణికులు

**గుంతకల్లు రైల్వే, మే 25 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా పరిధిలోని కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసు నిత్యం ఆలస్యంగా నడుస్తుండటం పట్ల విసుగుచెందిన ప్రయాణికులు ఎట్టకేలకు ఈ మేరకు బుధవారంరైల్వే శాఖకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. నైరుతి రైల్వే, మైసూర్ డివిజన్ పరిధిలోని కదిరిదేవరపల్లి నుంచి తిరుపతికి వెళ్లే నెంబర్ 07590 ప్రత్యేక పాసింజర్ రైలు గుంతకల్లుకు నిర్ణీత సమయం ప్రకారం సాయంత్రం 6:25 గంటలకు రావాల్సి ఉండగా, ప్రతిరోజు రాత్రి 9:30 గంటలకు గుంతకల్లుకు వస్తుందని బాధితులు రాత పూర్వకంగా గుంతకల్లు రైల్వే స్టేషన్ మేనేజర్‌కు ఇచ్చిన తన ఫిర్యాదు (నెంబర్ : దక్షిణమధ్య రైల్వే/277695, తేది 24.05.2023)లో పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్ ఫిర్యాదు సమాచారాన్ని ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రయాణికులకు తెలిపారు.

# శ్రీకాళహస్తి పరిసరాల్లో గాలివాన బీభత్సం


## పిడుగుపాటుకు ఒకరి మృతి

### పదిమందికి గాయాలు

**శ్రీకాళహస్తి,మే 25, ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పరిసరాలు వేసవి ఎండలతో సతమతమౌతున్నాయి. గత నెల రోజులుగా ఎండలు సెగలు కక్కిస్తూ ఇళ్లలో ఏసిలు కూడా పని చేయని దుస్థితి చోటు చేసుకుంది. ఈనేపథ్యంలో గురువారం మధ్యాహ్నం నుంచి ఏర్పేడు మండలంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. సాయంత్రం అందిన సమాచారం మేరకు ఏర్పేడు మండలంలోని సదాశివ పురంలోని ఓ మోతుబరి పంట పొల్లాల్లో వరి నాట్లుకు 20మంది పని చేస్తున్నట్లు సమాచారం.హఠాత్తుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైనట్లు చెబుతున్నారు. పంట పొల్లాల్లో పని చేస్తున్న మహిళలు సమీపంలోని మామిడి చెట్టు కింద తలదాచుకోవటానికి పరుగులు తీసారు.అక్కడ తలదాచుకుంటే ప్రకృతి వైపరీత్యమో దేవుని నిర్ణయం ఏమో కానీ మామిడి చెట్టు మీద పిడుగు పడినట్లు సమాచారం ఈ ప్రమాదంలో కూలి పనికి వచ్చిన దేశమ్మ అక్కడికక్కడే మృతి చెందిందని సమాచారం.ఇక ఆమెతో పాటు ఉన్న సాలమ్మ పరిస్థితి ఆందోళనకరంగా మారటంతో ఆసుపత్రికి తరలించారు.వారితో పాటు మరో పది మంది అస్వస్థతకు గురై ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఇక ఇదే మండలంలోని విక్రుతమాల గ్రామంలోని బుల్లెయ్య ఇంటి సమీపంలోని టెంకాయ చెట్టుమీద పిడుగు పడటంతో కాలిపోయింది.ఈ దృశ్యాన్ని చూడటానికి గ్రామస్తులు ఎగబడ్డారు. గాలి వాన బీభత్సం సృష్టించింది.

**జనం లేక వెల వెల:**
శ్రీకాళహస్తి పరిసరాల్లోనూ, తిరుపతి పరిసరాల్లో ప్రతి రోజూ వర్షం కురుస్తుంది.అయితే శ్రీకాళహస్తి పట్టణంలో మాత్రం చినుకు రాలటం లేదు. దాంతో సెగలు కక్కుతుంది.ఆలయానికి వచ్చే భక్తులు గణనీయంగా తగ్గారు. దీంతో ఆలయ పరిసరాల్లోని వ్యాపారులు, చిన్న చిన్న దుకాణాలు వ్యాపారాల్లేక తల్లడిల్లుతున్నారు.వేసవి కాలంలో ఆలయానికి భక్తులు విశేష సంఖ్యలో వస్తారని వ్యాపారాలు జోరుగా సాగుతాయని ఆశలు పెట్టుకున్నారు.కానీ ఈ ఏడాది వేసవి కాలం గతంలో ఎన్నడూ లేని విధంగా జనం రాకపోవటంతో వ్యాపార సంస్థలు వెలవెలబోతున్నాయి.

# గురువుకు హోమాలు: మూలవిరాట్టుకు విశేషాభిషేకాలు



## పోటెత్తిన భక్త జనం

**శ్రీకాళహస్తి,మే 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో ఉదయం నుంచి హోమాలు నిర్వహించారు. కలశాలను ఏర్పాటు చేసి వేద మంత్రాలతో పునీతం చేసారు.మూలవిరాట్టుకు విశేషాభిషేకాలు జరిపారు. తరువాత స్వామి మూలవిరాట్టుకు జరిపిన అలంకారాన్ని చూడటానికి వేయి కళ్లు అయినా చాలవన్నట్లు మారింది.

**క్షేత్ర పాలకుడు దక్షిణామూర్తి:**
శ్రీకాళహస్తి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తి అంటారు. ఎవరైనా సరే శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెట్టడానికి వచ్చినపుడు కంచుగడప ఎదురుగా చిన్మయ ముద్రతో దర్శనమిచ్చే స్వామి గురుదక్షిణామూర్తి. చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడసాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్య పూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేపధ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో నాలుగైదు రోజులుగా భక్తులసంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**గురువుకు విశేషాలంకరణలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదకిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి వేద మంత్రాలనుపఠిస్తూ హోమాలు నిర్వహించారు. తరువాత స్వామికి కలశ స్థాపన జరిపారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్ తదితరులు హాజరైనారు.

## ప్రాసిక్యూటర్ల బదలీల్లో కౌన్సిలింగ్ విధానాన్ని అమలు జరపాలి

### పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్భేశుల ఖాసిం



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్ సుదర్శనరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**విజయవాడ క్రైం, మే 25,ప్రభాతవార్త:** ప్రస్తుతం జరుగబోయే ప్రాసిక్యూటర్ల బదిలీల్లో కౌన్సిలింగ్ విధానాన్ని అమలు జరపాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్స్(కేడర్) వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఎపి అధ్యక్షులు దుర్భేశుల ఖాసిం, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్‌గా ప్రాసిక్యూషన్ కార్యాలయంలో నూతనంగా పదవీ భాధ్యతలు స్వీకరించిన జల్లా సుదర్శనరెడ్డిని కోరారు. ఆయన నూతనంగా పదవీ భాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఖాసింతో పాటు ప్రధాన కార్యదర్శి ఎఆర్ పవన్‌కుమార్, సహాయ కార్యదర్శి కె.జయశ్రీ, కోశాధికారి ఎన్.నాగమణిలు ఆయనను దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారి కోరికను విని సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సుదర్శనరెడ్డి బదలీలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు జూలై వరకు పొడిగింపు


**గుంతకల్లు రైల్వే, మే 25 ప్రభాతవార్త :** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న వేసవి ప్రత్యేక రైలు సర్వీసులలో మరికొన్నింటిని జూలై ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి అగర్తల మధ్య ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్07030 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 06 నుంచి జూలై 31 వరకు పొడిగించారు. అలాగే అగర్తల నుంచి సికింద్రాబాద్‌కు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07029 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 09 న ఉంచి ఆగస్టు 04 వరకు, తిరుపతి నుంచి జాల్నాకు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 07413 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 06 నుంచి జులై 25 వరకు జాల్నా నుంచి తిరుపతికి ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 07414 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 11 నుంచి జూలై 30 వరకు, జాల్నా నుంచి ఛాప్రాకు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 07651 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 07 నుంచి జూలై 26 వరకు, ఛాప్రా నుంచి జాల్నాకు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07652 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 09 నుంచి జూలై 28 వరకు, అహ్మదాబాద్ నుంచి తిరుచిరాపల్లికు ప్రతి గురువారం బయల్దేరే నెంబర్ 09419 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 01 నుంచి 29 వరకు, తిరుచిరాపల్లి నుంచి అహ్మదాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 09420 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 04 నుంచి జూలై 02 వరకు పొడిగించామన్నారు.

# టాలెంట్‌ను ప్రోత్సహించటానికే 'వి మెగా పిక్చర్స్'



ఆర్ఆర్ఆర్ మూవీతో వరల్డ్ పాపులర్ హీరో అయ్యారు రామ్‌చరణ్... ఆయన యూవీ క్రియేషన్స్‌లోని తనస్నేహితుడు విక్రమ్ రెడ్డితో చేతులు కలిపారు.. కొత్త కాన్సెప్ట్ చిత్రాలను, యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి వీరిద్దరూ 'వి మెగా పిక్చర్స్' బ్యానర్‌ను స్థాపించారు.. పాన్‌ఇండియా ప్రేక్షకులు మెచ్చేలా విలక్షణమైన చిత్రాలను ఈసంస్థ రూపొందించనుంది.. అదే సమయంలో యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి వేదికగా మారుతుంది.. నిర్మాణ సంస్థ వి మెగా పిక్చర్స్ బ్యానర్‌లో తిరుగులేని వినోదాన్ని ప్రేక్షకులకు అందించటానికి సిద్ధంగా ఉంది.. రామ్‌చరణ్ మాట్లాడుతూ, మా వి మెగా పిక్చర్స్ బ్యానర్ విలక్షణమైన ఆలోచనలను ఆవిష్కరిస్తూ సరికొత్తగా వాతావరణాన్ని పెంపొందించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విక్రమ్ మాట్లాడుతూ, ఈ సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించటం అనేది మాలో తెలియని ఆనందాన్ని కల్గిస్తోందన్నారు.

# పవన్‌కల్యాణ్ 'ఓజి'పై ఆసక్తికర బజ్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ హీరోగా యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా తెరకెక్కుతున్నచిత్రం ఓజి.. ప్రముఖ దర్శకుడు సుజీత్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భారీ యాక్ష్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఇపుడు శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈచిత్రంపై ఆసక్తికర బజ్ తెలుస్తోంది. ఈసినిమాను మేకర్స్ పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో ఎక్కువుగా ప్లాన్‌చేసినట్టు తెలిసింది.. పవన్‌పై తాజాగా కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ ఈ ఏడాది అక్టోబర్‌లోగా పూర్తయ్యేలా మేకర్స్ ప్లాన్‌చేస్తున్నారని తెలిసింది.. అన్నీ అనుకున్న విధంగా జరిగితే ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్‌లోనే విడుదల ఉండొచ్చని అంటున్నారు.. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈచిత్రం రూపొందుతోంది.

# కార్తీ 25వ చిత్రం 'జపాన్' దీపావళికి

వరుస హిట్స్‌తో దూసుకుపోతున్న హీరో కార్తీ ప్రస్తుతం జోకర్ ఫేమ్ రాజుమురుగన్ దర్శకత్వంలో అవుట్ అండ్ అవుట్ అడ్వెంచరస్ థ్రిల్లర్ 'జపాన్' మూవీ చేస్తున్నారు.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్నారు..



కార్తీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ సినిమాలో ఆయన పాత్ర ఇంట్రో గ్లింప్స్ విడుదల చేశారు.. కార్తీని జపాన్‌గా పరిచయంచేశారు. ఇందులో ఓ పెక్లర్‌పాత్రలో నటిస్తున్నారు. .అతని గురించి వేర్వేరు వ్యక్తులకు విభిన్న అభిప్రాయాలు ఉంటాయి.. ముగ్గురు డిఫరెంట్ వ్యక్తులకు అతను హీరో, కమెడియన్, విలన్... కార్తీ గ్లింప్స్‌లో గిరిజాల జుట్టుతో డిఫరెంట్ లుక్‌లో హిలేరియస్‌గా కన్పించారు. గ్లింప్స్ భరోసా ఇస్తున్నట్టు జపాన్ అడ్వంచర్ రైడ్‌ను అందించబోతోంది.. మేకర్స్ అనౌన్స్ చేసినట్టుగా జపాన్ ఈఏడాది దీపావళికి విడుదల కానుంది.. తొలిసారిగా కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ నటిస్తోంది.. సునీల్ కీలకపాత్రలో కన్పించనున్న ఈ చిత్రంలో ప్రముఖ సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ తొలిసారిగా నటిస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# 'ప్రేమదేశపు యువరాణి' ట్రైలర్

యామిని రాజ్, విరాట్‌కార్తీక్, యామిని రాజ్, ప్రియాంక రెవ్రి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం ప్రేమదేశపు యువరాణి... ఈచిత్రానికి సాయి సునీల్ నిమ్మల దర్శకత్వం వహించారు. ఆనంద్‌వేమూరి, హరిప్రసాద్ సిహెచ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ట్రైలర్ రిలీజ్ అనంతరం హీరో విశ్వక్‌సేన్ మాట్లాడారు. ఈచిత్రం టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. హీరో యామిని



రాజ్, కిరాక్ కార్తీక్‌లు చాలా బాగా నటించారని అన్నారు. ఈసినిమా అందరికీ మంచి పేరుతీసుకు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు సాయి సునీల్ నిమ్మల మాట్లాడుతూ, మమ్మల్ని నమ్మిఈచిత్రాన్ని మంచి బడ్జెట్‌తో అందించిన మా నిర్మాతలు ఆనంద్ వేమూరి, హరిప్రసాద్ గార్లకు థాంక్స్ అన్నారు. హీరోలుగా యామిని రాజ్, కిరాక్ కార్తీక్ చక్కగా పెర్ఫార్మ్‌చేశారన్నారు. హీరోయిన్‌గా ప్రియాంక రెవ్రి, విలన్‌గా పవన్ నటించారని తెలిపారు. ప్రేక్షకులు చిన్న చిత్రాలకు ఎంకరేజ్ చేస్తున్నారు కాబట్టే మాలాంటి కొత్తవాళ్లు ఇండస్ట్రీకి వచ్చిన సినిమాలు చేయగలుగు తున్నామని తెలిపారు. అందరి సహకారం కావాలని కోరారు. కార్యక్రమంలో పవన్‌కుమార్ ముత్యాల, తదితరులు మాట్లాడారు. మెహబూబ్ బాషా, హరికృష్ణ, యోగి కత్రి, రఘు, సునీత మనోహన్, పవన్ ముత్యాల రాజా రెడ్డి, సందీప్, స్రవంతి, బండసాయి, బక్కసాయి, ప్రత్యూష, గోపీ, నాయుడు తదితరులు నటించారు.




'నవరసరాయ' డాక్టర్ నరేష్ వికె గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు 'మళ్లీపెళ్లి'.. యూనిక్ కథతోతెరకెక్కుతున్న ఈచిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మెగా మేకర్ ఎమ్మెస్ రాజు రచన, దర్శకత్వం వహించారు. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మించారు. ఈచిత్రం ఈనెల 26న విడుదల కానున్న సందర్భంగా హీరో నరేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

## 'మళ్లీపెళ్లి' ఆటం బాంబ్‌లా పేలుతుంది.



**9వ ఏట 'పండంటి కాపురం'తో నటుడిగా ప్రయాణం మొదలు ఎట్టటం నా అదృష్టం... 18వ ఏట నాలుగు స్థంభా లాటతో హీరోగా మారాను.. నటుడిగా, నిర్మాతగా, స్టూడియో ఓనర్‌గా నా ప్రయాణం గురించి మీకు తెలుసు.. నా సినీ జీవితంలో 50ఏట ,అలాగే విజయ్ కృష్ణ మూవీస్ స్థాపించి 50ఏళ్లు , ఇవన్నీ కలిసి వచ్చిన మళ్లీ హీరోగా 'మళ్లీ పెళ్లి' చేయటం నా అదృష్టం. పెళ్లి అనేది చాలా పవిత్రమైంది.. దాన్ని గౌరవించాలనే కోణంలోనే మళ్లీ పెళ్లి సినిమా చేశాం.. ఈ చిత్రం తెలుగు, కన్నడలో చేశాం... యూత్‌లో చాలా బజ్ వచ్చింది.. అన్నీ ఏజ్ గ్రూపువారికి కనెక్ట్ అయ్యే కంటెంట్ ఉంది. చాలా బజ్ ఉంది... ఈ బజ్ టికెట్స్‌గా కన్వర్ట్ అవుతుందనే నమ్మకం ఉంది... డీసెంట్ ఓపెనింగ్స్‌తోవిజయ్ కృష్ణ మూవీస్‌లో పెద్దహిట్ కొడతామనే నమ్మకం ఉంది.**

**ప్రమోషన్స్ చాలా బాగా చేశారు.. మీ వ్యక్తిత జీవితానిదా? సినిమాదా? అనేది ఎవరికీ అర్థం కాలేదు?**

లేదండీ,.. అది మా వ్యక్తిగత జీవితానికి సంబంధించినదే.. ఏదో గిమ్మిక్ చేసి, ఆడియెన్స్‌ను చీట్ చేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు.. ఒకవైపు షూటింగ్ జరుగు తుంటే.. కొన్ని దుష్టశక్తులు అసత్య ప్రచారాలు చేశారు.. వాటికీ బ్లాస్ట్ ఇవ్వాలని అనుకు న్నాం.. పవిత్ర ,నేను కలిసి జీవిస్తున్నామని చెప్పాలనుకున్నాం.. అపుడే ఆ లిప్‌లాక్ వీడియోను విడుదల చేశాం...అందుకే ఆ వీడియోలపై ఎలాంటి పేర్లు వేయలేదు.. అయితే వాటికి దేశవ్యాప్తంగా చాలా బజ్ వచ్చింది. ఇందులో గిమ్మిక్ లేదు. సినిమాలో ఇంకా చాలా షాకింగ్ కంటెంట్ ఉంది.. మళ్లీ పెళ్లి ఆటమ్ బాంబ్‌గా పేలుతుంది... ఎంటర్‌టైన్ చేస్తుంది. షాకిస్తుంది..

**ఎమ్మెస్ రాజు కథ చెబుతున్నపుడు మీ జీవితంలో సంఘటనలకు కనెక్ట్ అయ్యారా?లేదా అలా రాయించారా?**

డర్టీహరి... చూసినపుడే రాజుగారితో కనెక్ట్ అయ్యాను.. వేరే సబ్జెక్టుని చేయాలని అనుకున్నాం... అదే సమయంలకొన్ని సంఘటనలు జరిగాయి.. వాటిని ఆయన పరిశీలించారు.. ఒకరోజు నా దగ్గరకు వచ్చి, నేను ఒక కథ చెబుతాను.. అది మీకు ప్రపంచానికి కనెక్ట్ అవుతుంది. అన్నారు. అలా మళ్లీపెళ్లి ప్రాజెక్టు స్టార్ట్ అయ్యింది.. నేను విజల్ కొట్టే సీన్ పబ్లిక్ డొమైన్‌లో ఉంది.. అలా ఎందుకు చేశారని రాజుగారు అడిగారు (నవ్వుతూ), ఇది బయోపిక్‌కాదు. ఇది ఏమిటనేది 26న తెలుస్తుంది.. మళ్లీపెళ్లి సొసైటీని ఫోకస్ చేస్తుంది... అందులో నేను కూడ ఒక భాగం..

**ఈచిత్రానికి హీరోగా, నిర్మాతగా చేశారు కదా.. ఏది ఎక్కువ తృప్తినిచ్చింది?**

నటుడిగా థ్రిల్ ఉంది... ఒక సినిమా హిట్టు కొట్టటమే చాలా కష్టం.. పదికోట్ల మందిలో వందమంది కూడ బిజీగా ఉండరు... సినిమాల్లో పది మంది హీరోలే ఉంటారు. నేను ఇన్ని హిట్స్ ఇచ్చి, నేనుగా వెనక్కి వెళ్లాను.. మళ్లీ వచ్చాను.. క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేశాను.. ఇపుడు మళ్లీ హీరోగా చేస్తున్నాను.. యాభై ఏళ్ల నటనలో పూర్తిచేసుకోవటం గొప్ప థ్రిల్... నిర్మాతగా పెద్ద బాధ్యత ఉంటుంది. అంత పెద్ద బ్యానర్‌ని మళ్లీ తీసుకురావటం, వారి వారసత్వాన్ని కాపాడటం, ఒక మంచి ఎంటర్‌టైనర్‌ను ఇవ్వటం పెద్ద బాధ్యత.. ఈ విషయంలో రాజుగారిని నమ్మాను.. చాలా హార్డ్‌వర్క్ చేశాం.ఇది రెగ్యులర్ సబ్జెక్టు కాదు.చాలా రీసెర్చ్ చేశాం. నటుడిగా, నిర్మాతగా ఇది పెద్ద ప్రయోగం. యూత్, ఫ్యామిలీ,మాస్,అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా మళ్లీ పెళ్లి... నిర్మాతగా చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను.

# ఓటిటిలో రిలీజ్ కాబోతున్న 'సత్తిగాని రెండెకరాలు'

ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా' ప్రేక్షకులందరినీ ఆకట్టుకుంటూ అందరూ గొప్పగా మాట్లాడుకునేలా వైవిధ్యమైన కథాంశాలతో అందించే బృహోత్తర కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. ప్రాంతీయ ప్రతిభను ప్రపం చానికి పరిచయం చేసేలా అసాధరణమైన కంటెంట్‌ను అందిస్తోంది..ఈ క్రమంలోనే డార్క్ కామెడీతో రూపొం దిన సత్తిగాని రెండెకరాలు సినిమాను ప్రేక్షకులముందుకు తీసుకొస్తోంది.. ఈసినిమా ట్రైలర్‌ను ఆహాలో విడుదల చేశ్వారు.. దేశ వ్యాప్తంగా ప్రేక్షకులకు ఆకర్షణీ యమైన కథాంశాలను అందించే ఆహా ఇపుడు ఈ



సినిమా ట్రైలర్ ఈవెంట్‌తో మరో మైల్‌స్టోన్‌ను చేరు కుంది.. కథ విషయాని కొస్తే.. తెలంగాణలోని ఓచిన్న పల్లెలూరి నేపథ్యంలో సాగుతుంది.. అందులో ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే తండ్రికి ఓ సమస్య వస్తుంది.. తనకు ఎదురైన సమస్యలను దాటి తన కూతురిని ఎలా కాపాడుకున్నాడనేదే సినిమా.. అంతా హాస్యంతో సాగుతూనే కావాల్సినంత నాటకీ యతను కలిగి ఉంటుంది.. నటీనటులు అద్భుతమైన నటన కనబర్చారు.. మే 26న రిలజ్ అవుతున్న ఈచిత్రంలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే దృఢ సంకల్పం, ధైర్యం వంటి అంశాలు ఆకట్టుకునేలా ఉంటాయి.. అభినవ్ దర్శకత్వంల వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.. పాన్‌ఇండియా మూవీ పుష్పలో అద్భుతన మైన నటనతో మెప్పించిన జగదీష్ ప్రతాప్ భండారి ఇందులో ప్రధానపాత్రలో నటించారు.. వెన్నెల కిషోర్, అనీషా దామా, బిత్తిరి సత్తి, మోహనశ్రీ సురాగ, తదితరులు ఇతరపాత్రల్లో నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత నవీన్ ఎర్నేని, యల మంచిలి రవిశంకర్ మాట్లాడుతూ ఈచిత్రాన్ని ఆహాలో విడుదల చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. డిఫరెంట్ స్టోరీ టెల్లింగ్, డార్క్ కామెడీతో రూపొందిన ఈచిత్రం ఆడియెన్స్ మనసుల్లో బలమైన ముద్ర వేస్తుందని అన్నారు. మే 26 నుంచి 'ఆహా'లో స్ట్రీమింగ్ కానుంది.

# ప్రీమియర్స్‌లోనే సూపర్బ్ రెస్పాన్స్

ఒక భాషలో సూపర్‌హిట్ అయిన చిత్రాన్ని మరిన్ని భాషల్లో విడుదల చేయటం చాలా పరిపాటి అయిపోయింది.. ఇక తెలుగు సినీ ప్రేక్షకులకు అయితే భాషతో సంబంధం లేకుండా కంటెంట్ బాగుంటే సినిమాను అదరించటం కొత్తేమీకాదు.. కాంతార అనే కన్నడ చిత్రాన్ని ఎంత పెద్ద హిట్ చేశారో తెలిసిందే.. కేరళ రాష్ట్రంలో 2018లో సంభవించిన ప్రకృతి విపత్తు (వరదలు) వల్ల రాష్ట్రం మొత్తం అతలాకుతలమైంది.. ఈ వాస్తవ సంఘటనల ఆధారంగా మాలీవుడ్ యాక్టర్ తోనివో థామస్ ప్రధానపాత్రలో రూపొందిన చిత్రం 2018... ఇప్పటికే మలయాళంలో రిలీజ్ అయి సెన్సేషనల్ విజయంసాధించింది.. ట్రేడ్ వర్గాల లెక్కల ప్రకారం రూ.131 కోట్లు వసూలు చేసింది.. అఖండ విజయం అందుకున్న ఈచిత్రానిన అన్ని భాషలోన్ల విడుదల చేసేందుకు సన్నా



హాలు జరిగాయి.. తెలుగులో సినిమా హక్కులను ప్రముఖ నిర్మాత బన్నీవాసు దక్కిం చుకున్నారు. ఆల్‌రెడీ తెలుగు రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈనెల 26న ఈచిత్రం థియేటర్లలోకి రాబోతోంది.. నిర్మాత బన్నీవాసు మాట్లాడారు..సినిమా గొప్ప విజయం సొంతం చేసుకుం టుందని ధీమా వ్యక్తం చేశారు.. సినిమా చూడగానే తనకు నచ్చిందని, అందుకే తెలుగు లో విడుదల చేయాలని అనుకున్నానని అన్నారు. దర్శకుడు జూడ్ అంతనీ జోసెఫ్ మాట్లాడుతూ, ఈచిత్రం తనకు ఎంతో ప్రత్యేకమన్నారు. నిర్మాత వేణు మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు తమ సినిమాను సక్సెస్ చేస్తారని అన్నారు. ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ, ఇలాంటి చిత్రాలు ఇంకా రావాలని వాస్తవాలను తెలియజేసే సినిమాను సినీ ప్రేమికులు ఎపుడూ ఆదరిస్తూనే ఉంటారన్నారు..

vaartha.com



న్యూ ఫోటోలుక్: ప్రియాంక చోప్రా

# ఫన్‌ను ఎంజాయ్ చేస్తారు: బ్రహ్మాజీ

నరేష్ అగస్త్య, బ్రహ్మాజీ, హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, కౌశిక్ ఘంటసాల,రియా సుమన్ , ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటించిన చిత్రం మెన్ టూజ... లాన్‌థ్రెన్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్ జి.రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈచిత్రాన్ని నిర్మించారు. ఈమూవీ మే 26న రిలీజ్ కానుంది.. ఈసందర్భంగా తాజాగా మీడియాతో మాట్లాడారు.. నటుడు బ్రహ్మాజీ మాట్లాడుతూ, ఇండస్ట్రీలో నాకొక ట్రాక్ రికార్డు ఉందని, ఇండస్ట్రీలో టాప్ డైరెక్టర్స్ అందరి తొలి సినిమాలో నటించానని అన్నారు. ఇప్పటి వరకు మగాళ్ల దుర్మార్గులు



అని చెప్పే చిత్రాలు తీశారని, నాకు తెలిసి ఆడవాళ్లు మగవాళ్లని ఎంత టార్చర్ పెడతారని ప్రపంచంలో ఇంతవరకు ఎవరూ సినిమా తీయలేదని అన్నారు. ఇదే తొలిసారి అన్నారు. అసలు ఏ విధంగా టార్చర్ పెడతారనేది ఈసినిమా చూసి తెలుసుకోవచ్చన్నారు.ఇద్దరివైపులా ఉండే సమస్యలను చూపిస్తున్నామని తెలిపారు.. మే 26న వస్తోందన్నారు. ఫన్‌ని ఎంజాయ్ చేస్తారని, ఈచిత్రాన్ని ప్రేక్షకులు ప్రోత్సహించాలని కోరారు. కోప్రొడ్యూసర్ శ్రీమాన్ మాట్లాడుతూ, మెన్ టూ ఎక్స్‌ట్రార్డినరీ మూవీ అన్నారు. కౌశిక్ మాట్లాడుతూ, మెన్ టూ మే 26న విడుదల అవుతోందని సినిమా చాలా బాగా వచ్చిందన్నారు.. మగాళ్ల కష్టాలపై ఫన్నీగా ఈ మూవీ ఉంటుందన్నారు. ప్రేక్షకులు ఈసినిమాను చూసి ఎంజాయ్ చేస్తారన్నారు. ప్రియాంక శర్మ, చిత్ర దర్శకుడు శ్రీకాంత్ జి.రెడ్డి, నిర్మాత మౌర్య సిద్ధవరం, నరేష్ అగస్త్య మాట్లాడారు.



## ఫ్రాంఛైజీ క్రికెట్ కోసం జాసన్‌రాయ్ భారీ డీల్!

**న్యూఢిల్లీ:** ఇంగ్లీష్ జట్టులోని స్టార్ ఓపెనర్ జాసన్‌రాయ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఫ్రాంచైజీక్రికెట్‌కోసం ఇంగ్లం డ్‌క్రికెట్‌బోర్డుతో తెగతెంపులు చేసుకున్న ట్లుప్రచారంజరుగుతోంది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ అయిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌కు చెందిన లాస్ ఏంజెల్స్ నైట్‌రైడర్స్‌తో రెండేళ్ల కుగాను 36.8 కోట్ల రూపాయల కుజాసన్‌రాయ్ డీల్‌చేసుకున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి.

అమెరికా వేదికగా జులై 13నుంచి జులై 30వరకూ మేజర్ లీగ్ టోర్నీ జరగనుంది. ఐపిఎల్‌కు చెందిన ఫ్రాంచైజీలే ఈ టోర్నీలో భాగం అయ్యాయి. ఈ టోర్నీ ఆడేందుకే జాసన్‌రాయ్ లాస్‌ఏంజెల్స్ నైట్‌రైడర్స్‌తో ఒప్పందంచేసుకున్నాడని ఆంగ్లపత్రికలు వెల్లడించాయి. అదేజరిగితే భారత్‌లోజరిగే వన్డేప్రపంచకప్‌కు రాయ్ దూరంగా ఉంటాడు.

2019 వన్డేలో ఇంగ్లండ్ విజేతగా నిలవ డంతో జాసన్‌రాయ్ కీలకం అయ్యాడు. 8 మ్యాచ్‌ల్లో 63.29 సగటుతో 443 పరుగులుచేసాడు. జాసన్‌రాయ్ తన కాంట్రాక్టురద్దుపై ఇప్పటికే ఈసిబి అధికారులతోమాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టురద్దుచేసుకుంటేనే ఇసిబి నిరభ్యంతర పత్రం జారీచేస్తుంది. అదే జరిగితే జాసన్‌రాయ్ అంతర్జాతీయ కెరీర్‌ముగిసినట్లే.

తొమ్మిదేళ్ల కెరీర్‌లో ఇంగ్లండ్ తరపున ఇప్పటివరకూ 116 వన్డే మ్యాచ్‌లు ఆడిన జాసన్‌రాయ్ 39.92 సగటుతో 4271 పరుగులుచేసాడు. ఐపిఎల్‌లో కెకెఆర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న జాసన్‌రాయ్ ఈసీజన్‌లో పర్వాలేదనిపించాడు. మేజర్ లీగ్‌క్రికెట్‌టోర్నీకోసం జాసన్‌రాయ్‌తోపాటు మరో ఐదుగురు ఆటగాళ్లతో ఫ్రాంచైజీలు ఒప్పందాలుచేసుకున్నట్లు ఇప్పటికే వార్తలు వెలువడ్డాయి.

## డబ్ల్యుటిసిఫైనల్‌లో ఈ కీపర్‌కు ఛాన్సిస్తే విక్టరీ



### -బిసిసిఐ మాజీ చీఫ్ సౌరవ్ గంగూలీ

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ గెలవాలంటే వికెట్‌కీపర్‌గా ఆతడిని ఆడించాలని మాజీ బిసిసిఐచీఫ్ సౌరబ్‌గంగూలీ కీలకసూచనచేసాడు. ప్రతిష్టాత్మక మ్యాచ్‌కు సీనియర్ వికెట్ కీపర్లు రిషబ్‌పంత్, కెఎల్‌రాహుల్ అందుబాటులో లేకపోవడంతో సీనియర్ అయిన వెటరన్ కీపర్ వృద్ధిమాన్ సాహాకు ఛాన్స్ ఇవ్వాలన్నాడు. ఆదిశగా సెల్కటర్లు ఆలోచించాలన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఎంపికచేసిన భారత జట్టులో వెటరన్ వికెట్‌కీపర్ సాహాకు చోటు లభించలేదు. ఆతనికి బదులు కెఎస్‌భరత్ కెఎల్‌రాహుల్‌లను కీపర్లుగా ఎంపికచేసారు. అయితే తొడకండరాలగాయంతో రాహుల్ ఈమ్యాచ్‌కు దూరంగా ఉండనున్నాడు. దాంతో ఆతనికి రీప్లేస్‌మెంట్‌గా భరత్‌కు బ్యాకప్‌గా ఇషాన్‌కిషన్‌ను ఎంపికచేసారు. రెడ్‌బాల్‌క్రికెట్‌లో ఇషాన్‌కు అంత అనుభవం లేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన కెఎస్‌భరత్ ఆశించిన రీతిలో రానించలేదు. ఈక్రమంలోనే వృద్ధిమాన్ సాహాను ఆడిస్తే జట్టుకు మేలు జరుగుతుందనిగంగూలీ పేర్కొన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్ జట్టులో వృద్ధిమాన్ సాహాకు అవకాశం వస్తే సంతోషిస్తానని, ఈ ఏడాది ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో కెఎస్‌భరత్ ఆడాడని, వృద్ధిమాన్ సాహాకు ఎన్నో టెస్టులు ఆడిన అనుభవం ఉందన్నాడు. కానీ రిషబ్‌పంత్ రాణించడంతో ఆతనికి అవకాశం రాలేదన్నాడు. ఇదిపూర్తిగా సెలక్టర్లనిర్ణయంపైనే ఆధారపడి ఉందని, ఈమ్యాచ్‌లో భారత్ గెలవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు.




## క్వాలిఫయర్ మ్యాచ్‌లో అమీతుమీకి దిగ్గజాలు రెడీ

### నేడు అహ్మదాబాద్‌లో గుజరాత్ వర్సెస్ ముంబయి

అహ్మదాబాద్: ఐపిఎల్ 2023 సీజన్ క్లైమాక్స్‌కి చేరింది. ఇక కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉండగా ఇప్పటికే చెన్నై సూపర్‌కింగ్స్ టీమ్ ఫైనల్‌కి చేరింది. ఇకమిగిలిన ఒక ఫైనల్ బెర్త్‌కోసం ముంబయి ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్ జట్లు శుక్రవారం అమీతుమీ తేల్చుకోబోతున్నాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియం వేదికగా శుక్రవారం క్వాలిఫయర్2 మ్యాచ్ జరుగుతుంది. ఈమ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు వెళుతుంది. ఓడిన టీమ్ టోర్నీనుంచి నిష్క్రమిస్తుంది. వర్షం కారణంగా మ్యా చ్ రద్దయితే ఏజట్టు ఫైనల్‌కువెళుతుందన్న అంశంపై ఇపుడు నెటిజన్లు ఉత్కంఠభరితమైన చర్చను లేవదీశారు. చేపాక్‌లో గతవారం గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో సిఎస్కే 15 పరుగుల తేడాతో విజయం సాధించింది. తర్వాత బుధవారం జరిగిన ఎలిమినేటర్‌లో లక్నోజట్టుపై 81 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ విక్టరీ నమోదుచేసింది. దాంతో లక్నో ఇంటిబాటపట్టింది. ఇక క్వాలిఫయర్‌టు మ్యాచ్‌తో ఫైనల్‌కి చేరబోయే రెండోజట్టు ఏదో తెలుస్తుంది. అయితే మ్యాచ్ సమయంలో వర్షం పడే సూచనలున్నాయి. మ్యాచ్‌పై ప్రభావంచూపేంతగా వర్షం రాకపోవచ్చని వాతావరణశాఖ చెపుతోంది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే పాయింట్లపట్టికలో టాప్‌లో ఉన్న గుజరాత్ టైటాన్స్ ఫైనల్‌కి వెళ్లనుంది. ఐపిఎల్ 2023 లీగ్‌దశ ముగిసే సమయానికి 14 మ్యాచ్‌లాడిన గుజరాత్ టైటాన్స్ టీమ్ 10 విజయాలతో అగ్రస్తానంలో ఉంది. మరోవైపు ముంబయి ఇండియన్స్ 14 మ్యాచ్‌లు ఆడి 8మ్యాచ్‌ల్లో గెలిచింది. దాంతో పట్టికలో నాలుగో స్థానంలోముంబయి నిలిచింది.

## విదేశీ ఆటగాళ్లపైనే ఆధారపడిన ఎల్ఎస్జీ

### మాజీ క్రికెటర్ మురళీ కార్తిక్



**లక్నో:** ఐపిఎల్ సీజన్‌లో లక్నోసూపర్ జెయింట్స్ జట్టు ఎక్కువగా విదేశీ ఆటగాళ్లపైనే ఆధారపడిందని, అదే కొంపముంచిందని టీమిండియా మాజీ క్రికెటర్ మురళీ కార్తిక్ అన్నాడు. అదేసమయంలో దీపక్‌హుడా, కృనాల్ పాండ్యా వంటి దేశీయ ప్లేయర్లు కనీస స్థాయి ప్రదర్శన ఇవ్వలేకపోవడం ప్రభావంచూపించిందన్నాడు. ముంబయి ఇండియన్స్‌తోజరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఈ అంశం నిరూపితం అయిందన్నాడు. లీగ్‌దశలో ఆడిన 14 మ్యాచ్‌ల్లో ఎనిమిది గెలిచిన లక్నో టాప్3లో నిలిచి ప్లే ఆఫ్స్‌లోకి వచ్చింది. రెగ్యులర్‌కెప్టెన్ రాహుల్ గాయంతో జట్టుకు దూరం కాగా కృనాల్‌పాండ్యా సారథిగా వచ్చాడు. లక్నో గెలిచిన చాలా మ్యాచ్‌ల్లో విదేశీ ఆటగాళ్లు కైలీ మేయర్స్, నికోలస్ పూరన్, మార్కస్ స్టొయినిస్‌లే కీలకంగా కొనసాగారు. స్టొయినిస్ సీజన్‌లో 15 మ్యాచ్‌ల్లో 408 పరుగులతో లక్నో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. 13 మ్యాచ్‌లు ఆడి 379 పరుగులుసాధించిన కైలీమేయర్స్ తర్వాతస్థానంలో ఉంటే పూరన్ 15 మ్యాచ్‌లతో 358 పరుగులతోమూడోస్థానంలోనిలిచాడు. ఇలా లక్నో టాప్ స్కోరర్లలో ముగ్గురు విదేశీ ఆటగాళ్లే ఉన్నారు. తాత్కాలిక కెప్టెన్ ఆల్‌రౌండర్ కృనాల్‌పాండ్యా 188 పరుగులుచేయగా ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన దీపక్ హుడా పూర్తిగా నిరాశపరిచాడు. 12 మ్యాచ్‌లలో ఆతడుచేసిన మొత్తంపరుగులు కేవలం 84. ఇక ఎలిమినేటర్‌మ్యాచ్‌లో మేయర్స్ 18 పరుగులకే పెవిలియన్ చేరగా కృనాల్ 8 రన్స్‌మాత్రమే చేసాడు. ఈసందర్భంగా మాజీ బౌలర్ మురళీ కార్తిక్ మాట్లాడుతూ కనీసం వచ్చేసీజన్‌లో అయినా లక్నో ఈ లోపాలు సరిదిద్దుకోవాలని, మ్యాచ్‌లో పూరన్ డకౌట్ కావడం తీవ్ర ప్రభావంచూపించిందని, స్టొయినిస్ ఆడతాడు అనుకుంటే చెత్తగా రనౌట్ కావాల్సి వచ్చిందని లక్నో బ్యాటర్ల తీరును విమర్శించాడు.

## తిలక్‌వర్మను టీజ్ చేసిన సూర్యభాయ్

**ముంబయి:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్2కు అర్హత సాధించిన సంగతి తెలిసిందే. లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన ఎలిమినేటర్‌మ్యాచ్‌లోముంబయి ఇండియన్స్ 81 పరుగుల భారీ తేడాతో భారీ విజయం సాధించింది. బ్యాటింగ్‌లో గ్రీన్, సూర్యకుమార్, తిలక్‌వర్మ, నేహాల్ వధేరాలు రాణించగా బౌలింగ్‌లో ఆకాశ్‌మధ్వాల్ ఐదు వికెట్లతో చెలరేగి ముంబయిని గెలిపించారు. ఇక ముంబయి ఇండియన్స్ శుక్రవారం క్వాలిఫయర్2 ఆడనుంది. అహ్మదాబాద్ మ్యాచ్‌కోసం ముంబైజట్టు బయలుదేరింది. ఈనేపథ్యంలో ఫ్లైట్ జర్నీలో సూర్యకుమార్ తిలక్‌వర్మను టీజ్‌చేసాడు. ఎయిర్‌హోస్టెస్‌ను ఒక నిమ్మకాయ అడిగి దాని ఇజ్యూస్‌ను నిద్రపోతున్న తిలక్‌వర్మ నోటిలో పిండాడు. దెబ్బకు లేచి కూర్చున్న తిలక్‌వర్మ ఏంటిది అన్నట్లు చూశాడు. దీనితోసూర్యకుమార్ సహా ఇతర ముంబయి ఆటగాళ్లు నవ్వుకున్నారు.

## ఐపిఎల్ తర్వాతే ఆసియాకప్ టోర్నీపై నిర్ణయం

### ఆసియా క్రికెట్ మండలి చీఫ్ జైషా



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16సీజన్ ఫైనల్ మ్యాచ్‌ముగిసిన తర్వాత ఆసియాకప్ 2023ను ఏదేశంలో నిర్వహించాలన్న అంశంపై తుదినిర్ణయం తీసుకుంటామని బిసిసిఐ కార్యదర్శి ఆసియా క్రికెట్ కౌన్సిల్ అద్యక్షుడు జైషా పేర్కొన్నారు. మే 28న అహ్మదాబాద్ వేదికగా జరిగే ఐపిఎల్ ఫైనల్‌ను వీక్షించడానికి శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌క్రికెట్‌బోర్డుల పెద్దలు వస్తారని ఆయన వెల్లడించారు. ఆసియాకప్ ఏదేశంలోనిర్వహించాలన్న అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని,ప్రస్తుతంమేం ఐపిఎల్‌తో బిజీగా ఉన్నామని, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్‌బోర్డులప్రముఖులు ఐపిఎల్‌ఫైనల్ చూసేందుకు వస్తున్నారని, అప్పుడు మేం చర్చించి తగిన సమయంలో తుదినిర్ణయం తీసుకుంటామని జైషా వెల్లడించారు. షెడ్యూలుప్రకారం ఈ ఏడాది ఆసియాకప్ పాకిస్థాన్ లోజరగాలి.

అయితే రెండుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పాక్‌లో ఆడటానికి భారత్ సిద్ధంగా లేదు. టోర్నీని పాకిస్తాన్ నిర్వహిస్తే తాము ఆడబోమని భారత్ తేల్చిచెప్పింది. అనంతరం పాక్‌ప్రతిపాదించిన హైబ్రిడ్‌మోడల్‌ను మిగిలిన సభ్యదేశాలు వ్యతిరేకించాయి. సెప్టెంబరు 2నుంచి 17 మధ్య జరగనున్న ఈ టోర్నీని శ్రీలంకలో నిర్వహించే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.

## 50% జీతం తగ్గించుకున్న విప్రో ఛైర్మన్

**ముంబై, మే 25:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారాల పరిస్థితి ఆశాజనకంగా లేదు. దీంతో చాలా కంపెనీల యాజమాన్యాలు ఖర్చు లను తగ్గించుకోవడానికి అనేక ప్రణాళికలను అమలు చేస్తున్నా యి. ఇలాంటి సందర్భంలో దేశీయ ఐటి దిగ్గజం విప్రో ఎగ్జి క్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ పెద్ద నిర్ణయం తీసుకున్నారు. తాను పొందుతున్న జీతం ప్యాకేజీలో 50శాతం తగ్గించు కుంటున్నట్లు ప్రకటించారు. రిషద్ ప్రేమ్‌జీ 2023 సంవత్సరం కోసం స్వచ్ఛందంగా తగ్గింపు తీసుకున్నారని విప్రో ధృవీకరిం చింది. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రిషద్ 9,51,353 డాలర్లను పరిహారంగా తీసుకున్నా రు. ఇది మునుపటి సంవత్సరం పొందిన దాని కంటే దాదాపు 50శాతం తక్కువ. విప్రో లిమిటెడ్ దాఖలు చేసిన ఫారమ్ 20-ఎఫ్ ప్రకారం, రిషద్ ప్యాకేజీలో జీతం అలవెన్సులుగా 8,61,620 డాలర్లు పొందుతున్నారు. ప్యాకేజీలో 74,343 డాలర్లు పరిహారం, 15,390 డాలర్లు ఇతర వనరుల నుంచి ఆదాయం కూడా ఉంది. బిలియనీర్ అజీమ్ ప్రేమ్‌జీ కుమారుడు రిషద్ ప్రేమ్‌జీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఐదేళ్ల పదవీకాలం జులై 30, 2024తో ముగియనుంది. 2007లో విప్రోలోచేరిన రిషద్ 2019 లో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమి తులయ్యారు. కెరీర్ ప్రారంభంలో విప్రో బ్యాంకింగ్ అండ్ ఫైనా న్స్ సర్వీసెస్ వ్యాపారంలో జనరల్ మేనేజర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. విప్రోలో చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్‌గా కూడా పని చేశారు.

## అమ్మకానికి ఇండియా సిమెంట్స్ ఆస్తులు

**చెన్నై, మే 25:** ప్రైవేట్ రంగ కంపెనీ ఇండియా సిమెంట్స్ గత ఆర్థిక సంవత్స రం చివరి త్రైమాసికం లో నిరుత్సాహ కర ఫలితాలు ప్రకటిం చింది. జనవరి-మార్చిలో స్టాండెలోన్ నికర నష్టం పెరిగి రూ.218 కోట్లకు చేరింది. అంతకుముందు యేడాది ఇదే కాలంలో కేవలం రూ.24 కోట్ల నష్టం నమోదైంది. ఇంధనం, విద్యుత్ వ్యయాలు భారీగా పెరగడం లాభాలను దెబ్బతీసింది. మొత్తం ఆదాయం మాత్రం రూ.1,397 కోట్ల నుంచి రూ.1,479



కోట్లకు పెరిగింది. పెట్టుబడి నష్టాలు, రైటాఫ్లను నమోదు చేయడంతో నాలుగవ త్రైమాసిక ఫలితాలను పోల్చి చూడతగదని కంపెనీ పేర్కొంది. ఇక మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి కంపెనీ రూ.189 కోట్ల నికర నష్టం ప్రకటించింది. 2021-22లో రూ.39 కోట్ల నికర లాభం ఆర్జించింది. అయితే మొత్తం ఆదాయం రూ.4,730 కోట్ల నుంచి రూ.5,415 కోట్లకు పెరిగింది. కాగా గతేడాది మొదటి త్రైమాసికంలో రూ.76 కోట్ల లాభం, రెండవ త్రైమాసికంలో రూ.138 కోట్ల నష్టం, మూడవ త్రైమాసికంలో రూ.91 కోట్ల లాభం ప్రకటించడంతో పూర్తి యేడాదికి రూ.218 కోట్ల నష్టం నమోదైనట్లు కంపెనీ వివరించింది. మూడవ త్రైమాసికంలో ఆస్తుల విక్రయం ద్వారా రూ.294 కోట్లు ఆర్జించడంతో లాభాలు ప్రకటించినట్లు వెల్లడించింది. తమిళనాడులోని ఆస్తుల మానిటైజేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకున్నట్లు ఇండియా సిమెంట్స్ వైస్ చైర్మన్, ఎండి ఎన్.శ్రీనివాసన్ పేర్కొన్నారు. ఆసక్తిగల పార్టీలతో చర్చలు తుదిదశకు చేరుకున్నట్లు వెల్లడించారు. కంపెనీకి గల మొత్తం 26వేల ఎకరాలలో వెయ్యి ఎకరాల భూమిని మానిటైజ్ చేయనున్నట్లు తెలియచేశారు. తద్వారా మొత్తం రూ.500 కోట్ల మేర రుణ భారాన్ని తగ్గించుకోనున్నట్లు వివరించారు. కంపెనీకి మొత్తం రూ.2,900 కోట్ల రుణాలున్నట్లు వెల్లడించారు.

## డిస్నీలో మళ్లీ లేఆఫ్స్



**న్యూఢిల్లీ, మే 24:** ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ డిస్నీ మూడో రౌండ్ ఉద్యోగుల తొలగింపులను ప్రకటించింది. ఇప్పటికే రెండు దశల్లో 4వేల మంది ఉద్యోగుల లేఆఫ్స్ ప్రకటిం చిన సంస్థ తాజాగా మరో 2500 కంటే ఎక్కువ మందిని తీసేసింది. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల్లో ఖర్చులను తగ్గించేందుకు ఉద్యోగులను తీసేస్తున్నట్లు కంపెనీ పేర్కొంది. అయితే ఈ తొల గింపుల వల్ల ఏయే విభాగాల్లోని ఉద్యోగులు ప్రభావితం అయ్యారనే వివరాలను డిస్నీ ఇంకా వెల్లడించలేదు. గతంలో కంపెనీ మొత్తం 7వేల మందిని తీసేయనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతానికి మూడు రౌండ్లలో డిస్నీ 6,500 మందికి చేరుకుంది. గతేడాది అక్టోబర్ నాటికి ప్రపంచవ్యాప్తంగా డిస్నీలో 2,20,000 మంది ఉద్యోగులున్నారు. ప్రస్తుత తొలగింపులు మొత్తం ఉద్యోగుల్లో 3శాతానికి సమానం. లేఆఫ్స్ కారణంగా డిస్నీ ఎంటర్‌టైన్‌మెంట్, డిస్నీ పార్క్స్ సహా వివిధ విభాగాలు ప్రభావితమయ్యాయి.

## ఇటిఎఫ్‌లపైనే ఇన్వెస్టర్ల మొగ్గు

**న్యూఢిల్లీ, మే 25:** అధిక విలువ కలిగిన ఇన్వెస్టర్లు (హెచ్ఎన్ఐలు) గడచిన ఆర్థిక సంవత్సరం ప్యాసివ్ ఫండ్స్ పట్ల ఎక్కువగా మొగ్గుచూపించారు. దీనికి కారణం లేకపోలేదు. హెచ్ఎన్ఐల ఇటిఎఫ్ పెట్టుబడులు (ప్యాసివ్)లు గతేడాది మంచి పనితీరు చూపించాయి. వారి ఇటిఎఫ్ ఆస్తుల విలువ రూ.34వేల కోట్లకు చేరుకుంది. ఇది 2022మార్చి నాటికి ఉన్న రూ.20,400 కోట్లతో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో 67శాతం పెరిగినట్లు తెలుస్తోంది. 2021 మార్చి నాటికి వీటి విలువ రూ.13,700 కోట్లుగా, 2020 మార్చి నాటికి రూ.7,500 కోట్లుగా ఉండడం విశేషం. హెచ్ఎన్ఐల ఇటిఎఫ్ పెట్టుబడులు 2018-19 నుంచి 2022-23 మధ్య యేటా 70శాతం కాంపౌండెడ్ వృద్ధిని చూశాయి. ఇటిఎఫ్, ఇండెక్స్ ఫండ్స్‌ను ప్యాసివ్ ఫండ్స్‌గా చెబుతారు. ఇక మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ నిర్వహణలోని ఆస్తుల్లో ప్యాసివ్ పెట్టుబడుల విలువ 2019 నాటికి ఉన్న 6శాతం నుంచి 2023మార్చి నాటికి 16.5 శాతానికి పెరిగింది. ఫండ్స్ ఇటిఎఫ్ ఆస్తులు పెరగడానికి ప్రధానంగా ఇపిఎఫ్‌వో చేస్తున్న పెట్టుబడులేనని చెప్పుకోవాలి. ఇక హెచ్ఎన్ఐలు ఇటిఎఫ్‌లు, ఇండెక్స్ ఫండ్స్ పెట్టుబడులనూ (ఎయుఎం) కలిపి చూస్తే గడచిన నాలుగు సంవత్సరాల్లో యేటా 145 శాతం వృద్ధిని చూశాయి. రిటైల్ ఇన్వెస్టర్ల ఇటిఎఫ్ ఆస్తులు కూడా ఇదే కాలంలో యేటా 56 శాతం చొప్పున పెరుగుతూ 2023 మార్చి నాటికి రూ.9,700 కోట్లకు చేరాయి.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 25:** దేశీయస్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. రోజంతా తీవ్ర ఒడుదుడుకులకు లోనైనా, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి మళ్లాయి. ఇంట్రాడే కనిష్టాల నుంచి సెన్సెక్స్ 380 పాయింట్లకు పైగా పుంజుకుంది. ఈ నెల ఎఫ్అండ్ఒతో పాటు వీక్లీ ఎక్స్‌పైరీ కూడా గురువారం కావడంతో ఇంట్రాడేలో సూచీలు భారీగా నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 98.84 పాయింట్లు పుంజుకొని 61,872.62 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 35.75 పాయింట్లు పెరిగి 18,321.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.73 వద్ద నిలిచింది. భారతీఎయిర్‌టెల్, ఐటిసి, కోటాక్ మహీంద్ర బ్యాంకు, ఎల్అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌యుఎల్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హాస్పిటాలిటీ కంపెనీల షేర్లు గురువారం లాభాల్లో ముగిసాయి. చాలెట్ హోటల్స్, లెమన్ ట్రీ హోటల్స్, ఇఐహెచ్ లిమిటెడ్, ఇండియన్ హోటల్స్ ఒక శాతానికి పైగా పెరిగాయి.



## ట్విట్టర్‌లాగే టెక్ కంపెనీలు కొనసాగాలి: మస్క్

**వాషింగ్టన్, మే 25:** ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను భారీగా తొలగిస్తున్నాయి. తమ ఉద్యోగానికి యాజమాన్యాలు ఎప్పుడు ఎసరపెడతాయో అనే ఆందోళనతో చాలా మంది నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇలాంటి తరుణంలో ట్విట్టర్ యజమాని ఎలాన్ మస్క్ చేసిన ప్రకటన అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. భారీ మొత్తం చెల్లించి ట్విట్టర్ కంపెనీని కొనుగోలు చేసిన మస్క్ తన రాకతో దాదాపు 80శాతం ఉద్యోగులను తొలగించారు. అయితే తాను నడిచిన బాటలోనే కంపెనీలు ముందుకెళ్లాలని ఆయన సూచించారు. టెక్ కంపెనీలకు పుట్టినిల్లైన సిలికాన్ వ్యాలీలోని కంపెనీలు తన సూచనను పరిగణలోకి తీసుకుని ఉద్యోగుల తొలగింపులకు వెళ్లాలని మస్క్ తెలిపారు. వాల్ స్ట్రీట్ జర్నల్ సిఇఒ కౌన్సిల్ సమ్మిట్‌లో మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. కంపెనీని టేకోవర్ చేయడానికి ముందు చాలా మందికి పెద్దగా విలువ కనిపించడం లేదని పేర్కొన్నారు. అందువల్లే తాను ట్విట్టర్ కంపెనీని తీసుకోగానే ఉద్యోగుల కోత విధించాలనే నిర్ణయాన్ని తీసుకున్నట్లు మస్క్ తెలిపారు. దీనివల్ల ఉత్పాదకత మెరుగుపడిందని పేర్కొన్నారు.



44 బిలియన్ డాలర్లతో ట్విట్టర్ కంపెనీ కొనుగోలు చేసిన ఎలాన్ మస్క్ 7500 మంది ఉద్యోగుల్లో 80 శాతం మందిని తొలగించారు. ప్రస్తుతం ట్విట్టర్ కంపెనీలో మొత్తంగా 1500 మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. ఇది సహేతుకమైన సంఖ్య అని ఎలాన్ మస్క్ వెల్లడించారు.

## వాణిజ్యం

## గోఫస్ట్ ఉద్యోగులకు ఏప్రిల్ జీతాలు

**న్యూఢిల్లీ, మే 25:** ఆర్థిక ఇబ్బందులతో సేవలు తాత్కాలికంగా నిలిపివేసిన గోఫస్ట్ విమానయాన సంస్థ తన ఉద్యోగులకు గుడ్‌న్యూస్ అందిం చింది. ఏప్రిల్ నెల జీతాలను తప్పకుండా చెల్లిస్తామని హామీ ఇచ్చింది. కంపెనీ వీలైనంత త్వరగా తన సేవలను తిరిగి ప్రారంభించేందుకు కృషిచేస్తున్న విషయం విదితమే. కార్యకలాపాలను ప్రారంభించడానికి ముందే నిలిచి పోయిన జీతాన్ని పూర్తిగా చెల్లిస్తామని యాజమాన్యం వెల్లడించింది. అలాగే వచ్చే నెల నుంచి ప్రతి నెలా మొదటి వారంలో జీతం అందచేస్తామని కెప్టెన్ రజిత్ రంజన్ తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్




లీజర్‌లు లేవనెత్తిన అభ్యంతరాలు ఉన్నప్పటికీ, దివాలా పిటిషన్‌ను ఎన్‌సిఎల్‌టి అంగీకరించిన విషయం విదితమే. గో ఫస్ట్ దాని కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలని చూస్తోందని రంజన్ ఉద్యోగులకు ఇ-మెయిల్‌లో తెలిపారు. మే 2న సేవలను నిలిపివేసిన కంపెనీ అందుకు విమాన ఇంజిన్ తయారుదారు ప్రాట్ అండ్ విట్నీ కారణమంటూ నిందించింది. విమానాలను నిలుపుకోవడానికి, కార్యకలాపాలను పునఃప్రారంభించడానికి తమకు ఎన్‌సిఎల్ అనుమతి ఉందని కంపెనీ యాజమాన్యం వెల్లడిస్తూనే భారత విమానయాన చరిత్రలో ఇదొక మైలురాయి నిర్ణయమని తెలిపారు. భారత ప్రభుత్వం సహాయకారిగా ఉన్నందున వీలైనంత త్వరగా వ్యాపార కార్యకలాపాలు తిరిగి ప్రారంభించమని తమను కోరినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో కంపెనీ సేవలను తిరిగి ప్రారంభించడానికి ఎంత మేరకు సంసిద్ధంగా ఉందనే విషయాన్ని పరిశీలించేందుకు డిజిసిఎ ఆడిట్ నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే గోఫస్ట్ ప్యాసింజర్లు తమ విమాన టిక్కెట్లను ఆగస్టు 8 లోపు రిఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చని కంపెనీ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14